



నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక


శుక్రవారం 21-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 133 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# ఇక బడా బకాయి మిల్లర్ల భరతమే!?

## "నేటిధాత్రి" రాసిన వరుస కథనాల ఎఫెక్ట్

ఈ మధ్య "నేటిధాత్రి" సంచలన కథనాలు.

1. వసూలు చేయాల్సిందే.. బకాయిలు రాబట్టాల్సిందే!!
2. పిచ్చుకల మీద ప్రతాపం.. గద్దల మీద కనికరం!
3. అసలు బకాయిదారులు బడా మిల్లర్లే!
4. ఇక్కడ బకాయిలు అక్కడ ఆస్తులు!



## మిల్లర్ల వద్ద పేరుకుపోయిన బకాయిలపై ఎప్పటికప్పుడు సమగ్ర వార్తలు అందించిన "నేటిధాత్రి".

## "నేటిధాత్రి" కథనాలపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

- గత పది సంవత్సరాలనుండి సివిల్ సప్లై లో జరుగుతున్న అవినీతి అక్రమాలపై సమగ్ర విశ్లేషణలుచేసిన "నేటిధాత్రి".
- ప్రతి సీజన్ లో జరిగిన అక్రమాల వివరాలు చెప్పిన "నేటిధాత్రి".
- మధ్యలో వచ్చిన, తెచ్చిన టెండర్ ప్యాడి బాగోతాలను వెలుగులోకి తెచ్చిన "నేటిధాత్రి".
- సీజన్ల వారీగా జరిగిన అక్రమాలన్ని వెలుగు చుస్తే 40వేల కోట్లు అంచనా.
- టెండర్ ప్యాడి మాత్రమే కాదు ఆది నుంచి విచారణ చేపట్టాలి.
- అధికారులు లెక్క తేల్చినట్లు 4235 కోట్లు కాదు?
- 12 సంవత్సరాల లెక్కలపై దర్యాప్తు చేస్తే అసలు నిజాలన్నీ బైటకు వస్తాయి.
- 9 మంది బడా మిల్లర్లపై పిడి యాక్ట్ కి రంగం సిద్ధం
- 9 మంది మిల్లర్ల బకాయిలు 500 కోట్లు

- ఇప్పటికే ఆయా జిల్లాల ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసిన సీఎం
- ఉమ్మడి నల్గొండ, కరీంనగర్, నిజామాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలకు చెందిన మిల్లర్ల జాబితా.
- త్వరలో మరి కొంతమంది బడా మిల్లర్లపై కూడా పిడి యాక్ట్ జాబితా సిద్ధం కాబోతోంది.
- ప్రభుత్వం ఒకపక్క డబ్బులు కట్టమంటుంటే మరోపక్క కొంతమంది నాయకులు ప్రభుత్వానికే సవాలు విసురుతున్నారు.
- ప్రెస్ మీట్ లు పెట్టి ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారు.
- ఆస్తులు కూడ పెట్టుకుని ఆటలాడుతున్నారు.
- ఆస్తులన్నీ రక్త సంబంధీకుల పేర్ల పైనే పెట్టారు?

**ప్రెస్ మీట్ లు పెట్టే శుద్ధ పూస మిల్లర్ల బకాయిలతో కూడిన మరిన్ని వివరాలు త్వరలో మీ "నేటిధాత్రి"లో**

హైదరాబాద్, నేటిధాత్రి:

నేటి ధాత్రి ఏదైనా సమస్య మీద అక్షర యజ్ఞం మొదలు పెట్టిందంటే ఆ సమస్యల పరిష్కారమయ్యే వరకు అక్షర ప్రయాణం ఆపింది లేదు. వెనుకడుగు వేసింది లేదు. అలా 22 రెండేళ్ల అక్షర పోరు ప్రయాణంలో ఎన్ని అవరోధాలు ఎదరైనా ప్రజా ప్రయోజనంలో వెను తిరిగి చూసింది లేదు. అందుకే న్యాయపరమైన అక్షర ప్రయాణంలో అనేక అక్షర విజయాలను మైలు రాళ్లుగా మల్చుకుంటూ ముందుకు సాగుతోంది. అయితే సుధీర్ఘ కాలం పాటు , నిరంతరంగా, నిర్విరామంగా దశాబ్ద కాలంపాటు సాగించిన ఏకైక పోరుగా సివిల్ సప్లైని చెప్పుకోవచ్చు. అయితే సివిల్ సప్లై శాఖలో జరిగే అవినీతి అక్రమాలపై సంధించిన సమర శంఖాలు అనేకం వున్నాయి. వెలుగులోకి తెచ్చి ప్రపంచానికి తెలియజేయడం జరిగింది. అలా దశాబ్ధ కాలం పాటు నిరంతరం సాగుతున్న అక్షర యజ్ఞ ఫలాలు అందుతున్న తరుణమది అని నేటి ధాత్రి గర్వంగా చెప్పొచ్చు. గతంలో పాలకులు స్పందించిన తీరుకు, ప్రస్తుత ప్రజా పాలకులు స్పందిస్తున్న తీరకు చాలా వ్యత్యాసముంది. పైగా ప్రస్తుత ప్రజా ప్రభుత్వం స్పందనను మెచ్చుకోవాల్సిందే. అభినందించాల్సిందే. తెలంగాణ వచ్చిన నాటి నుంచి సివిల్ సప్లై శాఖలో బకాయిలు ఎందుకు పేరుకుపోయాయి? ఎంత పేరుకుపోయాయి? ఎవరి కోసం పేరుకుపోయాయి? ఎవరి ప్రమేయంతో పేరుకుపోయాయి? ఎవరి ప్రమేయంకోసం బకాయిలు వసూలు నిలిచిపోయాయి? వేల కోట్లు బకాయిలు పెరుకుపోతున్నా ఎవరు?ఎందుకు ఆనాడు స్పందించలేదు. ఆనాటి పాలకులు ఎందుకు మౌనం వహించారు. అలసత్వం వహించారు? ఎవరు నిర్లక్ష్యం చేశారు. ఎవరెవరు ఎంతెంత వాటాలు తిన్నారు? ఎవరిని ఎవరు ప్రోత్సహించారు? అన్నీ తెలిసినా ఆనాటి పాలకులు ఎందుకు ఉపేక్షించారు? అనే అనేక ప్రశ్నలకు ఇ ంకా సమాధానాలు రావాల్సి వుంది. అందుకు బకాయిలు వసూలు మాత్రమే సమాదానం చెప్పగలదు. లేకుంటే అటు బకాయిలు, ఇటు నిజాలు అన్నీ మాయమైపోతాయి. ఖజానకు చేరాల్సిన సొమ్మంతా అక్రమార్కుల జేబుల్లోనే వుండిపోతుంది. సమాజంలో చిన్న చిన్న దొంగతనాలు చేసే వారిని పట్టుకొని నిజాలు కక్కిస్తారు. చేసిన దొంగతనాలన్నీ కనిపెడతారు. కాని కంటి ముందు లెక్కలేనన్ని అక్రమాలు చేసిన మిల్లర్లను అదికారులను, అందులోపాత్రదారులు సూత్రదారులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు. లోతైన దర్యాప్తు ఎందుకు చేయడం లేదు. అదికారులు తేల్చినట్లు చెబుతున్న లెక్కలు సరైనవేనా? బకాయిలల్లో కేవలం ఇప్పుడు మిగిలిని కేవలం 4వేల కోట్లకు పైగా మాత్రమే వున్నాయా? ఆది నుంచి జరుగునత్న అవకవకలపై రికార్డులున్నాయా? వాటి లెక్కలను పక్కగా పొందుపర్చారా? అన్నది కూడా తేల్చాల్సిన అవసరం వుంది. తెలంగాణ వచ్చిన తర్వాత పంటలు పండుతున్నాయని సంబరపడుతున్నాం. సరే రైతులుకు అందుకు తగిన న్యాయం జరుగుతోందా? రైతులకు దక్కాల్సిన సొమ్ము మిల్లర్లపాలు ఎంతైంది? లంచాల రూపంలో అదికారుల జేబుల్లోకి ఎంత వెళ్లింది? అనేది ఎవరు తేల్చాలి? మొదటి నుంచి జరిగిన అక్రమాలపై సమగ్ర నివేదికలు రూపొందిచారా? వాటిని కంప్యూటరైజ్ చేసి భద్రం చేశారా? అనేదానిపై సగ్రమైన దర్యాప్తు సాగాల్సిన అవసరం వుంది. ఎందుకంటే నేటిధాత్రి గత పదేళ్ల కాలంగా ప్రతి అక్రమాన్ని అక్షర నిక్షిప్తం చేస్తూనే వస్తోంది. అయినా ఆనాడైనా, నేడైనా పూర్తిస్థాయిలో కదిలిన యంత్రాంగం లేదు. ఆరోపణలు అనేకం వున్నాయి. విమర్శలు వెల్లువలా వున్నాయి? ఇవి నిజాలా కాదా? కూడా ఇంతవరకు నిగ్గు లేల్చింది లేదు. అమాస, పున్నానికి ఒకసారి అన్నట్లు బకాయిల వసూలు మొదలు పెట్టడం, అర్ధాంతంగా ఆపేయడం అధికారులకు అలావాటు మారింది. ఏమాట కామాట చెప్పుకోవాలి. గత పాలకల కన్నా, రేవంత్ సర్కారు ఎంతో కొంత మొండి ధైర్యం చేస్తోందనే చెప్పాలి. సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఎంతో కొంత చొరవ తీసుకుంటున్నారనే చెప్పాలి. అందుకే ఈ మాత్రమైనా సరే బకాయిల వసూలు మొదలైంది. మిల్లర్లలో కొంత భయం నెలకొన్నది. అదికారుల్లో కాస్తో కూస్తో హడావుడి కనిపిస్తోంది. ఇది ఇక్కడితో ఆగ కూడదు. లోతుగా అధ్యయనం జరగాలి. విచారణ జరగాలి. అప్పుడే నిజా నిజాలు వెలుగులోకి వస్తాయి. బకాయిలు వసూలౌతాయి. అంతే కాని ఓ నాలుగు దాడులు, మూడు వసూళ్లు చేసి చేతులు దులుపుకుంటే ఎప్పటి చిప్ప ఎనుగులోనే వుంటుంది. ప్రభుత్వం కొంత చొరవ చూపి ముందడుగు వేసిన తర్వాత నేటిధాత్రి కొన్ని కీలకమైన అంశాలను వెలుగులోకి తెచ్చింది. ప్రభుత్వం దృష్టికి తెచ్చింది. అందులో వసూలు చేయాల్సిందే..బకాయిలు రాబట్టాల్సిందే అనే లెక్కలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం రంగంలోకి దిగిన తర్వాత అధికారులు యధావిధిగా తమ పాత పద్దతులు అనుసరించడం మొదలు పెట్టారు. అప్పుడు పిచ్చుకల మీద బ్రహ్మాస్త్రం..ప్రతాపం , గద్దల మీద కనికరం అంటూ ఓ వార్త కథనాన్ని నేటి ధాత్రి రాసింది. ప్రభుత్వంలో కొంత సీరియనెస్ కనిపించింది. అసలు బకాయిదారులను లెక్కించాల్సిందేనని ప్రభ్వుతం ముందుకు వచ్చింది. అసలు బకాయిదారులంతా బడా మిల్లర్లే అని మరో కథనం నేటిదాత్రి ప్రచురించింది. దాంతో రేవంత్ సర్కారులో మరింత సీరియస్ నెస్ పెరిగింది. వారి వివరాలు సేకరించడం మొదలు పెట్టింది. ముఖ్యంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పూర్తి దృష్టిసారించారు. అక్కడ బకాయిలు, ఇక్కడ ఆస్థులు అనే శీర్షికతో నేటిధాత్రి మరో కథనం రాసింది. ఇక అప్పుడు ప్రభుత్వం దుమ్ము దులపడం మొదలు పెట్టింది. ఎలాగైనా సరే బడా మిల్లర్ల బకాయిలు వసూలు చేయాలని గట్టిగానే నిర్ణయం తీసుకున్నది. బకాయిలు వున్న బడా మిల్లర్లకు చెందిన లిస్టు తయారు చేసింది. వారిపై అవసరమైతే పిడియాక్ట్ నమోదు చేయాలని కూడా ఆదేశాలు జారీ చేశారు. తొలి విడతగా 9 మంది మిల్లర్లకు నోటీసులు జారీ చేసినట్లు సమాచారం అందుతోంది. వాళ్లు సుమారు 500 కోట్ల రూపాయలు బకాయిలు వున్నట్లు లెక్కలు తేలాయి. కాని వీళ్లే కాకుండా ఇంకా అసలు బకాయిదారులు చాలా మంది వున్నారు. వాళ్ల నుంచి వేల కోట్లు వసూలు చేసే అవకాశముంది. అయితే రేవంత్ సర్కారు సీరియస్‌గా బకాయిల వసూలుకు పూనుకుంటుంటే మిల్లర్లే ప్రభుత్వాన్ని భయపెట్టాలని చూశారు. పైగా ప్రభుత్వానికే సవాలు విసిరారు. తమ తప్పేం లేదన్నట్లు వాదించే ప్రయత్నం చేశారు. తప్పులను కప్పిపుచ్చుకునే ఎత్తుగడలు వేశారు. రహస్య సమావేశాలు నిర్వహించారు. ప్రభుత్వానికే హెచ్చరికలు జారీ చేసేదాకా వచ్చారు. ఆ విషయాలను కూడా నేటిధాత్రి వెలుగులోకి తెచ్చింది. దాంతో బకాయి మిల్లర్ల పరిస్తితి కుడితిలో పడ్డ ఎలుకల్లా తయారైంది. ఇక తప్పించుకునే అవకాశం లేకుండాపోయింది. తప్పించుకునే మార్గాలు అయినా అన్వేషించారు. రహస్య సమావేశాలు కాకుండా ఏకంగా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వాన్ని నిందించే ప్రయత్నం చేశారు. తాము సుద్దపూసలమని చెప్పుకునేందుకు నానా తంటాలు పడ్డారు. ఆస్థులు కూడబెట్టుకొని ఆటలాడాలనుకున్నారు. ఆస్థులు కాపాడుకునేందుకు చేయాల్సిన వన్నీ చేస్తూవచ్చారు. కొంత మంది ముందుజాగ్రత్త పరులైన మిల్లర్లు ఆస్థులను తమ బంధువులపేరున పెట్టుకుంటూ వచ్చారు. ప్రభుత్వం ఎంత సీరియస్‌గా తీసుకున్నా అదికారులు కొండను తవ్వి ఎలుకను పట్టే ప్రయత్నం చేస్తారు. ప్రభుత్వాన్నే అదికారులు బోల్తా కొట్టిస్తారు? అందువల్ల ప్రభుత్వం బకాయి వసూళ్లుపై కఠినంగా వుంటే తప్ప బకాయికొండలు కరిగిపోవు. ఇప్పుడు ఏమాత్రం అలసత్వం వహించినాకొండలు పర్వతాలైపాతుకుపోతాయి. ప్రభుత్వాలనే శాసించే స్థాయికి చేరుకుంటాయి. అక్రమార్కుల ఆగడాలు మొగ్గలోనే తుంచకపోతే, మానై వంగకుండా పోతాయి!!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



22ND ANNIVERSARY

# నేటిధాత్రి ®

తెలుగు వార్తా పత్రిక

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శుక్రవారం 21-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 133 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888







# రేవంత్‌కు అసమ్మతి సెగలు

## అసమ్మతి నేతలు వ్యూహాత్మక దాడులు

- "అచ్చం" కాంగ్రెస్ "పచ్చ" కాంగ్రెస్‌లుగా గ్రూపులు
- పథకం ప్రకారం వ్యూహాత్మకంగా రేవంత్‌పై విమర్శల దాడి
- అసమ్మతి కట్టడికి రేవంత్ "దూకుడు" వ్యూహం
- అధిష్ఠానం అండ పుష్కలం
- గత మున్సిపల్ ఎన్నికల విజయం రేవంత్‌కు అనుకూలం
- అసమ్మతి వాదుల లేఖలు నేరుగా అధిష్టానానికే
- రేవంత్ ఛరిష్మా, అసమ్మతి నేతలకు లేకపోవడం మైనస్
- ఎన్నికలు జరిగితే సింగిల్ మెజారిటీ పార్టీగా కాంగ్రెస్
- రెండో స్థానంలో బీజేపీ • కొన్ని సర్వేల వెల్లడి
- అసమ్మతి, అవినీతి ఆరోపణలు కొనసాగితే కాంగ్రెస్‌కు కష్టం
- కాంగ్రెస్‌పై విమర్శల దాడి పెంచిన బీఆర్ఎస్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
రాష్ట్ర కాంగ్రెస్‌లో చోటు చేసుకుంటున్న తాజా పరిణామాలను పరిశీలిస్తే ముఖ్యమంత్రి ఎ. రే వంత్ రెడ్డికి వ్యతిరేకంగా సొంత పార్టీలోనే ఒక బలమైన "రాజకీయ వ్యూహం" లేదా అంతర్గత పోరు ప్రారంభమైందన్నది సుస్పష్టమవు తోంది. తెలంగాణ కాంగ్రెస్‌లో గత కొన్ని రోజులుగా జరుగుతున్న పరిణా మాలు, మంత్రులు మరియు ఎమ్మెల్యేల తిరుగుబాటు ధోరణిని గమనిస్తే... ఇది కేవలం విడివిడి నియోజకవర్గాల సమస్య కాదని, రేవంత్ రెడ్డి నాయకత్వ పట్టును తగ్గించడానికి సీనియర్లు అందరూ కలిసికట్టుగా చేస్తున్న ప్రయత్నమని స్పష్టమవుతోంది. రాష్ట్రవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాలకు చెందిన సీనియర్ నేతలు ఒక్కసారిగా ప్రభుత్వంపై తిరుగుబాటు బావుటా ఎగురవేయడం యాదఅచ్ఛికం కాదు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన కొండా సురేఖ కూతురు సుస్మితా పటేల్ నేరుగా సీఎం సోదరులపై అవినీతి ఆరోపణలు చేయడం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన జి. చిన్నారెడ్డి పార్టీ ఎన్నికల కమిటీలో "డబ్బుల ఆశ" (గ్రీడ్ ఫర్ మనీ) వల్లనే తనకు టికెట్ రాలేదని, రేవంత్ రెడ్డి హయాంలో జరిగిన టికెట్ల కేటాయింపును తప్పుపట్టడం, ఉమ్మడి నల్గొండ జిల్లాకు చెందిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి "తమిళనాడు తరహా రాజకీయ మార్పు" తెస్తామని సొంత ప్రభుత్వంపైనే విమర్శలు గుప్పించడం వంటి పరిణామాలను పరిశీలిస్తే ఈ నేతలంతా ఒకరికొకరు మద్దతుగా నిలుస్తూ (ఉదాహరణకు రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను మరో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సమర్థించడం) రేవంత్ రెడ్డి చుట్టూ వ్యూహాత్మక ఒత్తిడిని పెంచుతున్నట్టు స్పష్టమవుతోంది.

### రేవంత్‌పై సీనియర్ల అసూయ

రేవంత్ రెడ్డి కాంగ్రెస్‌లోకి ఆలస్యంగా వచ్చి సీఎం పీఠం దక్కించుకున్నారనే అసూయ పాత కాంగ్రెస్ సీనియర్లలో మొదటి నుండి ఉంది. ఇప్పుడు వారంతా ఒక సమూహంగా ఏర్పడి, రేవంత్ రెడ్డి తీసుకునే ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయాలని చూస్తున్నారు. ముఖ్యంగా "22ఎ భూముల వివాదం" మరియు "హైడ్రా కూల్చివేతలు" వంటి అంశాలలో ప్రభుత్వం ఇరుకున పడిన ప్రతిసారీ, ఈ సీనియర్ నేతలు సామాన్యుల పక్షాన నిలబడుతున్నట్లు నటిస్తూ.. పరోక్షంగా రే వంత్ రెడ్డి ఇమేజ్‌ను ప్రజల్లో దెబ్బతీసే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఏ ము ఖ్యమంత్రినైనా మార్చాలి అంటే దానికి 'హైకమాండ్' (రాహుల్ గాంధీ/మల్లికార్జున ఖర్గే) నిర్ణయమే కీలకం కనుక, అసమ్మతి నేతలు రేవంత్ రెడ్డిపై నేరుగా ఢిల్లీకి ఫిర్యాదులు పంపుతు న్నారు. రేవంత్ రెడ్డి ఒరిజినల్ కాంగ్రెస్ నేతలను కాదని, తన పాత టీడీపీ మిత్రులకే ప్రాధాన్యత ఇస్తున్నారని, దీనివల్ల పార్టీకి నష్టం జరుగుతోందని అధిష్ఠానానికి నివేదికలు పంపుతున్నారు. రేవంత్ రెడ్డిని ఒక "డిక్టేటర్" లాగా చూపించడమే ఈ రాజకీయ వ్యూహం యొక్క ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ అంతర్గత రాజకీయ ఆటను రేవంత్ రెడ్డి కూడా గమనించారు. అందుకే ఆయన రక్షణ పద్ధతిలో కాకుండా దూకుడుగా ఎదురుదాడి చేస్తున్నారు. క్రమశిక్షణా కమిటీ చైర్మన్ మల్లు రవి ద్వారా తిరుగుబాటు చేసిన కొండా సురేఖ, చిన్నారెడ్డిలకు తక్షణమే షోకాజ్ నోటీసులు ఇప్పించి లైన్ దాటితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. తాజాగా ట్యాంక్ బండ్ వద్ద జరిగిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తాము రాబోయే 2028/2029 ఎన్నికల్లో కూడా కాంగ్రెస్‌ను 117 సీట్లతో మళ్లీ అధికారంలోకి తెస్తామని ధీమా వ్యక్తం చేశారు. తాను ఐదేళ్లూ పూర్తి స్థాయిలో ఉంటానని, తన సీటుకు ఎలాంటి ఢోకా లేదని అసమ్మతి నేతలకు గట్టి సంకేతాలు పంపా రు. రేవంత్ రెడ్డికి అధిష్ఠానం మద్దతు, ఇటీవల మున్సిపల్ ఎన్నికల విజయం వంటివి ప్లస్ పా యింట్లుగా ఉండటంతో ఆయన అసమ్మతిపై దూకుడుగా వ్యవహరిస్తున్నారు.

### కొండా సురేఖ మరియు సుస్మితల వివాదం

వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గానికి సంబంధించి మంత్రి కొండా సురేఖ కుమార్తె కొం డా సుస్మిత, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మరియు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను లక్ష్యంగా చేసుకుని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉండగానే, ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా మద్దతు ప్రకటించడంపై కొండా కుటుంబం తీవ్ర అసంతఅప్తితో ఉంది. "మమ్మల్ని కాదని పరకాలలో ఎవరూ గెలవలేరు, సీఎం వచ్చి ప్రచారం చేసినా రేవూరి గెలవడు" అంటూ సుస్మిత సవాల్ విసిరారు. పరకాల అసెంబ్లీ స్థానం నుంచి వచ్చే ఎన్నికల్లో తానే కాబోయే ఎమ్మెల్యేనని, రాబోయే 20 ఏళ్లుఅక్కడ తానే ఉంటానని సుస్మితా పటేల్ ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి సోదరులు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారని సుస్మిత సంచలన ఆరోపణలు చేశారు. ఒక షెల్ కంపెనీ ద్వారా దాదాపు రూ.200 కోట్ల విలువైన ల్యాండ్ డీల్ కొట్టేయడానికి సీఎం సోదరుడు స్కెచ్ వేశారని, తనను కెలికితే అందరి బాగోతాలు, అవినీతి స్కాములను బయటపెడతానని హెచ్చరించడం పార్టీలో ప్ర కంపనలు సఅష్టించింది. ముఖ్యమంత్రి అయిన తర్వాత రేవంత్ రెడ్డికి అహంకారం పెరిగిందని, ఒరిజినల్ కాంగ్రెస్ నాయకులను పక్కనబెట్టి వలస వచ్చిన టీడీపీ నేతలకే ప్రాధాన్యత ఇస్తున్నారని సుస్మిత విమర్శించారు. బీసీ వర్గాలకు చెందిన నాయకులను తొక్కేయడానికి ఇంటెలిజెన్స్ శాఖను వాడుకుంటున్నారని ఆరోపించారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను క్రమశిక్షణా రాహిత్యంగాభావిస్తూ, టిపిసిసి క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి.. మంత్రి కొండా సురేఖకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. కూతురు చేసిన వ్యాఖ్యలపై 3 రోజుల్లోగా లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని ఆదేశించారు.

### చిన్నారెడ్డి వర్సెస్ మేఘారెడ్డి

వనపర్తి కాంగ్రెస్ పార్టీలో స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నారెడ్డి మధ్య విభేదాలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. ఇటీవల వనపర్తి జిల్లా గోపాల్‌పేటలో జరిగిన పార్టీ మండల కార్యాలయం ప్రారంభోత్సవ సమావేశంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో తనకు దక్కాల్సిన వనపర్తి కాంగ్రెస్ బీ-ఫామ్‌ను (టికెట్‌ను) మేఘారెడ్డి కోట్లు పెట్టి కొనుగోలు చేశారని చిన్నారెడ్డి బహిరంగంగా ఆరో పించారు. అధిష్ఠానం చెప్పినా వినకుండా కొందరు పెద్దలు టికెట్ అమ్ముకున్నారని విమర్శించా రు. వనపర్తిలో అభివఅద్ధి పనుల మాటున అవినీతికి తెరలేపారని, నియోజకవర్గంలో కాంగ్రెస్ ను అవినీతిమయంగా మార్చారని మేఘారెడ్డిని లక్ష్యంగా చేసుకున్నారు. పార్టీ కోసం తన 48 ఏళ్ల రాజకీయ జీవితాన్ని త్యాగం చేశానని, ఇవన్నీ భరిస్తూ ఊరుకోనని... అవసరమైతే జగిత్యాల సీనియర్ నేత జీవన్ రెడ్డి తరహాలోనే తాను కూడా తిరుగుబాటు చేయాల్సి వస్తుందని చిన్నారెడ్డి హెచ్చరించారు. ఈ వివాదం తెలంగాణ కాంగ్రెస్‌లో చాలా కాలంగా నడుస్తున్న "పాత కాపులు (సీనియర్లు) వర్సెస్ కొత్తగా పార్టీలోకి వచ్చిన నేతలు" అనే అంతర్గత ఘర్షణను మరోసారి తీవ్రంగా బయటపెట్టింది. ఎందుకంటే మేఘారెడ్డి, తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లో చేరారు.

### మునుగోడు నుంచి రాజ్‌గోపాల్‌రెడ్డి

మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లక్ష్యంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనం సఅష్టించాయి. తెలంగాణలో అవినీతి, దోపిడీ, అధికార దుర్వినియోగానికి వ్యతిరేకంగా ఒక కొత్త రాజకీయశక్తి అవతరించ బోతోందని రాజగోపాల్ రెడ్డి ప్రకటించారు. ప్రజా ఉద్యమాల్లో పాల్గన్నవారు, నిజాయితీపరులు, యువకులు భవిష్యత్తులో శాసనసభలోకి అడుగుపెడతారని.. "మేం అసెంబ్లీలోకి అడుగుపెట్టి, తమిళనాడు తరహాలో తెలంగాణ రాజ కీయాలను మారుస్తాం" అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య ఆయన కొత్త పార్టీ పెట్టబోతున్నారా? లేక సొంత ప్ర భుత్వంపైనే తిరుగుబాటు బావుటా ఎగురవేస్తున్నారా? అనే ఉత్కంఠను రేకెత్తించింది. సొంత పార్టీఅధికారంలో ఉన్నప్పటికీ, ప్రభుత్వ అగ్రనేతలను ఉద్దేశించి ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "పేదవాడు ఇల్లు కట్టుకోవడానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రూ. 5 లక్షలు ఇవ్వడానికి వందల నిబంధనలు పెడుతున్నారు. కానీ, అధికారంలో ఉన్న పెద్దలు మాత్రం అభివఅద్ధి పేరుతో వేల కోట్లు దోచుకుంటున్నారు" అంటూ రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. తాను రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేస్తూనే, పార్టీలోని అంతర్గత పరిణామాలపై అసంతఅప్తి వ్యక్తం చేశారు. పార్టీ కోసం మొదటి నుండి కష్టపడిన అసలైన కాంగ్రెస్ కార్యకర్తలకు అన్యాయం జరుగుతోందని, బయటి నుంచి (వలస వచ్చిన) నాయకుల పెత్తనం మరియు ఆధిపత్యం పెరిగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన తప్పులనే (వలసలను ప్రోత్సహించడం) ఇప్పుడు కాంగ్రెస్ కూడా చేస్తోందని విమర్శించారు. ఈ వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు స్పందిస్తూ.. రాజగోపాల్ రెడ్డి ఆవేదనను తాము అర్థం చేసుకోగలమని, కానీ బహిరంగంగా ఇలా మాట్లాడటం సరికాదన్నారు. "ఎవరైనా గీత దాటితే చర్యలు తప్పవు, నేతలంతా తమ హద్దుల్లో ఉంటే మంచిది" అని పరోక్షంగా కఠిన హెచ్చరికలు జారీ చేశారు. విచిత్రమేమంటే రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలను ప్రతిపక్ష బీఆర్ఎస్ నేత కేటీఆర్ సమర్థించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేనే సొంత ప్రభుత్వం వేల కోట్లు దోచుకుంటోందని చెప్తున్నారని, తెలంగాణను రాహుల్ గాంధీకి ఏటీఎంలా మార్చేశారనే తమ ఆరోపణ నిజమేనని కేటీఆర్ విమర్శించారు. ఈ వివాదం నడుస్తుండగానే, నల్గండ జిల్లా కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశానికి రాజగోపాల్ రెడ్డి హాజరుకాకుండా దూరంగా ఉండటం పార్టీలో మరింత చర్చకు దారితీసింది.

### జగ్గారెడ్డి అలక

సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జయప్రకాశ్ రెడ్డి (జగ్గారెడ్డి) అసంతఅప్తి, ఆవేదనకు ప్రధానంగా ఆయన గత ఎన్నికల్లో ఎదుర్కొన్న ఓటమితో పాటు పార్టీ అంతర్గత సమీకరణలు కారణం. అయితే మున్సిపల్ ఎన్నికల అభ్యర్థుల ఎంపిక విషయంలో జగ్గారెడ్డి పార్టీ అధిష్ఠానాన్ని, పీసీసీని పక్కనబెట్టి సొంతంగా అభ్యర్థులను ప్రకటించడం కాంగ్రెస్ లోపల తీవ్ర వివాదానికి దారితీసింది. దీనిపై స్థానిక దళిత మరియు ఇతర కాంగ్రెస్ నేతలు జగ్గారెడ్డి ఒంటెద్దు పోకడలపై అసంతఅప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియర్ అయిన తనకు మంత్రి పదవి దక్కకపోవడం, అలాగే తన భార్య నిర్మలా జగ్గారెడ్డి (టీజీఐఐసీ చైర్‌పర్సన్) పదవీ కాలం పొడిగింపు వంటి విషయాలపై ఆయన కొంతకాలం అసం తఅప్తితో ఉన్నట్లు సోషల్ మీడియా పోస్టుల ద్వారా చర్చ జరిగింది. జగ్గారెడ్డి అసంతఅప్తిని చల్లార్చడానికి, ఆయనను మళ్లీ యాక్టివ్ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సంగారెడ్డి పర్యటనలో జగ్గారెడ్డిపై ప్రశంసల వర్షం కురిపించారు. రాహుల్ గాంధీ గనుక శ్రీరాముడైతే, జగ్గారెడ్డి తనకు లార్డ్‌హనుమాన్ లాంటివాడని సీఎం ఆకాశానికెత్తేశారు. జగ్గారెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయననడం కుదరదని, ఆయన ఎక్కడి నుండి పోటీ చేయాలో స్వయంగా రాహుల్ గాంధీ నిర్ణయిస్తారనిసీఎం స్పష్టం చేశారు. అవసరమైతే అధిష్ఠానం ఆదేశిస్తే సిద్దిపేటలో హరీష్ రావుపై అయినా పోటీకి సిద్ధమని జగ్గారెడ్డి కూడా ప్రకటించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన ఈ భారీ పబ్లిక్ ఎలివేషన్‌తో జగ్గారెడ్డి అలకపాన్పు దిగారని, ప్రస్తుతం ఆయన మళ్లీ రేవంత్ రెడ్డి నాయకత్వానికి పూర్తి మద్దతుగా నిలుస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గంటున్నారని స్పష్టమవుతోంది.

### "అచ్చం" నేతలు వర్సెస్ "వలస" నేతలు

నిజం చెప్పాలంటే తెలంగాణ కాంగ్రెస్‌లో "ఒరిజినల్ కాంగ్రెస్ నేతలు" మరియు "వలస వచ్చిన టీడీపీ నేతలు" మధ్య అంతర్గత ఘర్షణ చాలా తీవ్రంగా ఉంది. ఈ వివాదం ఈనాటిది కాదు, రేవంత్ రెడ్డి (మాజీ టీడీపీ నేత) పీసీసీ ప్రెసిడెంట్ అయినప్పటి నుంచే ప్రారంభమైంది. అ యితే, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రస్తుతం ఈ ఆధిపత్య పోరు మరింత బహిరంగం గా మారుతోంది. పాత కాంగ్రెస్ సీనియర్లలో ప్రధాన అసంతఅప్తి ఏమిటంటే, ప్రభుత్వంలో మరియు పార్టీలో అత్యంత కీలకమైన పదవులు టీడీపీ నేపథ్యం ఉన్నవారికే దక్కుతున్నాయనే భావన. ఇటీవల రాజ్యసభ సీటును ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడైన వేం నరేందర్ రెడ్డికి కేటా యించడంపై వి. హనుమంతరావు, జెట్టి కుసుమ కుమార్ వంటి ప్యూర్ కాంగ్రెస్ సీనియర్లు తీ వ్ర అసంతఅప్తి వ్యక్తం చేశారు. వేం నరేందర్ రెడ్డి కూడా రేవంత్‌రెడ్డితో పాటే టీడీపీ నుండి కాంగ్రెస్‌లోకి వచ్చిన నేత కావడం గమ నార్హం. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి కాంగ్రెస్‌లో నడుస్తున్న ఘర్షణ కూడా ఈ "పాత వర్సెస్ కొత్త" వివాదానికి ఒక స్పష్టమైన ఉదాహరణ. 48 ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకున్న ప్యూర్ కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ జి. చిన్నారెడ్డి, ఇతర పార్టీల నుంచి వచ్చి కోట్లతో టికెట్ కొనుక్కున్నారని ప్రస్తుత ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా ఇటీవల చేసిన సంచలన వ్యాఖ్యల్లో ఈ వలసల అంశాన్ని ప్రస్తావించారు. పార్టీని నమ్ముకున్న పాత కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, బయటి నుంచి వచ్చిన వారి పెత్తనం పెరిగిపోయిందని ఆవేదన వ్య క్తం చేశారు. గతంలో కేసీఆర్ వలసలను ప్రోత్సహించి ఏ తప్పు చేశారో, ఇప్పుడు కాంగ్రెస్‌లో కూడా అదే జరుగుతోందని ఆయన హెచ్చరించారు. కొన్ని నెలల క్రితం, ఒక స్థానిక వ్యూహంలోభాగంగా సీఎం రేవంత్ రెడ్డి.. క్షేత్రస్థాయిలో ఉన్న పాత టీడీపీ కార్యకర్తలు/శ్రేణులు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. దీనిపై గాంధీ భవన్‌లోని ప్యూర్ కాంగ్రెస్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉనికి కోల్పోయిన టీడీపీ శ్రేణుల మద్దతు కాంగ్రెస్‌కు అవసరం లేదని, ఇది సొంత పార్టీ కేడర్ మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని బహిరంగంగానే విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్‌లో "ప్యూర్ కాంగ్రెస్ వర్సెస్ ఎల్లో బ్యాచ్" ఘర్షణ ప్రస్తుతం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. రేవంత్ రెడ్డి తన స్థానాన్ని బలపరుచుకోవడానికి తన పాత టీడీపీ సహచరులకు, వలస నేతలకు ప్రాధాన్యత ఇస్తున్నారనేది ఒరిజినల్ కాంగ్రెస్ నేతల ప్రధాన వాదన. రాబోయే రోజుల్లో నామినేటెడ్ పదవులు మరియు స్థానిక సంస్థల ఎన్నికల టికెట్ల కేటాయింపుల్లో ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణ మరింత ముదిరే అవకాశం ఉంది. ఈ వివాదం ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో (సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ) టికెట్ల కేటాయింపుల సమయంలో క్షేత్రస్థాయిలో తీవ్ర నష్టం జరుగుతుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆందోళన చెందుతున్నారు. పాత-కొత్త నేతలను సమన్వయం చేయడం ప్రస్తుతం హైకమాండ్‌కు ఒక పెద్ద టాస్క్‌గా మారింది.


### కాంగ్రెస్ గ్రాఫ్‌ను దెబ్బతీస్తున్న వివాదాలు

రాష్ట్రంలో ఒకవైపు 'ఇందిరమ్మ ఇళ్లు', 'మహాలక్ష్మి స్కీమ్' వంటి సంక్షేమ మరియు అభివఅద్ధి కార్యక్రమాలు నడుస్తున్నప్పటికీ.. పార్టీ అంతర్గత విభేదాలు, పరిపాలనాపరమైన కొన్ని వివాదాలు కాంగ్రెస్ గ్రాఫ్‌ను కొంతవరకు దెబ్బతీస్తున్నాయనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. "ప్యూర్ కాంగ్రెస్ వర్సెస్ వలస వచ్చిన నేతల (ఎల్లో బ్యాచ్)" మధ్య వివాదం, రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు, కొండా సురేఖ మరియు వనపర్తి వర్గపోరు పార్టీ ప్రతిష్టను ప్రజల్లో బాగా పలచన చేస్తున్నాయి. సొంత నేతలే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు చేయడం ప్రతిపక్షాలకు పెద్ద అస్త్రం గా మారింది. హైదరాబాద్‌లో హైడ్రా కూల్చివేతల చట్టబద్ధతపై సొంత పార్టీ నేతలే ప్రశ్నలు లేవనెత్తడం పార్టీని డిఫెన్స్‌లో పడేసింది. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు, సీనియర్ నేతలు కాంగ్రెస్‌లో చేరడం వల్ల క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ కేడర్ బలం పెరిగింది (కాని ఇది అంతర్గత పోరుకు కూడా దారితీసింది). ఇదిలావుండగా ప్రతిపక్షాలకు అనుకూలంగా ఉండేసీ-ప్యాక్ సర్వే వంటివి రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పుంజుకుంటుందని చెప్తుండగా..నిష్పాక్షిక సంస్థలైన జన్ లోక్ పోల్ వంటి తాజా జూన్ 2026 సర్వేలు.. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితకాంగ్రెస్ పార్టీనే 44-49 సీట్లతో సింగిల్ లార్జెస్ట్ పార్టీగా నిలుస్తుందని, బీజేపీ 35-40 స్థానాలతో రెండో స్థానానికి వస్తుందని అంచనా వేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో తన 'గ్రౌండ్'ను పూర్తిగా కోల్పోలేదు. మున్సిపల్ ఎన్నికల విజయమే దీనికి నిదర్శనం. అయితే, ప్రభుత్వం తన అంతర్గత అసంతఅప్త నేతలను బుజ్జగించడంలో, మరియు 22ఎ భూముల వంటి సామాన్యుల సమస్యలను వేగంగా పరిష్కరించడంలో విఫలమైతే మాత్రం రాబోయే రోజుల్లో ప్రతిపక్షాలు మరింత పుంజుకునే అవకాశం ఉంది.



# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక



శుక్రవారం 21-08-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 133 రూ॥ 6.00





# Revanth faces heat from dissenters

- **Strategic attacks by dissenting leaders**
- **Factions emerging as "True" Congress vs. "Green" Congress**
- **A calculated, strategic barrage of criticism against Revanth**
- **Revanth adopts an "aggressive" strategy to curb dissent**
- **Strong backing from the party high command**
- **Victory in previous municipal elections works in Revanth's favor**
- **Dissenters sending letters directly to the high command**
- **Lack of charisma among dissenting leaders is a disadvantage**
- **Congress projected to emerge as the single-majority party if elections were held**
- **BJP projected to secure the second spot**
- **Findings revealed by certain surveys**
- **Congress faces trouble if dissent and corruption allegations persist**
- **BRS intensifies its criticism of the Congress party**

Hyderabad , NetiDhathri :

A review of recent developments within the state Congress clearly indicates that a strong "political strategy"—or an internal power struggle—has begun against Chief Minister A. Revanth Reddy from within his own party. Observing the events unfolding in the Telangana Congress over the past few days and the rebellious attitude of ministers and MLAs, it is evident that this is not merely an issue confined to individual constituencies; rather, it is a concerted effort by senior leaders to undermine Revanth Reddy's grip on leadership. It is no coincidence that senior leaders from various regions across the state have simultaneously raised the banner of revolt against the government. Developments such as Sushmita Patel (daughter of Konda Surekha from the erstwhile Warangal district) directly leveling corruption allegations against the CM's brothers; G. Chinna Reddy (from the erstwhile Mahabubnagar district) criticizing the ticket allocation process under Revanth Reddy's tenure and claiming he was denied a ticket due to "greed for money" within the party's election committee; and Komatireddy Rajagopal Reddy (from the erstwhile Nalgonda district) lashing out at his own government with promises to bring about "Tamil Nadu-style political change"—when viewed together—reveal that these leaders are backing one another (for instance, MLA Anirudh Reddy supporting Rajagopal Reddy's comments) and are clearly mounting strategic pressure on Revanth Reddy.

**Jealousy of Senior Leaders towards Revanth**

Veteran Congress leaders have harboured resentment from the very beginning, driven by jealousy that Revanth Reddy secured the Chief Minister's post despite joining the party relatively late. Now, they have coalesced into a group and are attempting to curb the unilateral decisions made by Revanth Reddy. Whenever the government finds itself in a tight spot—particularly over issues like the "22A land dispute" and "HYDRAA demolitions"—these senior leaders employ a strategy of feigning support for the common people while indirectly undermining Revanth Reddy's public image. Since the decision of the "High Command" (Rahul Gandhi/Mallikarjun Kharge) is pivotal to any change of Chief Minister within the Congress party, dissident leaders are lodging direct complaints against Revanth Reddy in Delhi. They are reporting to the party leadership that Revanth Reddy is prioritizing his former TDP associates over loyal, long-time Congress leaders, thereby harming the party. The primary objective of this political strategy appears to be portraying Revanth Reddy as a "dictator." Revanth Reddy has taken note of this internal political maneuvering; consequently, rather than adopting a defensive stance, he is launching an aggressive counter-attack. He had show-cause notices issued immediately to the dissenting Konda Surekha and Chinna Reddy through Disciplinary Committee Chairman Mallu Ravi, warning them that crossing the line would not be tolerated. Speaking recently at a meeting near Tank Bund, Revanth Reddy expressed confidence that the Congress party would return to power with 117 seats in the upcoming 2028/2029 elections. He sent a strong signal to the dissident leaders that he would complete his full five-year term and that his position was secure. With the party high command's backing and the recent municipal election victory acting as plus points, Revanth Reddy is taking an aggressive stance against the dissent.

**The Dispute Involving Konda Surekha and Susmitha**

Konda Susmitha, daughter of Minister Konda Surekha, made scathing remarks targeting Chief Minister A. Revanth Reddy and Revenue Minister Ponguleti Srinivasa Reddy regarding the Parkal constituency in Warangal district. The Konda family is deeply dissatisfied with CM Revanth Reddy publicly declaring support for the incumbent MLA, Revuri Prakash Reddy, with two years still remaining before the next elections. Susmitha challenged the leadership, stating, "No one can win in Parkal without us; even if the CM comes and campaigns, Revuri will not win." Susmitha Patel declared that she would be the next MLA from the Parkal constituency and would remain there for the next 20 years. She made sensational allegations that CM Revanth Reddy's brothers were looting the state. Her claim that the CM's brother had plotted to secure a land deal worth approximately ¹ 200 crore through a shell company—coupled with a warning that she would expose everyone's misdeeds and corruption scandals if provoked—has caused tremors within the party. Susmitha criticized Revanth Reddy for becoming arrogant after assuming the Chief Minister's office and for sidelining original Congress leaders in favor of leaders who had migrated from the TDP. She further alleged that the Intelligence Department was being used to suppress leaders belonging to Backward Classes (BC). Viewing Sushmita's remarks as an act of indiscipline, TPCC Disciplinary Committee Chairman Mallu Ravi issued a show-cause notice to Minister Konda Surekha. She has been directed to submit a written explanation regarding her daughter's comments within three days.

**Chinna Reddy vs. Megha Reddy**

Rifts have suddenly flared up within the Wanaparthy Congress unit between local MLA Tudi Megha Reddy and senior Congress leader Dr. G. Chinna Reddy, who serves as the Vice-Chairman of the State Planning Board. Speaking at a recent meeting to inaugurate the party's mandal office in Gopalpeta, Wanaparthy district, Chinna Reddy publicly alleged that Megha Reddy had purchased the Wanaparthy Congress 'B-Form' (party ticket)—which should have rightfully gone to him—by spending crores of rupees. He criticized certain senior figures for selling the ticket despite instructions from the party high command. Targeting Megha Reddy, he accused him of fostering corruption under the guise of development works and turning the Congress party in the constituency into a hub of corruption. Chinna Reddy warned that he would not remain silent while enduring this, noting that he had sacrificed his 48-year political career for the party; he stated that, if necessary, he might have to stage a rebellion similar to that of senior leader Jeevan Reddy from Jagtial. This dispute has once again sharply exposed the long-standing internal conflict within the Telangana Congress between "party veterans" (seniors) and leaders who have recently joined the party. This is because Megha Reddy joined the Congress from the Telugu Desam Party.

**Rajgopal Reddy from Munugode**

Comments made by Munugode Congress MLA Komatireddy Rajgopal Reddy, targeting his own government and Chief Minister A. Revanth Reddy, have created a major sensation in Telangana politics. Rajgopal Reddy announced that a new political force is set to emerge to combat corruption, plunder, and the abuse of power in Telangana. He remarked that individuals who have participated in people's movements, honest people, and the youth would enter the Legislative Assembly in the future, stating, "We will enter the Assembly and transform Telangana's politics, much like in Tamil Nadu." These comments sparked speculation: Is he planning to launch a new party, or is he raising a banner of revolt against his own government? Despite his party being in power, he leveled serious allegations against the government's top leadership. Rajgopal Reddy lashed out, saying, "They impose hundreds of conditions for providing ¹ 5 lakhs under the 'Indiramma Houses' scheme for the poor to build homes, yet those in power are looting thousands of crores in the name of development." While clarifying that he would continue with the Congress under Rahul Gandhi's leadership, he expressed dissatisfaction with internal party developments. He voiced his anguish over the injustice being meted out to genuine Congress workers who had toiled for the party from the beginning, noting the rising dominance and control of leaders who had migrated into the party from outside. He criticized the Congress party for repeating the same mistakes—specifically encouraging defections—that BRS chief KCR had made in the past. Responding to these remarks, the TPCC President stated that while they understood Rajagopal Reddy's anguish, speaking out publicly in this manner was inappropriate. He issued an indirect but stern warning, stating, "Action is inevitable if anyone crosses the line; it is best for leaders to stay within their limits." Interestingly, opposition BRS leader KTR endorsed Rajagopal Reddy's comments. KTR criticized the situation, noting that a Congress MLA himself was alleging that his own government was looting thousands of crores, thereby validating the BRS's claim that Telangana had been turned into an ATM for Rahul Gandhi. Amidst this controversy, Rajagopal Reddy's decision to skip a meeting of key Congress leaders from Nalgonda district sparked further discussion within the party.

**Jagga Reddy's Discontent**

The dissatisfaction and anguish of T. Jayaprakash Reddy (Jagga Reddy)—former Sangareddy MLA and TPCC Working President—stem primarily from his defeat in the last elections and internal party dynamics. A major controversy erupted within the Congress party when Jagga Reddy bypassed the party high command and the PCC to unilaterally announce candidates for the municipal elections. Local Dalit leaders and other Congress members expressed displeasure over his unilateral style of functioning. Discussions on social media had also highlighted his unhappiness regarding issues such as not securing a ministerial berth despite his seniority and the lack of an extension for his wife, Nirmala Jagga Reddy (TGIIC Chairperson). To assuage Jagga Reddy's grievances and re-engage him in active politics, Chief Minister Revanth Reddy heaped praise on him during a recent visit to Sangareddy. The CM lauded him effusively, stating that if Rahul Gandhi is Lord Sri Rama, then Jagga Reddy is akin to Lord Hanuman to him. The CM made it clear that Jagga Reddy cannot opt out of contesting the upcoming elections and that Rahul Gandhi himself would decide the constituency from which he should run. Jagga Reddy has also declared his readiness to contest against Harish Rao in Siddipet, should the party high command issue such a directive. It is evident that the significant public endorsement given by CM Revanth Reddy has mollified Jagga Reddy; he has set aside his grievances and is now actively participating in party activities while fully supporting Revanth Reddy's leadership.

**"Original" Leaders vs. "Migrant" Leaders**

To be frank, there is intense internal friction within the Telangana Congress between "original Congress leaders" and "migrant leaders" who joined from the TDP. This conflict is not new; it began the moment Revanth Reddy—a former TDP leader—assumed the role of PCC President. However, this battle for dominance has become increasingly public since the formation of the Congress government. The primary grievance among senior Congress leaders is the perception that key positions in both the government and the party are being awarded to individuals with a TDP background. Recently, senior "original" Congress leaders like V. Hanumantha Rao and Jetti Kusuma Kumar expressed strong dissatisfaction over the allocation of a Rajya Sabha seat to Vem Narendar Reddy, a close associate of the Chief Minister. It is noteworthy that Vem Narendar Reddy, like Revanth Reddy, had also migrated from the TDP to the Congress. The ongoing infighting within the Congress party in the Wanaparthy region of the erstwhile Mahabubnagar district serves as another clear example of this "old vs. new" conflict. Dr. G. Chinna Reddy, a veteran "pure Congress" leader who has remained loyal to the party for 48 years, has leveled serious allegations against the incumbent MLA, Tudi Megha Reddy, claiming that the latter joined from another party and "bought" the ticket for crores of rupees. Munugode MLA Komatireddy Rajagopal Reddy also highlighted this issue of defections in recent sensational remarks; he expressed anguish that long-time party loyalists are not receiving fair treatment while the dominance of outsiders is on the rise. He warned that the same mistake KCR made by encouraging defections is now being repeated within the Congress party. A few months ago, as part of a local strategy, CM Revanth Reddy called upon grassroots-level TDP workers and cadres to support the Congress. "Pure Congress" leaders at Gandhi Bhavan expressed strong objections to this, openly criticizing the move by stating that the Congress did not need the support of TDP cadres—who had already lost their political relevance in Telangana—and arguing that such a move would demoralize the party's own cadre. The conflict between the "pure Congress" faction and the "Yellow Batch" (a reference to the TDP's yellow-colored flag) is currently clearly visible within the Telangana Congress. The primary contention of original Congress leaders is that Revanth Reddy is prioritizing his former TDP associates and leaders who have defected to the party in order to consolidate his own position. This friction between the two factions is likely to intensify further in the coming days regarding the allocation of nominated posts and tickets for local body elections. TPCC President Mahesh Kumar Goud is concerned that if this dispute persists, it will cause significant damage at the grassroots level during ticket allocation for the upcoming local body elections (Sarpanch, MPTC, and ZPTC). Coordinating between veteran and new leaders has currently become a major task for the high command.

**Controversies Denting Congress's Standing**

Political analysts observe that despite the implementation of welfare and development initiatives like 'Indiramma Houses' and the 'Mahalakshmi Scheme' in the state, internal party rifts and administrative controversies are somewhat undermining the Congress party's standing. Conflicts between "core Congress members" and "migrant leaders" (often referred to as the 'Yellow Batch'), along with sensational remarks by Rajagopal Reddy and factional feuds involving Konda Surekha and the Vanaparthi group, are significantly eroding the party's public image. Allegations of corruption leveled against the government by its own leaders have provided a potent weapon for the opposition. The party has also been put on the defensive as its own members question the legality of the HYDRA demolitions in Hyderabad. While the influx of MLAs and senior leaders from the opposition BRS has bolstered the Congress cadre at the grassroots level, it has also fueled internal infighting. Meanwhile, while surveys like C-PAC—perceived as favorable to the opposition—predict a BRS resurgence, recent surveys by impartial organizations like Jan Lok Poll (June 2026) project that if elections were held immediately, Congress would emerge as the single largest party with 44–49 seats, followed by the BJP with 35–40 seats. The Congress party has not entirely lost its ground-level strength. The victory in the municipal elections stands as proof of this. However, if the government fails to pacify its own dissatisfied leaders and address common people's issues—such as those related to '22A' lands—expeditiously, the opposition parties could well gain further momentum in the days ahead.




22nd ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

శుక్రవారం 21-08-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 133 రూ॥ 6.00







•20 మంది మిల్లర్ల జాబితా ఈడీకి.. 9మందిపై పీడీ యాక్ట్ దిశగా అడుగులు

## ధాన్యం బకాయిల ఎగవేతకు చెక్!

### రైస్ మిల్లర్లపై చర్యలకు రంగం సిద్ధం

హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ప్రభుత్వ ధాన్యం బకాయిలను భారీగా ఎగవేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న రైస్ మిల్లర్లపై సివిల్ సప్లయ్ శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ప్రభుత్వానికి భారీ మొత్తంలో బకాయిపడిన 20 మంది రైస్ మిల్లర్ల జాబితాను సివిల్ సప్లయ్ శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి అందజేసినట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధాన్యం బకాయిలను మిల్లర్లు ఉద్దేశపూర్వకంగా నిలిపివేసినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. అంతేకాకుండా, ధాన్యం లావాదేవీల్లో అక్రమ మార్గాల్లో నిధులు సమీకరించడం, హవాలా రూపంలో డబ్బులు సంపాదించడం వంటి ఆరోపణలు కూడా మిల్లర్లపై ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఆయా మిల్లర్ల ఆస్తులు, బ్యాంకు లావాదేవీలు, ఆర్థిక వ్యవహారాలు, ధాన్యం కొనుగోళ్లు, మిల్లింగ్‌కు సంబంధించిన రికార్డులపై సమగ్రంగా దర్యాప్తు చేయాలని ఈడీకి ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ప్రభుత్వ ధాన్యం బకాయిలను చెల్లించకుండా తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్న మిల్లర్లపై కఠిన చర్యలకు పోలీస్ శాఖ కూడా సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మొత్తం 9 మంది రైస్ మిల్లర్లపై పీడీ యాక్ట్ ప్రయోగించే దిశగా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల విషయంలో పలుమార్లు నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడం, బకాయిలను భారీగా పెండింగ్‌లో ఉంచడం, ఆర్థిక అక్రమాలకు పాల్పడినట్లు అనుమానాలు ఉండటంతో ఈ చర్యలకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

## వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది కీలకం



- ఆర్థిక శక్తిగా ఎదగాల్సిన అవసరం ఉంది
- దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం ముఖ్యం
- సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో సీఎం చంద్రబాబు



చెన్నై, నేటిధాత్రి:
వికసిత్ భారత్ నిర్మాణంలో దక్షిణాది ప్రాంతం కీలక ఆర్థిక శక్తిగా ఎదగాలని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. కేంద్ర, రాష్ట్రాల మధ్య విశ్వాసం, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారం జరగాలని ఏపీ సీఎం సూచించారు. గురువారం తమిళనాడులోని మహాబలిపురంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అధ్యక్షతన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ సహా దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి గురించి ప్రస్తావించారు. దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారమే లక్ష్యమని తెలిపారు. దేశ జీడీపీలో దక్షిణాది రాష్ట్రాల వాటా సుమారు 31 శాతం ఉందని ఆయన గుర్తు చేశారు. 2047 నాటికి దక్షిణాది ఆర్థిక వ్యవస్థ 10 ట్రిలియన్ డాలర్లకు చేరే అవకాశం ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు.
విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థలు.. 12 ఏళ్లుగా ఇంకా విభజనకు నోచుకోలేదన్నారు. విభజన సమస్యల పరిష్కారానికి వేగంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులు కేంద్ర సహకారంతో సాకారం అవుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానించేలా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఆయన ప్రతిపాదించారు. కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ నడపాలని పేర్కొన్నారు. రాజధాని అమరావతి, బెంగళూరు, చెన్నై నగరాలను అనుసంధానం చేసేలా ఈ రవాణా వ్యవస్థ ఉండాలని స్పష్టం చేశారు.
అలాగే దక్షిణాది రాష్ట్రాల్లో ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్, డ్రై పోర్టులు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను సీఎం చంద్రబాబు వివరించారు. దక్షిణాది విద్యుత్ గ్రిడ్‌ను జాతీయ గ్రిడ్‌తో అనుసంధానించాలని చెప్పారు. దక్షిణాది రాష్ట్రాల యూనివర్సిటీలు, స్కిల్లింగ్ సంస్థలతో ఉమ్మడి కన్సార్టియం ఏర్పాటు చేయాలని తెలిపారు. విపత్తుల సమయంలో రాష్ట్రాలు పరస్పరం సహకరించుకునేలా మ్యుచువల్ ఎయిడ్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రతిపాదించారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఉమ్మడి ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోరారు.
రాజధాని అమరావతికి చట్టబద్ధ రాజధాని హోదా సాధించామని ఈ సందర్భంగా ఏపీ సీఎం గుర్తు చేశారు. వనరుల లోటు, సెక్షన్ 56లోని అంశాలను పరిష్కరించాలని కేంద్రాన్ని ఆయన కోరారు. దుగ్గరాజుపట్నం పోర్టు, రిఫైనరీ ప్రతిపాదనలకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వాలని కేంద్రానికి స్పష్టం చేశారు. అలాగే కడప జేఎస్‌డబ్ల్యూ రైల్వే లింక్‌కు కూడా కేంద్ర అనుమతులు మంజూరు చేయాలన్నారు. గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీలకు పైగా నీటిని మళ్లించే ప్రతిపాదన ఉందన్నారు. గోదావరి-కావేరి అనుసంధానంతో తమిళనాడు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారమని ఆయన అభిప్రాయపడ్డారు. ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు కలిసి నదీ జలాలపై సమన్వయంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గంగా-కావేరి నదుల అనుసంధానానికి దీర్ఘకాలిక జాతీయ ప్రణాళిక ఆవశ్యకతను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు వివరించారు. నదుల అనుసంధానంపై కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు ఇవ్వాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు కోరారు.
సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగాన్ని దక్షిణాది రాష్ట్రాల సీఎంలు కొనియాడారు. దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధి గురించి ఎంతో విజన్‌తో సీఎం చంద్రబాబు మాట్లాడారని ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు ముఖ్యమంత్రులు పేర్కొన్నారు. సీనియర్ నాయకుడిగా విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారంటూ సీఎం చంద్రబాబును కర్ణాటక సీఎం డీకే శివకుమార్ ప్రశంసించారు.

## రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువు

- ప్రతిరోజూ ఎక్కడో ఓచోట నేరాలు
- బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు



హైదరాబాద్, నేటిధాత్రి:
రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని బీఆర్ఎస్ మహిళా నాయకురాళ్లు ధ్వజమెత్తారు. ఎక్కడ చూసినా ఏదో ఒకచోట ప్రతిరోజూ నేరాలు జరుగుతున్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శాంతిభద్రతలను గాలికొదిలేశారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత దుయ్యబట్టారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ తుల ఉమతో కలిసి మాట్లాడారు. ఒక్క ఇంట్లోనే ఆరుగురు మహిళలు హత్యకు గురైన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని వారు పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న పరిస్థితులు మళ్లీ వచ్చాయని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామాల్లో డ్రగ్స్, గంజాయి, మద్యం వల్ల యువత బలైపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో చదువు చెప్పే టీచర్‌కు విద్యార్థుల నుంచి రక్షణ లేకుండా పోయిందని అన్నారు. కరీంనగర్‌లో పట్టపగలు జ్యువెల్లరీ షాప్‌లో దొంగతనం, కేంద్ర మంత్రి కుమారుడు యువతిపై అసభ్య ప్రవర్తన, విచ్చలవిడిగా డ్రగ్స్ విక్రయాలు తదితర ఘటనలు ప్రజలను కలవరపాటుకు గురిచేస్తున్నాయని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కేసీఆర్ షీ టీమ్స్ ఏర్పాటు చేసి మహిళలకు భద్రత కల్పించారని గుర్తు చేశారు.
సీఎం రేవంత్ రెడ్డికి వ్యాపారాలపై ఉన్న ప్రేమ ప్రజలపై లేదని వెల్లడించారు. డ్రగ్స్ అరికట్టడంలో ఈగల్ ఫోర్స్ పని చేస్తుందా? ఈగలు కొడుతుందా అనే అనుమానం వస్తోందని విమర్శించారు. కొండమల్లెపల్లిలో ప్రిన్సిపాల్ రూపా రెడ్డి హత్య వెనుక డ్రగ్స్ మాఫియా హస్తంపై విచారణ చేయాలని, ఈ హత్య వెనుక ఏమైనా కుట్ర ఉందా అనే కోణంలో విచారణ చేయాలని డిమాండ్ చేశారు.

## లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికారు!

రూ.20 వేలకు జీపీవో.. రూ.30 వేలకు ఎస్సై

ఏసీబీకి చిక్కిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు







హైదరాబాద్, నేటిధాత్రి:
అవినీతి నిరోధక శాఖకు ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కరీంనగర్ జిల్లా శంకరంపేట మండలం మోలంగూర్ గ్రామ పాలన అధికారి కాంపేటి శ్రీనివాస్..
భూమి సర్వే నివేదిక ఆధారంగా రిజిస్ట్రేషన్, పట్టాదారు పాస్‌బుక్ జారీ చేసేందుకు రూ.20 వేల లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.
మరో ఘటనలో కామారెడ్డి జిల్లా రాజంపేట ఎస్సై దువ్వాల ఆంజనేయులు రూ.30 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. కుమారుడికి స్టేషన్ బెయిల్ మంజూరు చేసి, తక్కువ శిక్ష పడే సెక్షన్లు విధించేందుకు లంచం డిమాండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచారు.
అవినీతిపై ఫిర్యాదులకు ఏసీబీ టోల్‌ఫ్రీ 1064ను సంప్రదించాలి

## ఎర్రబెల్లి కాలువ బాటతో ఉద్రిక్తత!

అడ్డుకున్న పోలీసులు.. దేవరుప్పుల స్టేషన్‌కు తరలింపు



జనగామ, నేటిధాత్రి:
సాగునీరు విడుదల చేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చేపట్టిన కాలువ బాట కార్యక్రమాన్ని పోలీసులు సింగరాజుపల్లి వద్ద అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. దేవరుప్పుల, కొడకండ్ల మండలాలకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసనలో ఎర్రబెల్లిని పోలీసులు అరెస్ట్ చేసి దేవరుప్పుల పోలీస్ స్టేషన్‌కు తరలించారు.
పోలీసుల తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నాకు దిగడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తోపులాటలో ఎర్రబెల్లి నుదుటికి స్వల్ప గాయం కావడంతో పోలీసులు ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించారు. ఎర్రబెల్లిని భేషరతుగా విడుదల చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

## నేటి నుంచి జిల్లాల వారీగా రెవెన్యూ సమీక్షలు

- క్షేత్రస్థాయిలోనే భూ సమస్యలకు పరిష్కారం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కార్యాచరణ

హైదరాబాద్, నేటిధాత్రి:
ప్రజలకు రెవెన్యూ సేవలను మరింత చేరువ చేసి, భూ సంబంధిత సమస్యలను క్షేత్రస్థాయిలోనే పరిష్కరించడమే లక్ష్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహించనున్నారు. శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే సమీక్షల్లో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లు, ఇతర అధికారులు పాల్గొంటారు.
స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకోనున్నారు. రెవెన్యూ అంశాలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహ నిర్మాణాల పురోగతి, లబ్ధిదారుల ఎంపిక, స్థల సమస్యలపై కూడా సమీక్షించనున్నారు. శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్షను జగిత్యాల కేంద్రంగా, శనివారం



ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమీక్షను జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు.

## సుస్మిత వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతం


- నన్ను బాధ్యురాలిని చేయడం సహజ న్యాయానికి విరుద్ధం
- నోటీసు ఉపసంహరించుకోవాలి: మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్, నేటిధాత్రి:
తన కుమార్తె సుస్మితా పటేల్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా ఆమె వ్యక్తిగతమని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. గురువారం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి లేఖ రాసిన ఆమె.. సుస్మిత వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిగా చేయడం సహజ న్యాయ స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, క్రమశిక్షణ నియమావళిపై తనకు సంపూర్ణ గౌరవం ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలు, వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ వ్యవహారంలో తన ప్రమేయం లేదని గుర్తించాలని కోరారు. తనకు జారీ చేసిన నోటీసును ఉపసంహరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.
ఇటీవల గీసుకొండలో జరిగిన తన జన్మదిన వేడుకల్లో సుస్మితా పటేల్ పాల్గొని.. రానున్న ఎన్నికల్లో పరకాల నుంచి తాను పోటీ చేస్తానని, పార్టీ టికెట్ ఇవ్వకపోయినా స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగుతానని ప్రకటించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఆమె చేసిన వ్యాఖ్యలు వైరల్ కావడంతో కాంగ్రెస్ అధిష్ఠానం స్పందించింది. పార్టీ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ నివేదిక కోరగా, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మల్లు రవి మంత్రి కొండా సురేఖను వివరణ కోరారు. ఈ నేపథ్యంలో ఆమె కమిటీకి లేఖ రాశారు.

## తెలంగాణలో దోపిడీ పాలన!

- 22ఏ భూములపై సీబీఐ విచారణ జరపాలి
- మంత్రి పొంగులేటి రాజీనామా చేయాలి: బీజేపీ ఎంపీ లక్ష్మణ్




న్యూఢిల్లీ, నేటిధాత్రి:
తెలంగాణలో ప్రజాపాలన లేదని, దోపిడీ పాలన సాగుతోందని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. భూములను నిషేధిత జాబితాలో చేర్చిన వ్యవహారానికి బాధ్యత వహిస్తూ రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.
ప్రజల భూములను నిషేధిత జాబితాలో చేర్చి భూదందాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 22ఏ జాబితాను బహిర్గతం చేయాలని, వ్యవహారంపై సీబీఐ విచారణకు ఆదేశించాలని కోరారు. అధికారులను కాకుండా ఆదేశాలు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.

## ధరల పెరుగుదలను కంట్రోల్ చేసేదెవరు?

బియ్యం కిలో రూ.80.. సామాన్యుడిపై ధరల దాడి

నిత్యావసరాలపై పట్టింపు లేని పాలకులు..

రాజకీయ ఎజెండాల్లో పార్టీలు




డెస్క్, నేటిధాత్రి:
దేశంలో నిత్యావసర ధరలు విపరీతంగా పెరుగుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల కట్టడిపై దృష్టి సారించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ఫైన్ రైస్ ధర కిలో రూ.80కు చేరగా.. మరింత పెరిగే అవకాశం ఉందన్న అంచనాలు సామాన్యులను కలవరపెడుతున్నాయి. పప్పులు, నూనెలు, కూరగాయలు, మందుల ధరలు సైతం పెరుగుతున్నాయి.
ఒకవైపు ప్రజలు ధరల భారంతో సతమతమవుతుంటే.. మరోవైపు రాజకీయ పార్టీలు తమ సొంత ఎజెండాలతో బిజీగా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ధరల పెరుగుదలపై సమగ్ర సమీక్ష, మార్కెట్ నియంత్రణ చర్యలు కనిపించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.
నిత్యావసరాల ధరలు పెరగడంతో నెలవారీ కుటుంబ బడ్జెట్ తారుమారవుతోంది. ముఖ్యంగా మధ్యతరగతి, పేద కుటుంబాలపై ధరల భారం తీవ్రంగా పడుతోంది. ఆదాయం పెరగకపోయినా ఖర్చులు మాత్రం రోజురోజుకూ పెరుగుతున్నాయి. వంట నూనెలు, పప్పులు, బియ్యం ధరల పెరుగుదల నేరుగా వంటింటిపై ప్రభావం చూపుతోంది. కూరగాయల ధరలు కూడా సామాన్యులకు అందనంత స్థాయికి చేరుతున్నాయి.
మార్కెట్‌లో ధరల నియంత్రణకు ప్రభుత్వ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఉంది. అక్రమ నిల్వలు, కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. సరఫరా వ్యవస్థలో లోపాలను గుర్తించి సరిదిద్దాలి. రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూనే వినియోగదారులపై అదనపు భారం పడకుండా సమతుల్యత సాధించాలి. కిలో బియ్యం రూ.80కు చేరిన వేళ.. ధరల దాడిని అరికట్టే బాధ్యత ఎవరిది? ప్రభుత్వాలు ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా సామాన్యుడి సమస్యపై దృష్టి సారించి, నిత్యావసర ధరలను అదుపులోకి తెచ్చేందుకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

# బెటర్ సిటీస్ క్యాంపెయిన్‌లో బెటర్ పరకాల పోస్టర్ లాంచ్



**పరకాల, నేటిధాత్రి:** జాతీయ యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు బెటర్ సిటీస్ క్యాంపెయిన్‌లో భాగంగా బెటర్ పరకాల కార్యక్రమ పోస్టర్స్‌ను పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్స్‌లో యువజన కాంగ్రెస్ పివిఎన్‌బి మార్క అభినయ్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్క అభినయ్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలోని పారిశుధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి,వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే బెటర్ పరకాల కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అలాగే పట్టణంలోని అన్ని డివిజన్లలో నెలకొన్న సమస్యలను గుర్తించి,వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని చెప్పారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు,పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంతో పాటు పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.గత నెల రోజులుగా మన పరకాల మన బాధ్యత కార్యక్రమాన్ని మున్సిపాలిటీ పరిధిలోని అన్ని డివిజన్లలో నిర్వహించి,ప్రజలను నేరుగా కలిసి స్థానిక సమస్యలను గుర్తించినట్లు తెలిపారు.ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చర్యలు చేపట్టేలా కృషి చేస్తున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో నాయకులు అభిలాష్,సాయి కిరణ్ రెడ్డి,హర్ష వర్ధన్,మహేష్,సిద్ధు,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు.



**నల్లబెల్లి, నేటిధాత్రి:** దివంగత నేత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు పార్టీ శ్రేణులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చరణ్ సింగ్ మాట్లాడుతూ భారతదేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు ఎన్నటికీ దేశ ప్రజలు మర్చిపోలేరని. దేశ సమగ్రత కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఆ మహానుభావుడి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలు ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, బ్లాక్ కాంగ్రెస్ యువజన ప్రెసిడెంట్ తిరుపతితావు, ప్రధాన కార్యదర్శి మోహన్, పిఏసిఎస్ డైరెక్టర్లు చార్ల శివారెడ్డి, బత్తిని మల్లయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి రవీందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు కుసుంబా రఘుపతి, సోషల్ మీడియా ఇన్చార్జి సురేష్, ఉప సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు సర్వేశం, నాయకులు జంగిల్ మోహన్, బోయిని రాజు, కుమారస్వామి, వైనాల వీరస్వామి, రాజు, వద్దూరి రమేష్, వైనాల పవన్, మాసంపల్లి ప్రభాకర్, శ్రీధర్, విక్రమ్, కర్ణాకర్, రాజిరెడ్డి, మొగిలి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో యువ సమ్మేళనం.



**చిట్యాల, నేటిధాత్రి:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ 100 సంవత్సరాల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా చిట్యాల ఖండం ఆధ్వర్యంలో "దేశం కోసం యువత" అనే అంశంపై యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యువ సమ్మేళనానికి చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి మండలాలకు చెందిన వివిధ గ్రామాల నుండి 15 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువకులు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చిట్యాల మండలం జూకల్ గ్రామంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిన్నా సత్యనారాయణ రెడ్డి ఆర్ఎస్ఎస్ తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్‌మెంట్ కన్వీనర్, పాల్గొని "దేశ అభివృద్ధిలో యువత పాత్ర" అనే అంశంపై యువకుల ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, యువత తమ శక్తి, సామర్థ్యం, ప్రతిభను దేశ నిర్మాణానికి వినియోగించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యత వంటి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఇంటర్ మరియు డిగ్రీ విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా సమాజ అభివృద్ధిలో కూడా భాగస్వాములు కావాలని, గ్రామీణాభివృద్ధి, విద్య, వ్యవసాయం, ఉపాధి, సాంకేతికత తదితర రంగాల్లో యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. నేటి యువతే రేపటి భారతదేశానికి బలం" అనే సందేశంతో, ప్రతి యువకుడు తన వ్యక్తిగత అభివృద్ధితో పాటు సమాజం పరిరియు దేశ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ యువ సమ్మేళనం ద్వారా చిట్యాల ఖండ పరిధిలోని వివిధ గ్రామాల యువత ఒకే వేదికపై కలుసుకుని, దేశ నిర్మాణంలో తమ బాధ్యతను తెలుసుకునే అవకాశం లభించింది. యువతలో దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలు మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడమేనన్నారు.

# సుస్మిత వ్యాఖ్యలపై కాంగ్రెస్ మహిళా నేతల ఆగ్రహం

▶▶ సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు సహించం...



**పరకాల, నేటిధాత్రి:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై కొండా సుస్మిత పటేల్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు తీవ్రంగా ఖండించారు.గురువారం పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.గీసుకొండ మండల మాజీ ఎంపీపీ భీమగాని సౌజన్య మాట్లాడుతూ రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమేనని,అయితే వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం సముచితం కాదన్నారు.పరకాలలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్న సభకు ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారని,నియోజకవర్గ అభివృద్ధి కోసం రేవూరి ప్రకాశ్‌రెడ్డి మరోసారి గెలిపించాలని సీఎం కోరడాన్ని సుస్మిత పటేల్ విమర్శించడం అర్థరహితమన్నారు.పార్టీ అధిష్ఠానం రేవూరి ప్రకాశ్‌రెడ్డికి అవకాశం కల్పిస్తే కాంగ్రెస్ శ్రేణులంతా ఆయన విజయానికి కృషి చేస్తారని స్పష్టం చేశారు.మాజీ జెడ్పీటీసీ పాడి కల్పనాదేవి మాట్లాడుతూ రాజకీయ నాయకులు ప్రజా సమస్యలపై పోరాటం ద్వారా ప్రజల అభిమానం పొందాలి అని అన్నారు.రాజకీయాల్లో హుందాతనం,సంస్కారం పాటించాలని సూచించారు.ప్రజల సమస్యలు,ప్రాంత అభివృద్ధిపై అవగాహన లేకుండా వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.అనంతరం నాగారం మాజీ సర్పంచ్ కట్కూరి ప్రసంతి మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గుర్తించాలని పేర్కొన్నారు.గతంలో చేసిన వ్యాఖ్యలను క్షమించినప్పటికీ,మరోసారి అదే విధంగా మాట్లాడటం సరికాదన్నారు.సుస్మిత పటేల్‌కు కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం లేదని తెలిపారు.సీఎం రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని కాంగ్రెస్ పార్టీకి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లు డిమాండ్ చేశారు.ఇకపై రాజకీయాల్లో హుందాతనంతో వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య,కౌన్సిలర్లు పోరండ్ల మౌనిక,బొచ్చు సుభద్ర,మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ,డెయిరీ ఫాం ప్రెసిడెంట్ కచ్చకాయల అరుణ,వైస్ ప్రెసిడెంట్ మోరె కవిత,మహిళా కాంగ్రెస్ నాయకులు లక్ష్మీ రావు,లక్కం వసంత,దాసరి పద్మ,కవిత,ఎండి రహేమా,అడప రమ తదితరులు పాల్గొన్నారు.

# మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి.



**తంగళ్ళపల్లి, నేటిధాత్రి:** తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా. మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలతో నివాళులర్పిస్తూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ. ఆయన ప్రధానిగా ఉన్న సమయంలో భారతదేశానికి టెక్నాలజీ తీసుకువచ్చి అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి సంస్కరణలు తీసుకువచ్చి భారతదేశాన్ని ప్రపంచ పటంలో నిలిపిన మహానుభావుడని అలాగే యువత 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించాలని ఉద్దేశంతో ఓటు హక్కు కల్పించిన యువతను ప్రోత్సహించిన మహనీయుడని. రాజీవ్ గాంధీ ఆశయాలతో ముందుకు వెళ్తున్నామని. రాజీవ్ గాంధీ యువతకు స్ఫూర్తి అని ఈరోజు దేశానికి సాంకేతిక పరిజ్ఞానం తీసుకువచ్చినారు అని అది మాజీ ప్రధానికి రాజీవ్ గాంధీ స్ఫూర్తి అని రాజ్యాంగంలో 73 .74వ. సవరణ చేసి పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేశారని. అలాగే రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పరిపాలనలో భాగంగా ప్రజా పరిపాలన కొనసాగిస్తున్నారని సందర్భంగా తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో. తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగాల రాజు. సర్ కోఆర్డినేటర్ జలగం ప్రవీణ్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నరసింహం గౌడ్. సర్పంచ్ గాధగోని సాగర్. నాయకులు లింగాల భూపతి. సుద్దాల శ్రీనివాస్. రాజేశ్వరరావు. సుద్దాల కర్ణాకర్. బండి పరశురాములు. పయ్యావుల శ్రీనివాస్. గడ్డం మధుకర్. తిరుపతి యాదవ్. లింగారెడ్డి. గణేష్. భరత్ గౌడ్. అభి గౌడ్. ప్రసాద్. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# శ్రావణ శుక్రవారం లక్ష్మీ పూజతో సిరిసంపదలు




**మంచిర్యాల, నేటిధాత్రి:** శ్రావణమాసంలో శుక్రవారం రోజున లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీ వస్తున్న హిందువుల ఆచారం. శ్రావణమాసం అంటే ఆధ్యాత్మికతకు,పూజలకు,వ్రతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న మాసంగా హిందూ సంప్రదాయంలో భావిస్తారు. ముఖ్యంగా శ్రావణ శుక్రవారాల్లో లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కుటుంబంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం,సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. మహిళలు తెల్లవారుజామునే ఇళ్లను శుభ్రం చేసి,గడపకు ముగ్గులు వేసి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. లక్ష్మీ పూజ విధానం ముందుగా ఇంటిని శుభ్రం చేసుకుని పూజా స్థలాన్ని సిద్ధం చేసుకోవాలి. పూజా మందిరంలో లక్ష్మీదేవి చిత్రపటం లేదా విగ్రహాన్ని ఏర్పాటు చేసి, పసుపు, కుంకుమ, పూలతో అలంకరించాలి. అనంతరం కలశాన్ని ఏర్పాటు చేసి దానిపై కొబ్బరికాయ, మామిడి ఆకులు ఉంచి పూజకు సిద్ధం చేసుకోవాలి. లక్ష్మీదేవికి పసుపు, కుంకుమ, అక్షతలు, పూలు సమర్పించి దీపం వెలిగించాలి. అనంతరం గణపతిని ప్రార్థించి, లక్ష్మీదేవికి ధూపం, దీపం, నైవేద్యం సమర్పించాలి. పండ్లు, పాయసం, పులిహోర లేదా తమకు వీలైన ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టుకోవచ్చు. లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ స్తోత్రం లేదా కనకధారా స్తోత్రం పారాయణం చేయడం సంప్రదాయంగా భావిస్తారు. పూజ అనంతరం లక్ష్మీదేవికి హారతి ఇచ్చి కుటుంబ సభ్యులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాలి. కొందరు మహిళలు శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక వ్రతం ఆచరించి, ముత్తైదువులను ఇంటికి ఆహ్వానించి పసుపు, కుంకుమ, తాంబూలం అందజేస్తారు.

▶▶ **భక్తిశ్రద్ధలే ప్రధానమంటున్న పెద్దలు....** లక్ష్మీ పూజలో ఆడంబరాల కంటే పరిశుభ్రత,భక్తిశ్రద్ధలు,మంచి మనసుతో పూజ చేయడమే ముఖ్యమని పెద్దలు చెబుతున్నారు.శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు తమ కుటుంబాల శ్రేయస్సు,ఆరోగ్యం, సుఖసంతోషాలు,సిరిసంపదలు కలగాలని లక్ష్మీదేవిని ప్రార్థిస్తారు.

# రాజీవ్ గాంధీ సేవలు దేశానికి చిరస్మరణీయం



▶▶ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు విజయ్ నాయుడు...

▶▶ ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి...



**చర్ల, నేటిధాత్రి:** మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుతో పాటు కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను ఆయన ఆశయాలను నాయకులు స్మరించుకున్నారు ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ కృషి రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా దేశాన్ని ఆధునిక సాంకేతికత వైపు తీసుకెళ్లేందుకు అనేక కీలక నిర్ణయాలు తీసుకున్నారని నాయకులు పేర్కొన్నారు యువతకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ విద్య సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషి దేశ పురోగతికి ఎంతో దోహదపడిందన్నారు కంప్యూటర్ టెలికమ్యూనికేషన్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలకు ప్రోత్సాహం అందించడం ద్వారా భారతదేశాన్ని భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు రాజీవ్ గాంధీ కృషి చేశారని తెలిపారు పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు యువతకు రాజకీయాల్లో అవకాశాలు కల్పించేందుకు ఆయన చేసిన ప్రయత్నాలు ఆయన దూరదృష్టికి నిదర్శనమన్నారు రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి దేశ సమగ్ర అభివృద్ధి ప్రజాస్వామ్య పరిరక్షణ యువత అభ్యున్నతి కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు విజయ్ నాయుడు అన్నారు రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు దేశ అభివృద్ధి కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలుస్తుందని నాయకులు తెలిపారు ఆయన చూపిన మార్గంలో నడుస్తూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు

# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

▶▶ మున్సిపల్ కమిషనర్‌కు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏకు శంకర్ మాదిగ వినతి.....



**పరకాల, నేటిధాత్రి:** పరకాల మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డులో పశువుల సంత ఎదురుగా మామిడి రమేష్ నూతనంగా చేపడుతున్న ఇంటి నిర్మాణం మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్నట్లు ఆరోపిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఏకు శంకర్ మాదిగ పరకాల మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.సదరు నిర్మాణానికి మున్సిపల్ అనుమతులు ఉన్నాయా, బిల్డింగ్ ప్లాన్‌కు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా,ఎన్ని అంతస్తులకు అనుమతి తీసుకున్నారు,నిబంధనల ప్రకారం వదలాల్సిన సెట్‌బ్యాక్‌లు పాటిస్తున్నారా అనే అంశాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆయన కోరారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం కొనసాగితే భవిష్యత్తులో పరిసర ప్రాంతాల ప్రజలకు గాలి,వెలుతురు,డ్రైనేజీ,రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు.అధికారులు వెంటనే ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించి, నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన ఉన్నట్లు తేలితే పనులను నిలిపివేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిర్మాణదారుడికి రాజకీయ పలుకుబడి లేదా ఇతర ప్రభావాలు ఉన్నప్పటికీ అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని ఏకు శంకర్ మాదిగ కోరారు. అక్రమ నిర్మాణం ఉన్నట్లు నిర్ధారణ అయితే తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ వ్యవహారంలో న్యాయం జరిగే వరకు ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటం కొనసాగిస్తామని ఏకు శంకర్ మాదిగ స్పష్టం చేశారు.

# మృతి చెందిన సింగరేణి కార్మికుడు గోపి కుటుంబాన్ని ఆదుకోవాలని

▶▶ మాజీ ఎమ్మెల్యే గండ్ర డిమాండ్....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని 1 ఇంక్లైన్ మైన్‌లో విధులు నిర్వహిస్తున్న కార్మికుడు గోపాల గోపి మైన్‌లో ఊపిరాడక మృతి చెందడంతో విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సింగరేణి ఏరియా ఆసుపత్రికి వెళ్లారు.ఆసుపత్రిలో గోపి కుటుంబ సభ్యులను,ఆసుపత్రి ముందు నిరసన తెలుపుతున్న కార్మికులను పరామర్శించి వారికి మద్దతు తెలిపారు. అనంతరం సింగరేణి అధికారులతో మాట్లాడి కార్మికుల సమస్యలను, వారి డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు.మైన్‌లో ప్రమాదం జరిగినా, ఇతర కారణాలతో కార్మికులకు ఏదైనా అనారోగ్య సమస్య లేదా ప్రమాదం ఎదురైనా వెంటనే ఆసుపత్రికి తరలించేందుకు ప్రత్యేక అంబులెన్స్, అందులో అవసరమైన ఫస్ట్ ఎయిడ్ పరికరాలు, ఒక డాక్టర్, ఇద్దరు టెక్నీషియన్లను అందుబాటులో ఉంచాలని సింగరేణి అధికారులను డిమాండ్ చేశారు.అలాగే మృతి చెందిన కార్మికుడు గోపి కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం అన్ని విధాలుగా ఆదుకోవాలని, కుటుంబంలోని ఒకరికి వారి విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగం కల్పించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి డిమాండ్ చేశారు.అనంతరం గోపి పార్థివ దేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# శ్రావణ శుక్రవారం.. లక్ష్మీ పూజతో సిరిసంపదలు



**జహీరాబాద్, నేటిధాత్రి:** శ్రావణమాసంలో శుక్రవారం రోజున లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజించడం ఆనవాయితీ వస్తున్న హిందువుల ఆచారం. శ్రావణమాసం అంటే ఆధ్యాత్మికతకు, పూజలకు, వ్రతాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉన్న మాసంగా హిందూ సంప్రదాయంలో భావిస్తారు. ముఖ్యంగా శ్రావణ శుక్రవారాల్లో లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే కుటుంబంలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. మహిళలు తెల్లవారుజామునే ఇళ్లను శుభ్రం చేసి,గడపకు ముగ్గులు వేసి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. లక్ష్మీ పూజ విధానం ముందుగా ఇంటిని శుభ్రం చేసుకుని పూజా స్థలాన్ని సిద్ధం చేసుకోవాలి. పూజా మందిరంలో లక్ష్మీదేవి చిత్రపటం లేదా విగ్రహాన్ని ఏర్పాటు చేసి, పసుపు, కుంకుమ, పూలతో అలంకరించాలి.అనంతరం కలశాన్ని ఏర్పాటు చేసి దానిపై కొబ్బరికాయ, మామిడి ఆకులు ఉంచి పూజకు సిద్ధం చేసుకోవాలి.లక్ష్మీదేవికి పసుపు, కుంకుమ, అక్షతలు,పూలు సమర్పించి దీపం వెలిగించాలి.అనంతరం గణపతిని ప్రార్థించి, లక్ష్మీదేవికి ధూపం, దీపం, నైవేద్యం సమర్పించాలి. పండ్లు,పాయసం,పులిహోర లేదా తమకు వీలైన ప్రసాదాన్ని నైవేద్యంగా పెట్టుకోవచ్చు.లక్ష్మీ అష్టోత్తరం, లక్ష్మీ స్తోత్రం లేదా కనకధారా స్తోత్రం పారాయణం చేయడం సంప్రదాయంగా భావిస్తారు.పూజ అనంతరం లక్ష్మీదేవికి హారతి ఇచ్చి కుటుంబ సభ్యులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాలి. కొందరు మహిళలు శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక వ్రతం ఆచరించి,ముత్తైదువులను ఇంటికి ఆహ్వానించి పసుపు, కుంకుమ, తాంబూలం అందజేస్తారు.

# గోపి మృతి సీపీఐ, ఏఐటీయూసీకి తీరని లోటు

▶▶ సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి కేటికే 1వ గనిలో పని చేస్తూ బుధవారం అర్ధరాత్రి 1:00 గంటల సమయంలో మైన్‌లో విధులు నిర్వహిస్తుండగా గోపాల గోపి గుండెపోటుతో మృతి చెందడం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు. ప్రవీణ్ కుమార్ అన్నారు.కామ్రేడ్ గోపాల గోపి మరణం సీపీఐ పార్టీకి, ఏఐటీయూసీకి, సింగరేణి కార్మిక లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. సిపిఐ శాఖ కార్యదర్శిగా, సింగరేణి ఏఐటీయూసీ నాయకులుగా అనేక కార్యక్రమాలు ముందుండి నడిపి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న వ్యక్తి అని అన్నారు.కార్మికుల హక్కుల కోసం, పార్టీ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.వారి పార్థివదేహానికి ఎర్రజెండా కప్పి, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి జోహార్లు తెలిపారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, సీపీఐ పార్టీ పక్షాన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో చనిపోయిన గోపాల గోపి కి సింగరేణి యాజమాన్యం కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాల్సిందిగా డిమాండ్ ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ బ్రాంచి, జిల్లా నాయకులు నూకల చంద్రమౌళి, ఎండి ఆసిఫ్ పాషా, తాళ్ల పోశం, నేరెళ్ల జోసెఫ్, హైమద్, జెండాల కొమురయ్య,బాబురావు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రూ.500 కోసం తండ్రి గొంతు కోసిన కుమారుడు..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్: కేవలం రూ.500 విషయంలో తలెత్తిన చిన్నపాటి తగవు ఓ కన్నతండ్రి ప్రాణాలను బలితీసుకుంది. డబ్బుల కోసం కన్నతండ్రినే కుమారుడు దారుణంగా హత్య చేసిన సంఘటన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణ పరిధిలోని అల్లిపూర్ గ్రామంలో తీవ్ర కలకలం రేపింది. జహీరాబాద్ టౌన్ ఎస్ఐ లవకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. అల్లిపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల శంకర్ (70), ఆయన కుమారుడు తుకారం (35)ల మధ్య బుధవారం రాత్రి రూ.500 విషయమై మాటామాటా పెరిగింది. ఈ క్రమంలో క్షణికావేశానికి లోనైన తుకారం ఇంట్లో ఉన్న కత్తితో తండ్రిపై విచక్షణారహితంగా దాడి చేసి గొంతు కోశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో శంకర్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందుకున్న జహీరాబాద్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అవసరమైన చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లవకుమార్ తెలిపారు.

# దేశవ్యాప్త న్యాయవాదుల నిరసనకు బార్ అసోసియేషన్ మద్దతు



**నర్సంపేట, నేటిధాత్రి:** ఆలిండియా లాయర్స్ యూనియన్ జాతీయ కమిటీ పిలుపు మేరకు ఈ నెల 21న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న న్యాయవాదుల నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నర్సంపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా బాధ్యులు కందికట్ల వీరేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిలువేరు కిరణ్‌కుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా న్యాయవాదులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి నర్సంపేట బార్ అసోసియేషన్ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

కందికట్ల వీరేష్ మాట్లాడుతూ ఆలిండియా బార్ కౌన్సిల్ చైర్మన్ మన్నన్ మిశ్రా న్యాయవాదులు, నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థుల పట్ల చేసిన వ్యాఖ్యలు సరికావని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో విద్యార్థులకు తమ నిరసనను తెలిపే హక్కు ఉందని, ఆ హక్కును హరించేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. బార్ కౌన్సిల్ చైర్మన్ పదవిలో కొనసాగుతున్న వ్యక్తి రాజ్యాంగ విలువలను,ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని పేర్కొన్నారు. మన్నన్ మిశ్రా తక్షణమే బార్ కౌన్సిల్ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.సీనియర్ న్యాయవాదులు టి. నరసింహారెడ్డి, ఎస్.కే. రహీముద్దీన్ మాట్లాడుతూ న్యాయవాద విద్యార్థుల పట్ల బార్ కౌన్సిల్ చైర్మన్ చేసిన వ్యాఖ్యలను తప్పుబట్టారు. నల్సార్ లా యూనివర్సిటీ విద్యార్థులు తమ నిరసనలో భాగంగా స్నాతకోత్సవంలో చీఫ్ జస్టిస్ ఆఫ్ ఇండియా చేతుల మీదుగా డిగ్రీ పట్టాలు స్వీకరించబోమని ప్రకటించిన నేపథ్యంలో, వారిపై రెండేళ్లపాటు బార్ కౌన్సిళ్లలో రిజిస్ట్రేషన్ చేయకూడదన్న వ్యాఖ్యలు సరికావన్నారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును ప్రతి ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.నర్సంపేట బార్ అసోసియేషన్ కోశాధికారి బొడ్డుపల్లి అజయ్, సహాయ కార్యదర్శి రఫీ, సీనియర్ న్యాయవాదులు దొంతి సాంబయ్య, ఏజీపీ బండి శివ, మహిళా న్యాయవాదులు టి. సునీత, టి. స్రవంతి, ప్రతిభ, మౌనిక, న్యాయవాదులు కొంగరి రాజు, పొనుగోటి అజయ్, కంసాని అశోక్, నాగుల రమేష్, సూరయ్య, పాలడుగుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని మేమే ఏర్పాటు చేస్తాం




**▸▸విగ్రహం తొలగింపుపై కాంగ్రెస్‌ను బద్నాం చేస్తే ఊరుకోం...**

**▸▸టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్...**

**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేటలో దివంగత మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగింపు విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదు. అవసరమైతే ఆయన కాంస్య విగ్రహాన్ని మేమే ఏర్పాటు చేస్తాం అని టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ స్పష్టం చేశారు.నర్సంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్ మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహం తొలగింపు అంశంపై కాంగ్రెస్ పార్టీని బద్నాం చేస్తే సహించేది లేదని అన్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని కాంగ్రెస్ పార్టీ సహకారంతో తామే ఏర్పాటు చేస్తామని తెలిపారు.ఓంకార్ మరణించిన సమయంలో పట్టించుకోని అనాటి ప్రభుత్వం.. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతిచెందినప్పుడు ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని రామానంద్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గత 30 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కేరాఫ్ అడ్రస్ లేని వారు కూడా ఎమ్మెల్యే దొంతి గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బతికుండగానే బీఆర్ఎస్ నాయకులు దిష్టిబొమ్మలు దహనం చేయడం, దహన సంస్కారాలు నిర్వహించడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గంలో అల్లర్లు సృష్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు శవ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. నర్సంపేటలో బీఆర్ఎస్ పార్టీకి నాయకత్వం, దిశానిర్దేశం లేకుండా పోయిందని విమర్శించారు.గత 15 రోజులుగా బీఆర్ఎస్ నాయకులు మరణాన్ని రాజకీయాలకు ఉపయోగించుకుంటున్నారని రామానంద్ ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా హడావుడిగా పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సహకారంతో పెద్ది సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.పెద్ది సుదర్శన్ రెడ్డికి రాజకీయంగా అవకాశం కల్పించి, జెడ్పీటీసీగా చేసిన ఘనత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిదేనని రామానంద్ పేర్కొన్నారు. చిల్లర రాజకీయాలు, వ్యక్తిగత విమర్శలకు దిగితే ఉద్యమకారులు తగిన విధంగా స్పందిస్తారని హెచ్చరించారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న విమర్శలను ఆయన తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ పార్టీతో లబ్ధి పొందిన తక్కళ్లపల్లి రవీందర్‌రావు.. పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిపై దొంగ నాటకాలతో కన్నీళ్లు పెడుతున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబి వంశీతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. మాధవరెడ్డి జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు.బీఆర్ఎస్ నాయకుల వ్యవహారాలపై తమకు పూర్తి సమాచారం ఉందని, అవసరమైతే వాటన్నింటినీ బయటపెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో నర్సంపేట మండల పార్టీ అధ్యక్షుడు కత్తి కిరణ్ గౌడ్, మాజీ ఎంపిటిసి నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చింతల సాంబార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ వేముల సాంబయ్య గౌడ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ,కౌన్సిలర్ బీరం భరత్ రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బైరి మురళీ, నర్సంపేట మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గజ్జి రాజు, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శులు చిప్ప నాగ, మోటం రవి, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



**కల్వకుర్తి, నేటిధాత్రి:** స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద గురువారం నాడు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుష్కరం రాహుల్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, జిల్లా అధికార ప్రతినిధి చీమ్లు శ్రీకాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్,బ్లాక్ అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కొల్గేజు రాజేష్ కుమార్, చిత్రం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షులు ఏయాఖాన్,నాయకులు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, వర్సల భాస్కర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,సోళ్ల,వెంకట్ రెడ్డి,జమ్ముల శ్రీకాంత్,సంతూ యాదవ్, శివ,శివ ప్రసాద్,కృష్ణ రెడ్డి, కుమార్, బంగారయ్య, భాస్కర్, దున్న భాస్కర్, కుర్మయ్య, పరకాలి వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



**నర్సంపేట, నేటిధాత్రి:** లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సంపేట గ్లోరీ అధ్యక్షుడు లయన్ మోతె ఇంద్రసేనారెడ్డి కుమార్తె, అల్లుడు కార్తిక్ శ్రావణి–గౌతమ్‌రెడ్డిల వివాహ వార్షికోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సంపేట గ్లోరీ ఆధ్వర్యంలో నర్సంపేట—4 అంగన్‌వాడీ కేంద్రంలోని పూర్వ ప్రాథమిక విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్సిళ్లు, పలకలు, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోతె ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రం నిర్వహించడం వల్ల ఐదేళ్లు పూర్తయిన వెంటనే పిల్లలను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడంతో పాటు అంగన్‌వాడీ, పాఠశాల సిబ్బంది సమన్వయంతో పనిచేయడం ఆనందంగా ఉందన్నారు. పిల్లల అభివృద్ధికి కృషి చేస్తున్న అంగన్‌వాడీ టీచర్ నల్ల భారతి సేవలను అభినందించారు. భవిష్యత్‌లోనూ అంగన్‌వాడీ కేంద్రానికి లయన్స్ క్లబ్ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కోశాధికారి నల్లా సుధాకర్‌రెడ్డి, లయన్ హైమావతి, పాఠశాల ఉపాధ్యాయుడు రవీందర్, అంగన్‌వాడీ టీచర్లు నల్ల భారతి, ఎం.డి. గౌసియా,ఆయా సునీత,విద్యార్థులు పాల్గొన్నారు.

## సారలమ్మ గుడికి రోడ్డు, విద్యుత్, నీటి సౌకర్యాలు కల్పించాలి

**▸▸సారలమ్మ ఆలయానికి మౌలిక వసతులు కల్పించాలి: జేఏసీ అధ్యక్షుడు గోగ్గల కృష్ణ....**

**▸▸గుడికి వెళ్లాలంటే అయోమయం.. తక్షణమే రోడ్డు వేయాలని డిమాండ్..**

**▸▸సారలమ్మ గుడికి రోడ్డు సౌకర్యం ఏదీ..? భక్తులకు తప్పని అవస్థలు...**

**▸▸20 ఏళ్లుగా ఇదే దుస్థితి.. సారలమ్మ గుడికి కనీస వసతులు కరువు..**

**▸▸రోడ్డు, నీరు, కరెంట్ లేక ఇబ్బందులు.. సారలమ్మ భక్తుల ఆవేదన..**



**కరకగూడెం, నేటిధాత్రి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం: మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో ఉన్నటువంటి సారలమ్మ గుడికి కనీస మౌలిక వసతులు లేక భక్తులు, రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జేఏసీ అధ్యక్షుడు గోగ్గల కృష్ణ అన్నారు. ప్రధాన రహదారి నుంచి సుమారు 200 మీటర్ల దూరంలో ఉన్న సారలమ్మ ఆలయానికి వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో భక్తులు గుడికి ఎలా చేరుకోవాలో అయోమయానికి గురవుతున్నారని తెలిపారు.సారలమ్మ ఆలయం కరకగూడెం మండలంలో భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోంది. వారానికి రెండు రోజులు ఆలయం తెరిచి ఉండగా, ఒక్కోసారి భక్తులు రద్దీగా ఉండడం వలన ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరిస్తూ మొక్కులు చెల్లించుకుంటున్నారు. అయితే ఆలయానికి సరైన రోడ్డు, విద్యుత్, తాగునీటి సౌకర్యాలు లేకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ భక్తుల ఆవేదన..

**▸▸గత కొన్ని ఏళ్లుగా సౌకర్యాలు లేకుండా ఆలయం ప్రాంగణం..**

ప్రశాంతమైన వాతావరణంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరమని గోగ్గల కృష్ణ పేర్కొన్నారు. గత 20 సంవత్సరాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు సమస్యను పట్టించుకోకపోవడం పట్ల భక్తులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ప్రధాన రహదారి నుంచి ఆలయం వరకు రహదారి సౌకర్యం ఉండేదని, ప్రస్తుతం ఆ మార్గం సరిగా లేకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఆలయం చుట్టుపక్కల వ్యవసాయ భూములు ఉండటంతో రైతులు కూడా రాకపోకల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోందని, భక్తులు నడిచి వెళ్లేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి ప్రధాన రహదారి నుంచి సారలమ్మ గుడి వరకు రహదారిని నిర్మించడంతో పాటు ఆలయానికి విద్యుత్, తాగునీటి సౌకర్యాలు కల్పించాలని జేఏసీ అధ్యక్షుడు గోగ్గల కృష్ణ కోరారు. ఆలయానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించడం ద్వారా వారి ఇబ్బందులను తొలగించాలని పూజారి పోలేపోయిన నరసయ్య కూడా కోరారు. అధికారులు ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి శాశ్వత పరిష్కారం చూపాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగిద్దాం



**నస్పూర్, నేటిధాత్రి:** భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను మంచిర్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,మంచిర్యాల జిల్లా మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖల ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సీసీసీ కార్నర్ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ఆధునిక సాంకేతిక రంగాల్లో రాజీవ్ గాంధీ చేసిన సేవలను స్మరించుకున్నారు.యువత,దేశ ప్రగతి కోసం ఆయన చూపిన మార్గం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,టీపీసీసీ సభ్యులు, నస్పూర్ పట్టణ ఇన్‌చార్జి నూకల రమేష్,కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ జయంతి వేడుక ఘనంగా నిర్వహణ

**▸▸టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్....**



**చర్ల, నేటిధాత్రి:** మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా చర్ల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపు దుర్గాప్రసాద్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్లపు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశంలో ఆధునిక సాంకేతికతకు యువతకు ప్రాధాన్యత కల్పిస్తూ భారతదేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. దేశ సమైక్యత అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి.





**కల్వకుర్తి, నేటిధాత్రి:** కల్వకుర్తి పట్టణంలో గురువారం నాడు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త,వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సెక్రటరీ, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ట్రస్ట్ చైర్మన్ జూలూరు రమేష్ బాబు జన్మదిన సందర్భంగా వాసవి క్లబ్ భవనంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం కల్వకుర్తి ఆర్యవైశ్యుల ద్వారా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ వారిని సన్మానించారు. అనంతరం వారు ప్రసంగిస్తూ ఒక యూనిట్ రక్తదానం ఒక ప్రాణానికి జీవనాధారం మన రక్తం మరొకరికి ప్రాణం ఇలాంటి శిబిరాల ద్వారా పదిమంది ప్రాణాలను కాపాడిన వారు అవుతారని రక్తదానం చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వాస శేఖర్, వాసవి క్లబ్ అధ్యక్షులు బాదం హరీష్, మహిళా ఆర్యవైశ్యసంఘం అధ్యక్షులు గోవిందు మౌనిక, నారాయణ రాజు, బాదం రాఘవేందర్, శంకర్, దాచేపల్లి మనోహర్, చిగుళ్లపల్లి శ్రీధర్, గుబ్బ ప్రభాకర్, వజ్ర లింగం,తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీకి నిదర్శనం కనకయ్యకు ఎస్సై శ్రీధర్ అభినందనలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** నిజాయితీకి వయసుతో సంబంధం లేదని 80 ఏళ్ల పురం శెట్టి కనకయ్య నిరూపించారు. రామకృష్ణాపూర్ శ్రీనివాస్ నగర్‌కు చెందిన కనకయ్యకు దొరికిన మొబైల్ ఫోన్‌ను సొంతం చేసుకోకుండా పోలీస్ స్టేషన్‌కు వెళ్లి అప్పగించారు.సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అయిన కనకయ్య ఈ వయసులోనూ తన నిజాయితీ, సామాజిక బాధ్యతను చాటుకున్నారు. దొరికిన వస్తువును దాని యజమానికి చేర్చేలా చేయడం గొప్ప మానవత్వానికి నిదర్శనమని పలువురు అభినందించారు.కనకయ్య చూపిన నిజాయితీ నేటి సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని రామకృష్ణాపూర్ ఎస్సై జె. శ్రీధర్ అభినందించారు. "దొరికినది మనది కాదు.. నిజమైన యజమానికి చేర్చడమే నిజమైన మానవత్వం" అని పేర్కొన్నారు.

## రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స.

**▸▸ఏరియా ఆసుపత్రి డివైసిఎంఓ డాక్టర్ మధు కుమార్....**

**▸▸సింగరేణి కార్మికుడి భార్య పొత్తికడుపులో నుంచి 2 కిలోల భారీ కణితి తొలగింపు....**



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స విజయవంతమైంది. సింగరేణి కార్మికుడి భార్య తీవ్ర పొత్తికడుపు నొప్పితో ఆసుపత్రిని ఆశ్రయించగా, వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో పొత్తికడుపులో భారీ కణితి ఉన్నట్లు గుర్తించారు. వైద్యుల బృందం శస్త్రచికిత్స నిర్వహించి సుమారు 2 కిలోల బరువున్న కణితిని విజయవంతంగా తొలగించింది.గైనకాలజిస్టులు డాక్టర్ హరిత, డాక్టర్ లలిత ఆధ్వర్యంలో, అనస్తీషియాలజిస్ట్ డాక్టర్ మధుకర్ పర్యవేక్షణలో శస్త్రచికిత్స నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు. తొలగించిన కణితిని వైద్య పరీక్షల నిమిత్తం పంపించినట్లు పేర్కొన్నారు. శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం పూర్తిగా మెరుగుపడిందని, డిశ్చార్జ్ చేస్తున్నామని తెలిపారు.

**▸▸వైద్యుల సమన్వయంతో శస్త్ర చికిత్స విజయవంతం..** ఏరియా ఆసుపత్రి డివైసీఎంఓ డాక్టర్ మధు కుమార్ ప్రత్యేక కృషితో పాటు వైద్యులు, వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో ఇటువంటి అరుదైన శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహిస్తున్నామని ఆసుపత్రి వర్గాలు తెలిపాయి. ఇటీవల ఆసుపత్రిలో పూర్తి తుంటి శస్త్రచికిత్సను కూడా విజయవంతంగా నిర్వహించామని, తాజాగా మరో అరుదైన శస్త్రచికిత్స విజయవంతం కావడం ఆసుపత్రి వైద్య సేవల సామర్థ్యానికి నిదర్శనమని డాక్టర్ మధు కుమార్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ మధు కుమార్ మాట్లాడుతూ.. సీఎంఓ కిరణ్ రాజ్ కుమార్, ఏరియా జీఎం రాధాకృష్ణలు ఏరియా ఆసుపత్రిపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని తెలిపారు. ఆసుపత్రిలో వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారని, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఏరియా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనారోగ్యానికి గురైన కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఏరియా ఆసుపత్రి వైద్యులపై నమ్మకంతో వస్తే మెరుగైన వైద్యం అందించి సురక్షితంగా ఇంటికి పంపేందుకు వైద్య బృందం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న వైద్య సేవలు, వైద్య సదుపాయాలను కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం.



**▸▸డిసిసి అధ్యక్షులు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్**

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** రామకృష్ణాపూర్ పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వోడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ దేశాన్ని ఆధునిక, సాంకేతిక శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేశారని, కంప్యూటర్, టెలికమ్యూనికేషన్ రంగాల అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని అన్నారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీ దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించిన దార్శనిక నాయకుడని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు దాముక శిరీష, పల్లె శ్రీదేవి, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, మాజీ చైర్ పర్సన్ జంగం కళ, మాజీ వైస్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పోలం సత్యనారాయణ, నాయకులు గోపు రాజం, దాముక రమేష్, వనం యాదగిరి, ఎర్రబెల్లి రాజేష్, కట్ల రమేష్, బొద్దుల ప్రేమ్ సాగర్, యువజన కాంగ్రెస్ నాయకులు ఆలేటి వెంకటేష్, బోనగిరి రవీందర్, రంజిత్ కుమార్, గోళ్ల మల్లేష్ మహిళా కాంగ్రెస్ నాయకులు దీప, పుష్ప, రాజేశ్వరి, లక్ష్మి కార్యకర్తలు తదితరులు పాల్గొని రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు.

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా రోగులకు పండ్లు పంపిణీ.



**చిట్యాల, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా లోని చిట్యాల మండలం కేంద్రంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డబ్బేటఅనిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది అనంతరం రాజీవ్ చిత్రపటానికి నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సీట్లు పంపిణీ చేశారు అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది,డబ్బెట అనిల్‌లి మాట్లాడుతూ ఆగస్టు 20 1944 సంవత్సరంలో ముంబైలో ఫిరోజ్ గాంధీ ఇందిరా గాంధీ దంపతులకు రాజీవ్ గాంధీ జన్మించాడు ఉన్నత చదువులు ముగించుకొని భారత దేశానికి వచ్చిన రాజీవ్ గాంధీ కమర్షియల్ పైలెట్ గా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో పనిచేసి31 అక్టోబర్ 1984న తల్లి ఇందిరాగాంధీ హత్య జరిగిన తరువాత భారత దేశ 6వ ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశానికి సేవా చేశాడు దేశంలోకంప్యూటరికరణ ,టెలికాం రంగానికి పెద్దపీట వేసి ఆధునిక సాంకేతికకు బాటలు వేశారు యువత రాజకీయాల్లోకి రావాలని 61వ రాజ్యాంగ సవరణ చేసి 21 నుండి 18 ఏళ్ల వయస్సు కుదింపు చేసిన వ్యక్తి రాజీవ్ గాంధీ అని అన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు గంగాధర్ రవీందర్,మండల యూత్ అధ్యక్షులు అనుకొండ కుమార్, కాంగ్రెస్ నాయకులు చిలుకల రాయకొమురు, బుర్ర లక్ష్మణ్, గుర్రపు తిరుపతి,కటుకూరి నరేందర్, నక్క భాస్కర్, డబ్బేట రవి, ఆరెపల్లి నరసింహ రాములు,ఏ కు కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# 5వ డివిజన్‌లో ఘనంగా బోనాల జాతర



**నర్సంపేట, నేటిధాత్రి:** నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 5వ డివిజన్‌లో కాంగ్రెస్ కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ ఆధ్వర్యంలో బుధవారం మహా బోనాల జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 20వ డివిజన్ కౌన్సిలర్ రామోజు రోజారాణి, 22వ డివిజన్ కౌన్సిలర్ బాణాల ప్రసన్న శ్రీను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.శ్రావణ మాసంలో అమ్మవారిని ప్రతిష్ఠించుకుని బోనం తయారు చేసి శివసత్తులు, డప్పు కళాకారులు, డీజే సౌండ్స్‌తో భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారికి గాజులు, పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, పాడి పంటలు బాగా పండాలని గ్రామ ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ మాట్లాడుతూ.. ఆనవాయితీగా అమ్మవారికి తొలి బోనం సమర్పించిన కందికొండ కళ--బాబు, కందికొండ లత--చంటి దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరికీ అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.గ్రామ పెద్దల సమక్షంలో జరిగిన వేడుకల్లో రాపోలు శ్రీను, రాపోలు నాగేంద్ర, ఆకులపెల్లి రమేష్, జన్ను రాజు, వల్లెపు కట్టడాలు, వల్లెపు విష్ణు, దండుగుల ప్రభాకర్, సంపంగి సురేష్, మల్లేష్, నాగరాజు ఓర్సు, సంపంగి నరేష్, తడెం సమ్మయ్య, అధ్యక్షుడు ఒరంగంటి కుమార్, ఉపాధ్యక్షుడు మాసు స్వామి, వల్లెపు విష్ణు, ప్రభాకర్, యూత్ ప్రెసిడెంట్ జన్ను శ్రవణ్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ సభ్యుడు కొంగరి సాంబయ్య, గౌరవ అధ్యక్షుడు కొమురయ్య, రమేష్, ప్రధాన కార్యదర్శి శివరాత్రి నాగరాజు, కోశాధికారి తళ్లపెల్లి అనిల్, సహాయ కార్యదర్శి రామకృష్ణ, సోషల్ మీడియా మిత్రులు జంగా సాయి మహేష్, యూత్ ఉపాధ్యక్షుడు దారంగుల సాయి కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి కొంకటీ శివ,కమిటీ సభ్యులు మాసు కొమ్మలు, జన్ను సాంబయ్య, కొంగర రాజు, దండుగుల విజయ్, బొజ్జ చంటి, సంపత్, రాజు, రాజేందర్, రఘు, నగేష్, దిలీప్, రంజిత్, హేమంత్, మనీ, సన్నీ, టిల్లు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణా జలాలతో హుజూర్నగర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా మంత్రి ఉత్తమ్





**హుజూర్నగర్, నేటిధాత్రి:** చింతలపాలెం మండలం పాత వెల్లటూరు వద్ద 1648 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకు నీరు అందించే మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులను గురువారం రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. ముందుగా మంత్రి అండర్ గ్రౌండ్ నందు పంపు హౌస్ పనులను పరిశీలించి పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ.. కృష్ణా నది మీద నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మొత్తం ఖర్చు 1648 కోట్లు కాగా ఈ లిఫ్ట్ ఇరిగేషన్ 16 మెగా వాట్ల 4 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేయడం ద్వారా మట్టంపల్లి మండలంలో 9 గ్రామాలలో 20,466 ఎకరాలకు, మేళ్లచెరువు మండలంలో 5 గ్రామాలలో 15,829 ఎకరాలకు, చింతలపాలెం మండలంలో 9 గ్రామాలలో 16705 ఎకరాలకు మొత్తం 53000 ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని దీని ద్వారా 5,080 ఎస్ టి , 3540 ఎస్ సి, 8470 బి సి, 2205 ఓ సి కుటుంబాలు మొత్తంగా 19,295 కుటుంబాలు లబ్ధి పొందుతాయని దీని కొరకు 191 ఎకరాల రైతుల భూములను కొనుగోలు చేసి వారికి నష్టపరిహారంగా 60 కోట్లు చెల్లించడం జరిగినదని నాగార్జునసాగర్‌లో నీటి లభ్యత తక్కువగా ఉన్న సమయంలో పులిచింతల ప్రాజెక్టు బ్యాక్‌వాటర్‌ను వినియోగించుకుని ఈ ప్రాంతంలోని గ్రామాలను సస్యశ్యామలం చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ నాటికీ ప్రాజెక్టు రూఫ్ టాప్ లెవెల్, పంప్ హౌస్ పనులు పూర్తి అవుతాయని వీలైనంత తొందరగా ప్రాజెక్టు పనులు పూర్తి చేసి సాగునీరు అందించాలని మంత్రి గుత్తందారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కె. నరసింహ, ఇరిగేషన్ సీఈ నాగభూషణం, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లోల్ గ్రామంలో సమస్యాత్మక ప్రాంతాల్లో స్తంభాలను ఏర్పాటు..



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ నియోజకవర్గ అల్లోల్ గ్రామంలో సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి మొత్తం 5 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అవసరమైన ప్రాంతాల్లో స్తంభాలను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఈ కార్యక్రమాన్ని అల్లోల్ సర్పంచ్ చల్ల శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షించారు. సమస్యాత్మక ప్రాంతాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎటువంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే స్పందించి పూర్తి చేస్తామని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలు

### ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** గురువారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు హాజరై రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి, ఆధునిక భారత నిర్మాణానికి రాజీవ్ గాంధీ అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సమాచార సాంకేతిక రంగం, టెలికమ్యూనికేషన్ వ్యవస్థ, పంచాయతీరాజ్ సంస్థల బలోపేతానికి ఆయన చేసిన కృషి దేశ ప్రగతికి బాటలు వేసిందన్నారు. యువతకు అవకాశాలు కల్పించడం, శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా భారతదేశాన్ని ఆధునిక దిశగా నడిపించిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, సమగ్రత కోసం ఆయన చేసిన త్యాగాలు, సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కర్ణాకర్, టౌన్ అధ్యక్షులు దాట్ల శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పెద్దిపై చిత్తశుద్ధి ఉంటే మెడికల్ కాలేజీకి పేరుపెట్టండి

**▶▶టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ సవాల్...**



**నర్సంపేట, నేటిధాత్రి:** మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిపై కాంగ్రెస్ నాయకులకు నిజమైన చిత్తశుద్ధి ఉంటే నర్సంపేట మెడికల్ కాలేజీకి ఆయన పేరు పెట్టాలని బీఆర్ఎస్ నర్సంపేట పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ సవాల్ చేశారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహం తొలగింపు, అనంతరం కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు. కమ్యూనిస్టు కంచుకోటగా ఉన్న నర్సంపేట ప్రాంతంలో కరుడుగట్టిన కాంగ్రెస్ వాదిగా పెద్ది సుదర్శన్‌రెడ్డి పనిచేశారని ఆయన పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో దొంతి మాధవరెడ్డికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇప్పించడంలో పెద్ది సుదర్శన్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే నెల్లికుదురులో పెద్ది సుదర్శన్‌రెడ్డి జెడ్పీటీసీగా పోటీ చేసిన సమయంలోనూ ఆయన తెలంగాణ ఉద్యమంలో, రాజకీయంగా కీలకంగా వ్యవహరించారని అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో పేద ప్రజలకు విద్య, వైద్య విద్య రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో మెడికల్ కాలేజీ, జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషి చేశారని చెప్పారు. దొడ్డ మోహనరావు నుంచి 19 ఎకరాల 30 గుంటల భూమిని ప్రభుత్వానికి ఇప్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి అస్వస్థతకు గురైన సమయంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల నాయకులు పరామర్శించారని, ఆయన మృతిచెందిన అనంతరం ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిందని తెలిపారు. అయితే స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎందుకు హాజరు కాలేదో, కనీసం పరామర్శ కూడా చేయని పరిస్థితి నెలకొన్నదని అందుకు కాంగ్రెస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. "శవ రాజకీయాలు" అంటూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తే ఎవరూ మోసపోరని అన్నారు. పెద్ది సుదర్శన్‌రెడ్డి మృతిచెందిన ఐదో రోజు నుంచే విగ్రహ ఏర్పాటు కోసం దరఖాస్తు చేసుకున్నామని, విగ్రహం కోసం నిర్మించిన గద్దెను ఎవరి ఆదేశాలతో కూల్చివేశారో కాంగ్రెస్ నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. విగ్రహం తొలగింపు సమయంలో పోలీసు బలగాలతో బీఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకే పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని తొలగించారని విమర్శించారు. విగ్రహం తొలగింపునకు స్థానిక కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా మున్సిపాలిటీలో ఫిర్యాదు చేయడం కారణం కాదా అని ప్రశ్నించారు. ఒకవైపు విగ్రహాన్ని తొలగించి, మరోవైపు తామే చందాలు వేసుకొని పెద్ది కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటించడం ప్రజలను అయోమయానికి గురిచేయడమేనని అన్నారు. "బట్టలు ఊడదీసి కొడతాం" అంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు వారి స్థాయికి తగవని విమర్శించారు. టీపీసీసీ సభ్యుడు పెండెం రామానంద్‌పై నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్‌లో తన తండ్రి మృతిచెందిన సమయంలో హాజరు కాని రామానంద్.. పెద్ది సుదర్శన్‌రెడ్డి 2 లక్షల రూపాయల తన సొంత ఖర్చులతో శవాన్ని తీసుకొచ్చిన పరిస్థితిని గుర్తుకు చేస్తూ నువ్వు ఆయనపై విమర్శలు చేయడం సరికాదన్నారు. బీఆర్ఎస్ అధిష్టానం నిర్ణయం మేరకు పెద్ది సుదర్శన్‌రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి తీరుతామని స్పష్టం చేశారు. విగ్రహం తొలగింపుతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి సంబంధం లేదని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని, అదే నిజమైతే అమరవీరుల స్థూపం వద్ద కాంగ్రెస్ పార్టీకి విగ్రహం తొలగింపుతో ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే తన పిల్లలపై ఒట్టు వేసి చెప్పాలని నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, కౌన్సిలర్లు రాయిడి కీర్తి దుశాంత్ రెడ్డి, మండల శ్రీదేవి శ్రీనివాస్, శివరాత్రి స్వామి, దొమ్మటి రమ్య సంతోష్ మహిళా విభాగం పట్టణ అధ్యక్షురాలు వాసం కరుణ, మాజీ కౌన్సిలర్ నాగిశెట్టి ప్రసాద్, బండి ప్రవీణ్, పెండెం వెంకటేశ్వర్లు, క్లస్టర్ నాయకులు తాళ్లపెల్లి రాంప్రసాద్, యువజన విభాగం పట్టణ కార్యదర్శి నాయిని వేణుచందర్, పట్టణ నాయకులు సంపంగి సాలయ్య, మంద ప్రసాద్, పైసా ప్రవీణ్, బైరి నాగరాజు, మోతె తిరుపతిరెడ్డి, బీరం నాగిరెడ్డి, బొట్లపెల్లి కమల్, పల్లాటి సందీప్, వాసం నాగరాజు, సుందరగిరి క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి జిజ్ఞాస పోటీల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**నర్సంపేట, నేటిధాత్రి:** రాష్ట్రస్థాయి జిజ్ఞాస విద్యార్థి అధ్యయన ప్రాజెక్టుల ప్రదర్శనలో నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి)కు చెందిన 16 మంది విద్యార్థులు పాల్గొని కళాశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ తెలిపారు. గణితశాస్త్రం, వాణిజ్యశాస్త్రం, జంతుశాస్త్రం విభాగాలకు చెందిన విద్యార్థులు అధ్యాపకుల మార్గదర్శకత్వంలో సమాజానికి ఉపయోగపడే అంశాలను ఎంపిక చేసుకుని క్షేత్రస్థాయిలో సమాచారాన్ని సేకరించి, శాస్త్రీయంగా విశ్లేషించి పరిశోధనాత్మక ప్రాజెక్టులను రూపొందించారని పేర్కొన్నారు. ప్రాజెక్టు నివేదికల తయారీ, గణాంక విశ్లేషణ, నమూనాల రూపకల్పన, ప్రజెంటేషన్ వంటి అంశాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి వేదికపై ప్రతిభను ప్రదర్శించడం గర్వకారణమన్నారు. జిజ్ఞాస వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, ప్రశ్నించే తత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, ప్రజెంటేషన్ సామర్థ్యాలను పెంపొందిస్తాయని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ సందర్భంగా జిజ్ఞాస కోఆర్డినేటర్ డాక్టర్ రుద్రాణి, ప్రాజెక్ట్ సూపర్వైజర్లు డాక్టర్ రాజేరు, గ్లోరి, గణితశాస్త్రం, వాణిజ్యశాస్త్రం, జంతుశాస్త్రం విభాగాల అధ్యాపకులు, రాష్ట్రస్థాయి ప్రదర్శనలో పాల్గొన్న 16 మంది విద్యార్థులను ప్రొఫెసర్ మల్లం నవీన్ అభినందించారు. విద్యార్థుల విజయం అధ్యాపకుల అంకితభావానికి, విద్యార్థుల కృషికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులు విజయం సాధించాలంటే ప్రణాళికాబద్ధంగా చదువుతూ, నిర్దిష్ట లక్ష్యంతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించారు. ఈ సందర్భంగా



గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న పుస్తకాలు, పాఠకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, డిజిటల్ లైబ్రరీ ఏర్పాట్లు, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ ముఖాముఖిగా మాట్లాడారు. మీరు ఏయే ఉద్యోగాల సాధనకు పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు, సన్నద్ధతకు అవసరమైన పుస్తకాలు, ఇతర సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులకు అవసరమైన కాంపిటీటివ్ పుస్తకాలు అందుబాటులో ఉంచడంతో పాటు కంప్యూటర్స్ సదుపాయం, ఆర్ఓ వాటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రంథాలయాలను మరింత బలోపేతం చేసేందుకు, అవసరమైన నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థులు క్రమశిక్షణతో చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిరంతర సాధనతో పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని సూచించారు.

అనంతరం గ్రంథాలయ ప్రాంగణంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మొక్క నాటారు. పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అభ్యర్థులు సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కలిగి ఉండాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, తహసీల్దార్ లక్ష్మీ రాజయ్య, గ్రంథాలయ కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చింతలపాలెం మండలంలో అభివృద్ధి పనుల జోరు

**▶▶నూతన బిటి రోడ్లకు శంకుస్థాపన, గ్రామ పంచాయతీ మరియు మహిళా శక్తి భవనాలు ప్రారంభం!**

**▶▶రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి...**



**హుజూర్నగర్, నేటిధాత్రి:** రాష్ట్ర నీటి పారుదల మరియు ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చింతలపాలెం మండలంలోని అడ్లూరు ఆర్ అండ్ ఆర్ సెంటర్ లో రూ 23 కోట్లతో మేళ్లచెరువు నుండి చింతిర్యాల వరకు డబల్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు అలాగే రేబల్లె లో రూ,20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనానికి రూ,10 లక్షలతో నిర్మించిన మహిళా శక్తి భవనానికి ప్రారంభోత్సవం చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. హుజూర్నగర్ నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని ప్రతి మారుమూల పంచాయతీలకు తండాలకు నూతన రోడ్లు వేయడం జరుగుతుందని అలాగే గ్రామపంచాయతీలో నూతన గ్రామ పంచాయతీ భవనాలు మంజూరు చేయడం జరుగుతుందని, గ్రామపంచాయతీ భవనాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మహిళలు తమ కాళ్ళ మీద తాము నిలబడడానికి ప్రభుత్వం అనేక వడ్డీలేని రుణాలు మంజూరు చేసిందని వాటి ద్వారా ఏవైనా షాపులు లేదా డైరీలు పెట్టుకొని తమ ఉత్పత్తులు పెంచుకొని ఆదాయం పొందాలని అలాగే మహిళా శక్తి భవనాలలో మహిళా గ్రూపులకు సంబంధించిన సమావేశాలను నిర్వహించుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ కే నరసింహ, ఆర్ అండ్ బి ఈఈ సీతారామయ్య, డి ఆర్ డి ఓ పి డి సన్యాసయ్య, ఆర్డీవో శ్రీనివాసులు అడ్లూరు గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి, రేబల్లె గ్రామ సర్పంచ్ మాధవి, అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో కుక్కల స్వైర విహారం.

**భయభ్రాంతులకు గురవుతున్న ప్రజలు.**
**పట్టించుకోని పంచాయతీ పాలకవర్గం.**



**నల్లబెల్లి, నేటిధాత్రి:** మండల కేంద్రంలో శునకాల స్వైర విహారం తో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్న నిమ్మకు నీరెత్తినట్లు పంచాయతీ పాలకవర్గం వ్యవహరిస్తున్నట్లు పలువురు ప్రజలు బాహాటంగానే చర్చించుకుంటున్నారు. వీధి వీధినా గుంపులుగా శునకాలు విహారం చేస్తున్నడంతో వృద్ధులు, చిన్నారులు బయటికి రావడానికి చెంకుతున్నారు. ఎక్కడ అవి మాపై దాడి చేస్తాయని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఎన్నికల సమయంలో తప్ప తర్వాత ప్రజలు గుర్తుకురారని సామాన్యులు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలో కోతుల , శునకాల బెడద పూర్తిగా నిర్మూలిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి గెలుపొందిన పాలకవర్గం ప్రజా సమస్యలపై కనీసం పట్టించకపోవడం హాస్యాస్పదంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత పంచాయతీ అధికారులు తక్షణమే స్పందించి శునకాల బెడద నుంచి మండల కేంద్ర ప్రజలను కాపాడాలని పలువురు కోరుతున్నారు.

## తెలంగాణ ఉద్యమ కారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఎరుకల వెంకటేష్ గౌడ్




**యాదాద్రి, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ మలిదశ ఉద్యమ కారుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ గారిని నియమించినట్లు తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుల సంఘం రాష్ట అధ్యక్షులు పూస శ్రీనివాస్ గారు తెలిపారు గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సంఘం సమావేశం నిర్వహించిన అనంతరం నియామక పత్రాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియా శీలకంగా పాల్గొన్న ప్రతి ఉద్యమ కారునికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు 30 వేల రూపాయల పింఛన్ సౌకర్యం మరియు ప్రతి ఉద్యమ కారునికి గుర్తింపు కార్డులు ఇచ్చి గౌరవించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రతి ఒక్క ఉద్యమ కారునికి న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు కోట సురేష్, మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రమేష్ నాయక్, ఉద్యమ కారుల సంఘం జిల్లా సీనియర్ నాయకులు, గుంటిపల్లి సత్తయ్య, నాయకులు దేవరుప్పల ఐలయ్య, దేవరుప్పల మల్లేశ్, ధ్యాన బోయిన బొందయ్య, బండారి శ్రీను, కోట కరుణాకర్, తదితరులు ఉన్నారు

## నల్గొండ ఘటనపై విద్యార్థుల మౌన నిరసన



**నర్సంపేట, నేటిధాత్రి:** నల్గొండలో పాఠశాల ప్రిన్సిపాల్ హత్య ఘటనను ఖండిస్తూ నర్సంపేట ఎస్సార్ ఒకేషనల్ కళాశాలలో విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మౌన నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నల్లబ్యాడ్జీలు ధరించి ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకులు బొట్ల నరేష్, సదిరం వినయ్ మాట్లాడుతూ గురువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. సమాజంలో క్రమశిక్షణ, నైతిక విలువలు క్షీణిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల్లో మానవతా విలువలు, క్రమశిక్షణ పెంపొందించేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వం సమన్వయంతో చర్యలు చేపట్టాలని కోరారు. యువతపై ప్రతికూల ప్రభావం చూపించే, హింసను ప్రోత్సహించే కంటెంట్‌పై నియంత్రణ, నిషేధం విధించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గురువుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న టిఎస్ జేయు నాయకులు.



**భూపాలపల్లి, నేటిధాత్రి:** తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ యూనియన్ (టి ఎస్ జేయు) నాయకులు గుడెప్పాడు ఎన్ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన వివాహ వేడుకలో పాల్గొన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపురం మండలవాసి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు, ఏఎంసి మాజీ డైరెక్టర్ కోరే రమేష్ – రజిత దుపతుల కూతురు తేజస్వి, నగరంపల్లికి చెందిన దాంసాని రాజమ్మ – రాజయ్య దంపతుల కుమారుడు శ్రీకాంత్ వివాహ వేడుకకు టిఎస్ జేయు జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్ లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దళిత మహిళలకు ఆర్థిక చేయూత అందించాలి.

**▶▶స్వయం ఉపాధి పథకాలను ప్రోత్సహించాలి...**

**▶▶జిల్లా కార్యదర్శి పొన్నగంటి లావణ్య డిమాండ్...**



**భూపాలపల్లి, నేటిధాత్రి:** దళిత మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి, వారికి ఆర్థిక చేయూత అందించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పొన్నగంటి లావణ్య డిమాండ్ చేశారు. దళిత మహిళలు కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, ఆర్థిక వనరులు, ఉపాధి అవకాశాలు, స్వయం ఉపాధి కోసం పెట్టుబడి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వం దళిత మహిళల సమస్యలను కేవలం సంక్షేమ దృష్టితో కాకుండా ఆర్థిక సాధికారత, స్వావలంబన దిశగా పరిష్కరించాలని కోరారు.

## విద్యా వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...

**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తూ మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కాసిపేట మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని తెలిపారు. అదనంగా నిర్మిస్తున్న గదులు, భోజనశాల పనులను త్వరగా పూర్తి చేయాలని, వంటశాలలు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, విద్యార్థుల గైర్హాజరును ప్రతిరోజు పర్యవేక్షిస్తూ విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని పల్లంగూడ గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం, నూతనంగా నిర్మిస్తున్న వి.ఓ. భవనం పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామంలోని డంప్ కంపోస్ట్ పిట్ ను పరిశీలించి, వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న శాశ్వత కూరగాయల పందిరి సాగును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. తాళ్లపల్లి మొగిల యూనిట్లో చేపట్టిన ఈ సాగుకు యూనిట్ వ్యయం 2 లక్షల 50 వేల రూపాయలు కాగా ఉద్యానవన శాఖ ద్వారా 1 లక్ష రూపాయల రాయితీ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ఇలాంటి ఆధునిక సాగు పద్ధతులను వినియోగించుకుని అదనపు ఆదాయం పొందేలా ప్రోత్సహించాలని సూచించారు. గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, పల్లె దవాఖాన/ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలు, హాజరు, బోధన విధానంపై వివరాలు తెలుసుకుని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రం, ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మండలంలోని రేకులగూడలో గల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలో అదనంగా నిర్మిస్తున్న గదులు, వంటశాలను పరిశీలించి నిర్మాణ పనుల పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ సింగ్, మండల పంచాయతీ అధికారి స్వర్ణ అలి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాక గౌరవాన్ని కాపాడాలి



**▶▶మున్సిపల్ కమిషనర్ తీరుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి...**

**▶▶బీజేపీ నాయకుల డిమాండ్...**

**పరకాల, నేటిధాత్రి:** పట్టణంలోని అమరధామంలో ఆగస్టు 15న నిర్వహించిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వ్యవహరించిన తీరుపై సమగ్ర విచారణ చేపట్టి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ పరకాల పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా గాజుల నిరంజన్ మాట్లాడుతూ జాతీయ పతాక ఆవిష్కరణ సమయంలో ఎమ్మెల్యే, అధికారులు, సిబ్బంది గౌరవ వందనం సమర్పిస్తుండగా, మున్సిపల్ కమిషనర్ గౌరవ వందనం చేయకుండా వ్యవహరించినట్లు ఆరోపించారు. ప్రభుత్వ పదవిలో ఉన్న అధికారి జాతీయ పతాకానికి గౌరవం ఇవ్వకపోవడం అభ్యంతరకరమని అన్నారు. ఘటనపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జాతీయ పతాక గౌరవం విషయంలో రాజకీయాలకు, నిర్లక్ష్యానికి తావు లేదని, ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను గౌరవించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్.పీ.జయంతీలాల్, దేవునూరి మేఘనాథ్, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, పట్టణ ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ మెంతుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విలేఖరి రవితేజ పై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

▸▸ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ 100పడకల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న దళిత విలేఖరి ఆర్ బి న్యూస్ ఛానల్ చిట్యాల రిపోర్టర్ పుల్ల రవితేజను అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వివిధ మండలాల నాయకులు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య , ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు వల్లె అశోక్ లు మాట్లాడుతూ దాడి జరిగి 5 రోజులు అవుతున్న ఇప్పటికి ఆ వ్యక్తులను అందరిని అరెస్టు చేయక జాప్యం చేయడం లో అంతర్యం ఏమిటి , అన్నారు, ఇంటిపై దాడి చేసి ఇంట్లో ని వస్తువులను ధ్వంసం చేసి మహిళలను మెడబట్టి గెంటిటివేసి బెదిరించడం ఇంత దుర్మార్గమైన పని మరెక్కడా లేదనీ మండిపడ్డారు . ఇంత దుర్మార్గమైన సంఘటనను అంబేద్కర్ యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. లోకేషన్ ఆధారంగా స్పాట్ లో ఉన్న వ్యక్తులను అరెస్ట్ చేస్తామని చెప్పడం అసలైన ముద్దాయిని తప్పించడమే తప్ప మరొకటి కాదన్నారు. సంబంధించిన అధికారులు ఈ కేసును నీరు కార్చడం కోసమే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అసలైన వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరచలని చూస్తే దాడి చేసిన వారికి తగిన బుద్ధి చెప్తారన్నారు. ఇప్పటికైనా అగ్రవర్ణ వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపించి న్యాయం చేయాలని కోరుతున్నాం ఈ జిల్లాలో ఏ దళిత విలేకరిపై దాడి జరగకొద ఈ ఇలా దాడి చేయడం ఇది మొదటిసారి ఇటువంటి దాడులను చేయడం అనేది దుర్మార్గమైన చర్య అని భవిష్యత్తులో ఇటువంటి దాడులు చేయకుండా ఉండాలంటే దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల దళితులతో కలిసి అన్ని సంఘాలతో వివిధ రాజకీయ రాజకీయ పార్టీల నాయకులతో మేధావులతో దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నే యుగేందర్ నాయకులు గురుకుంట్ల కిరణ్ పుల్యాల సురేష్ టేకుమట్ల మండల అధ్యక్షులు మారపల్లి కొమురయ్య ఘన్పూర్ మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్ లు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు కృషి చేస్తాం..



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి:** భారత మాజీ ప్రధాని లిభారతరత్న రాజీవ్ గాంధీ జయంతిని మొగుళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్ లి, మొగుళ్ళపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు లి మహమ్మద్ రఫీ, మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులతో కలిసికేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం, పంచాయతీరాజ్, యువతకు ఇచ్చిన ప్రాధాన్యతను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయాలైన దేశ సమైక్యత, లౌకికవాదం, ఆధునిక భారత్ నిర్మాణానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చాట్ల విజయ రవీందర్, ఉపసర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు, కోటేశ్వరరావు, ములకలపల్లి ఉపసర్పంచ్ నీలం రాజు, టౌన్ అధ్యక్షులు క్యాతరాజు రమేష్, సీనియర్ నాయకులు ఏ. లేటి సదాశివరెడ్డి ఎల్దండి చంద్రబోస్ జనార్ధన్ మధుకర్, రాజు తో పాటు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాదా బైనమా,భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలి

▸▸ జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు...



**మంచిర్యాల, నేటిధాత్రి:** జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాదా బైనమా,భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. గురువారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కేటాయించిన భూ సంబంధిత అంశంపై విచారణ చేపట్టి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ సంబంధిత అంశంపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా, భూభారతి దరఖాస్తులపై సమీక్ష నిర్వహించి,పెండింగ్ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించి,నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం హాజీపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా,భూ భారతి దరఖాస్తులను రికార్డులను అనుసరించి వేగవంతంగా పరిష్కరించాలని తెలిపారు.ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా గుర్తించిన అనామలీస్ కు నోటీసుల జారీ,తదుపరి చర్యలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.కార్యాలయంలో పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని నిర్ణీత గడువులోగా పరిష్కరించి,సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భూ సంబంధిత దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్,చెన్నై బుల్లెట్ రైలు పాత మార్గాన్నే కొనసాగించాలి.

▸▸ రైలు మార్గం సాధనకు ఉద్యమిస్తాం..బీజేపీ నాయకులు..



**కోదాడ, నేటిధాత్రి:** శంషాబాద్ నుండి చెన్నై వరకు ప్రతిపాదించిన బుల్లెట్ రైలు మార్గాన్ని పాత ప్రతిపాదన ప్రకారమే కొనసాగించాలని, దారి మళ్లింపు ప్రయత్నాలను ఉపేక్షించేది లేదని బీజేపీ కిసాన్ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి కనగాల నారాయణ స్పష్టం చేశారు. గురువారం కోదాడ పట్టణంలో ఆ పార్టీ నాయకులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు.స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వంలోని కొందరు నాయకులు కుంటిసాకులు చూపుతూ రూట్ మార్చడానికి చూస్తున్నారని ఆయన ఆరోపించారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఈ విషయమై ఉద్యమాలు చేపడతామని, కోదాడ ప్రాంత ప్రజల ప్రయోజనాల కోసం పాత మార్గాన్నే ఖరారు చేసేలా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతామన్నారు. బీజేపీ పిలుపునిచ్చే ఉద్యమ కార్యక్రమాలకు మేధావులు, విద్యావేత్తలు, వర్తకులు, మహిళలు, యువత మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి యరగాని కళావతి రాధాకృష్ణ , జిల్లా కార్యవర్గ సభ్యులు జల్లా జనార్ధన్ , భూమా శ్రీనివాస్, అనంతగిరి మండల అధ్యక్షులు చింతకుంట్ల సతీష్, చిలుకూరు మండల అధ్యక్షులు పారెల్లి మహేష్, నడిగూడెం అధ్యక్షులు బండారు వీరబాబు, మునగాల మాజీ మండల అధ్యక్షులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్ , కోదాడ రూరల్ మాజీ మండల అధ్యక్షులు దేవరశెట్టి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాల కుటుంబానికి 10వేల ఆర్థిక సహాయం

▸▸ టీ ఆర్పీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా రూరల్ మండలం కమలాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా కోశాధికారి జినుకల శ్రీను భార్య జినుకల దివ్య కుటుంబాన్ని టి ఆర్ పి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ జిల్లా నాయకులతో కలిసి పరామర్శించారు. దివ్య కొంతకాలంగా తలలో కణితి కారణంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతి చెందడం పట్ల రవి పటేల్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దివ్య మృతితో భర్త శ్రీను, ఇద్దరు కుమార్తెలు తీవ్ర విషాదంలో ఉన్నారని, ఈ కష్టకాలంలో పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రవి పటేల్ జిల్లా నాయకులు కలిసి దివ్య కుటుంబానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో ఇద్దరు కుమార్తెల చదువులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇనుగాల ప్రణయ్ రాజ్, పిట్టల వెంకటేష్, గండు కరుణాకర్, గంధం సతీష్, మడే సంతోష్, పింగిడి శంకరయ్య, మోటపోతుల సమ్మయ్య, శంకరయ్య, మేనం సంతోష్, పిట్టల రాంబాబు, గట్టు శ్రీకాంత్, కోయ సమ్మయ్య, కమలాపూర్ గ్రామ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

▸▸ మంత్రి పొంగులేటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల

▸▸ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి...

▸▸ సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో అధికారులు హాజరు కావాలి...

▸▸ శాఖల మధ్య సమన్వయంతో ఏర్పాట్లను పర్యవేక్షించాలి....

▸▸ ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్...

▸▸ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్...



**జగిత్యాల, నేటిధాత్రి:** రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం ఆగస్టు 21న జగిత్యాల జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, గురువారం పరిశీలించారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులను ఆదేశించారు. పర్యటనలోని ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, శాఖల మధ్య సమన్వయంతో కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.

▸▸ **ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖికి అన్ని ఏర్పాట్లు చేయాలి...**

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల మున్సిపాలిటీ పరిధిలోని నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలనీని పరిశీలించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో మాట్లాడనున్న నేపథ్యంలో కార్యక్రమానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సూచించారు.లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, కాలనీలో పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ తదితర ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. లబ్ధిదారులతో మంత్రి నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి సంబంధించిన సమాచారాన్ని అధికారులు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.

▸▸ **సమీక్షా సమావేశానికి పూర్తి సమాచారంతో హాజరు కావాలి...** జగిత్యాలలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ముఖాముఖి అనంతరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్లతో గృహ నిర్మాణం, రెవెన్యూ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నారని తెలిపారు.సమీక్షా సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని మంత్రి సూచించారు. జిల్లాలో గృహ నిర్మాణం, ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, లబ్ధిదారుల వివరాలు, నిర్మాణ దశలు, పెండింగ్ అంశాలు, రెవెన్యూ సమస్యలు, పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై సమగ్ర నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు.మంత్రి అడిగే వివరాలను వెంటనే అందించే విధంగా అధికారులు పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని, అసంపూర్ణ సమాచారం లేదా ఆలస్యానికి అవకాశం లేకుండా ముందస్తుగా అన్ని వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

▸▸ **సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలి....** మంత్రి పర్యటనలో ప్రతి కార్యక్రమం విజయవంతంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కార్యక్రమాల నిర్వహణలో చిన్నపాటి లోపాలకు కూడా అవకాశం లేకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు.

▸▸ **జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జగిత్యాల జిల్లా పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పర్యటనలో భాగంగా నిర్వహించే ప్రతి కార్యక్రమం సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల తో నిర్వహించే గృహ ప్రవేశాల కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పలు కాలనీలు పరిశీలనకు తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

▸▸ **శంకుస్థాపన కార్యక్రమాలకు పకడ్బందీ ఏర్పాట్లు...**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మధ్యాహ్నం 12 గంటలకు ధరూర్ క్యాంపుకు చేరుకుని నూతనంగా మంజూరైన జగిత్యాల, మెట్‌పల్లి రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మల్యాల, మెట్‌పల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఏర్పాట్లను పరిశీలించారు. శంకుస్థాపన కార్యక్రమాల నిర్వహణ సమయానికి సజావుగా జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని, విద్యుత్, తాగునీరు, పారిశుద్ధ్యం, బారికేడింగ్, పార్కింగ్, భద్రత తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి అధికారులకు సూచించారు.



▸▸ **జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ** మంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను సంబంధిత అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేలా బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యటనలో పాల్గొనే ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడి నర్సింగరావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజా గౌడ్, జగిత్యాల గ్రంథాలయ చైర్మన్ సంగభట్ల దినేష్, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమీంద్ర వాణి, మున్సిపల్ కమిషనర్ సత్యప్రసాద్,సంబంధిత అధికారులు సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరి ప్రసాద్ జన్మదిన వేడుకలు

▸▸ ముఖ్య అతిథిగా పాల్గొన్న టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి...



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.నెక్కొండ మండల కేంద్రంలోనిఅంబేద్కర్ సెంటర్లో నెక్కొండ సర్పంచ్, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ జన్మదిన వేడుకలను తిరుమల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి హాజరై పెండ్యాల హరిప్రసాద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెండ్యాల హరిప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ బాణసంచా పేల్చి మిఠాయిలు పంచుతూ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సొసైటీ చైర్మన్ చల్లా శ్రీపాల్ రెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అశోక్, కుసుమ చెన్నకేశవులు, గొల్లి సుబ్బారెడ్డి, సూరిపల్లి సొసైటీ చైర్మన్ మాదాటి శ్రీనివాస్, రాచకొండ రఘు, బండి శివకుమార్, సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# పాలిటెక్నిక్ విద్యార్థులకు అన్యాయం చేసే జీవో 97ను వెంటనే రద్దు చేయాలి

**విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడొద్దు: సర్పంచ్ సంగారెడ్డి పటేల్....**



**జహీరాబాద్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని రాయికోడ్ మండల యూసుపూర్ గ్రామ సర్పంచ్ సంగారెడ్డి పటేల్ డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్, డిప్లొమా విద్యను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావాలన్న నిర్ణయం వల్ల వేలాది మంది విద్యార్థుల విద్యా భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.పాలిటెక్నిక్ విద్య అనేది ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన సాంకేతిక విద్యను అందించే కీలకమైన మార్గమని నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు. మూడు సంవత్సరాల డిప్లొమా పూర్తిచేసిన అనంతరం జుజజు ద్వారా దీ.ఎవఎష్ట్రలో లేటరల్ ఎంట్రీ పొందే అవకాశం విద్యార్థులకు ఎంతో కీలకమని పేర్కొన్నారు."పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉన్నత విద్యకు వెళ్లే మార్గాలను మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, వారి భవిష్యత్తుపై అనిశ్చితి కలిగించే నిర్ణయాలు తీసుకోవడం సరికాదు. జీవో 97 అమలుతో విద్యార్థుల డిప్లొమా విద్య, ఉన్నత విద్యా అవకాశాలు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలపై ఎలాంటి ప్రభావం ఉండబోతుందో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలి" అని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ ప్రత్యేకతను, డిప్లొమా విద్యకు ఉన్న గుర్తింపును, విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలను ఎట్టి పరిస్థితుల్లోనూ దెబ్బతీయకూడదని అన్నారు."విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా తీసుకునే ఏ నిర్ణయాన్నీ అంగీకరించేది లేదు. పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాలి కానీ, దాని ప్రత్యేకతను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోవడం మాత్రం సరికాదు. విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు, విద్యా నిపుణులతో విస్తృతంగా చర్చించిన తర్వాతే ప్రభుత్వం ముందుకు వెళ్లాలి" అని సర్పంచ్ సంగారెడ్డి పటేల్ సూచించారు.జీవో 97పై విద్యార్థుల్లో నెలకొన్న ఆందోళనలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, పాలిటెక్నిక్ విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలు, జుజజు--దీ.ఎవఎష్ట్ర లేటరల్ ఎంట్రీ, డిప్లొమా విద్యకు ఉన్న గుర్తింపు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు ఎలాంటి భంగం కలగకుండా స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు."విద్యార్థులకు అన్యాయం జరిగే ఏ నిర్ణయాన్నైనా ఉపేక్షించేది లేదు. పాలిటెక్నిక్ విద్యార్థుల హక్కులు, ఉన్నత విద్యా అవకాశాలు, భవిష్యత్‌ను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే జీవో 97ను ఉపసంహరించుకోవాలి" అని సర్పంచ్ సంగారెడ్డి పటేల్ స్పష్టం చేశారు.జీవో 97 రద్దు చేయాలని ఇప్పటికే తెలంగాణలోని పలు ప్రాంతాల్లో పాలిటెక్నిక్ విద్యార్థులు ఆందోళనలు చేపడుతున్న నేపథ్యంలో, ప్రభుత్వం ఇకనైనా విద్యార్థుల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

# వివాహ వేడుకలో ఎమ్మెల్యే సంజయ్



**మల్లాపూర్, నేటిధాత్రి:** రేగుంట ఉప సర్పంచ్, ఉప సర్పంచ్‌ల ఫోరం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గనవేని నందిని మల్లేష్ యాదవ్ సోదరుడు దండికే అరవింద్ వివాహ వేడుకకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వధూవరులను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దొమ్మటి సాంబయ్య జన్మదిన వేడుకలు



**పరకాల, నేటిధాత్రి:** టీపీసీసీ మాజీ ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య జన్మదినాన్ని పురస్కరించుకుని పరకాల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడికొండ బ్రదర్స్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక రాజధాని సెంటర్‌లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు దొమ్మటి సాంబయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొచ్చు భాస్కర్,అల్లం రఘునారాయణ,అమూదాలపల్లి మల్లేష్ గౌడ్,అల్లం సత్యం,బొచ్చు జాన్సన్,మడికొండ సంపత్,దొమ్మటి బాబురావు,దొమ్మటి శ్రీనివాస్,బొచ్చు రవికుమార్,బొజ్జం సాయికుమార్,వరుణ్,సిలువేరు సుధాకర్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# వాడిగా.. వేడిగా మండల సమీక్ష సమావేశం.



▸▸ **అధికారులను నిలదీసిన సర్పంచులు.. సమస్యలపై వాగ్వాదం..**

**బాలానగర్, నేటిధాత్రి:** బాలానగర్ మండల సమీక్ష సమావేశం గురువారం ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో వాడీవేడిగా జరిగింది. మండలంలోని 37 గ్రామపంచాయతీల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై సర్పంచులు అధికారులను నిలదీశారు. ఎన్నిసార్లు విన్నవించినా సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

▸▸ **రెండేళ్లుగా నీటి సమస్య....** మిషన్ భగీరథ నీరు తమ గ్రామాలకు రెండేళ్లుగా సక్రమంగా సరఫరా కావడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలపైనా అధికారులతో వాగ్వాదానికి దిగారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. తండాల్లో గంజాయి, మద్యం కలకలంగిరిజన తండాల్లో రాత్రివేళ యువకులు మద్యం, గంజాయి సేవించి విచ్చలవిడిగా ప్రవర్తిస్తున్నారని ఓ సర్పంచ్ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికుల కారణంగానే మండలంలో గంజాయి విక్రయాలు పెరుగుతున్నాయని పలువురు సర్పంచులు ఆరోపించారు. దీనిపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

▸▸ **ప్రైవేటు పాఠశాలలపై ఫిర్యాదులు....** ప్రైవేటు పాఠశాలల బస్సుల్లో నిబంధనలకు విరుద్ధంగా సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తున్నారని సర్పంచులు విద్యాశాఖ అధికారిని నిలదీశారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులతో విద్యాబోధన చేయించడం లేదని ఆరోపించారు. పాఠశాలలపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరారు.అక్రమ మట్టి తవ్వకాలపై చర్యలు గ్రామాల్లోని చెరువుల్లో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయని సర్పంచులు ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి అక్రమ తవ్వకాలను అడ్డుకోవాలని కోరారు. బాలానగర్ నుంచి పెద్దరేవల్లి, తిరుమలగిరి, గంగాపూర్ వరకు జరుగుతున్న వీటి రోడ్డు పనులు అసంపూర్తిగా ఉన్నాయని, వాటిని త్వరగా పూర్తిచేయాలని ఆయా గ్రామాల సర్పంచులు అధికారులను కోరారు.

▸▸ **మద్యం దుకాణాలపై అభ్యంతరం...** మండల తహసిల్దార్ కార్యాలయం వెనుక భాగంలో హోల్‌సేల్, రిటైల్ మద్యం దుకాణాలు ఉండటంతో ఉద్యోగులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ఓ సర్పంచ్ సమావేశంలో ప్రస్తావించారు. వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

▸▸ **అంగన్‌వాడీలపై ఆరోపణలు....** అంగన్‌వాడీ కేంద్రాల్లో ఇన్‌చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న టీచర్లు విధులకు సక్రమంగా హాజరు కావడం లేదని పలువురు సర్పంచులు ఆరోపించారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి సమస్యలను పరిష్కరించాలని కోరారు.సమావేశంలో ప్రత్యేక అధికారి కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో అనిల్‌కుమార్‌రెడ్డి, ఎంపీవో జైపాల్‌రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి.. పేరు గొప్పే.. వైద్యం ఎక్కడ?




- సర్ది, తలనొప్పికే పరిమితమైన వైద్యం?...
- డాక్టర్లు లేక రోగుల అవస్థలు!...
- డిప్యూటేషన్‌లతో ఖాళీ అవుతున్న ఆస్పత్రి..
- ప్రైవేట్ ఆస్పత్రుల బాట పడుతున్న పేదలు...

**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన ఏరియా ఆస్పత్రి పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోందా? పేరు మాత్రం ఏరియా ఆస్పత్రి.. కానీ సరైన వైద్యులు లేక ప్రజలకు పూర్తి స్థాయి వైద్య సేవలు అందని పరిస్థితి నెలకొందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఆస్పత్రికి నమ్మకంతో వచ్చే పేద రోగులకు సరైన వైద్య సేవలు అందకపోవడంతో తీవ్ర నిరాశ ఎదురవుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డాక్టర్లు లేకపోవడం.. ఉన్న కొందరు డిప్యూటేషన్‌పై వెళ్లడం.. అవసరమైన మందులు, వైద్య సేవల కోసం బయటకు పరుగులు తీయాల్సిన పరిస్థితి నెలకొందని రోగులు వాపోతున్నారు.

**పేరు పెద్దది.. సేవలు మాత్రం చిన్నవేనా?..** ఒకప్పుడు జహీరాబాద్ ఏరియా ఆస్పత్రి వైద్య సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులు అందుకున్న ఆస్పత్రిగా పేరు తెచ్చుకుంది. అదే ఆస్పత్రి నేడు సరైన వైద్యులు లేక వెలవెలబోతుండటంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.

**ఆస్పత్రికి పోదామంటే భయం.. వెళ్తే డాక్టర్ ఉంటారో లేదో తెలియదు..** మందులు ఉంటాయో లేదో తెలియదు" అంటూ రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చికిత్స కోసం చివరకు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి రావడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో వైద్యం పొందాల్సిన ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రుల గుమ్మం తొక్కాల్సిన దుస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు.

**ప్రజల ప్రశ్న ఒక్కటే.. డాక్టర్లు ఎక్కడ?....** జహీరాబాద్ ఏరియా ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, డిప్యూటేషన్‌పై ఉన్న వైద్యులను తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ప్రభుత్వ ఆస్పత్రి అంటే పేదల ప్రాణాలకు భరోసా కావాలి.. ప్రైవేట్ ఆస్పత్రులకు పంపించే కేంద్రంగా మారకూడదు.ప్రజల ఆరోగ్యంతో ముడిపడి ఉన్న ఈ సమస్యపై ప్రభుత్వం, వైద్యశాఖ ఉన్నతాధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి తక్షణ చర్యలు తీసుకోవాలని జహీరాబాద్ ప్రజలు కోరుతున్నారు.

# విగ్రహ ప్రతిష్ఠాపనకు ముస్తాబవుతున్న పోచమ్మ ఆలయం



**శ్రీరాంపూర్, నేటిధాత్రి:** వాటర్ ట్యాంక్ ఏరియా శ్రీరాంపూర్ స్థానిక పోచమ్మ తల్లి దేవాలయంలో, విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి దగ్గరుండి ఏర్పాట్లు చేస్తున్న మన 29వ కార్పొరేటర్ బండారి సుధాకర్ రెండు రోజులు ఉన్నందున ఈ వేడు కను అత్యంత వైభవంగా నిర్వహించింది ఆలయ నిర్వహకులు. స్థానిక ప్రజలు నిరంతర



శ్రమిస్తున్నారు. దేవాలయ ప్రాంతాన్ని కూడా అందంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన మరమ్మతులు. టైల్స్ అమర్చే పనులు మరియు ఇతర నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. విగ్రహ ప్రతిష్ఠాపన రోజున వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా శుభ్రపరిచి దగ్గరుండి ప్రత్యేక ఏర్పాట్లను చేస్తామని తెలిపారు. ఆలయం వద్ద పూజ కార్యక్రమాలు, హోమా లు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించేందుకు సిద్ధ మవుతున్నాయని చెప్పారు. ప్రతిష్ఠాపన మహోత్సవంలో స్థానిక ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని, పోచమ్మ తల్లి కృపా కటాక్షలు, పొందాలని ఆలయ కమిటీ సభ్యులందరూ పేరుపేరునా కోరారు.

# జిల్లా హాస్పిటల్ సూపరిండెంట్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలులి



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా హాస్పిటల్ సూపరిండెంట్ డా. వెంకటరత్నం గారిని మొగుళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జి రాజ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డా. వెంకటరత్నం గారికి శాలువాతో సత్కరించి పూలబొకే అందజేశారు. జిల్లా హాస్పిటల్‌లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక సదుపాయాల గురించి చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు పార్టీ తరపున అన్ని విధాలా సహకరిస్తామని వారు తెలిపారు.

# మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించిన

## బీజేపీ మండలఅధ్యక్షుడు



**చిట్యాల, నేటిధాత్రి:** చిట్యాల మండలం ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి చెందిన బీజేపీ బూత్ అధ్యక్షులు బుర్ర తిరుపతి గౌడ్ తల్లి గారు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీజేపీ చిట్యాల మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ గారు ఏలేటి రామయ్యపల్లి గ్రామానికి వెళ్లి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కోరారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# ఎస్సారెస్పీ నీటిని వెంటనే విడుదల చేయాలి.

- తెలంగాణ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడుగటిక అజయ్ కుమార్...



**నెక్కొండ, నేటిధాత్రి:** నెక్కొండ మండల కేంద్రంలో మాజీ ఎంపీపీ, తెలంగాణ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యుడు గటిక అజయ్ కుమార్ గురువారం పత్రిక మిత్రులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అజయ్ కుమార్ మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల కారణంగా నర్సంపేట నియోజకవర్గంలోని రైతులు వరి నాట్లు వేసేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ,సాగునీరు అందకపోవడంతో పంటల పరిస్థితిపై రైతుల్లో ఆందోళన నెలకొందని ఈ పరిస్థితుల్లో వెంటనే ఎస్సారెస్పీ ద్వారా నర్సంపేట నియోజకవర్గంలోని డీబీఎం 40, 48 కాల్వలకు నీటిని విడుదల చేయాల్సిన అత్యవసర పరిస్థితి ఉందని రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎమ్మెల్యే మాధవ రెడ్డి గారు తక్షణమే అధికారుల వద్దకు వెళ్లి, తన అధికారాన్ని వినియోగించి ఎస్సారెస్పీ నీటిని విడుదల చేయించాలని నెక్కొండ మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ అన్నారు.

# కొయ్యూరు మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు తనిఖీ

## కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిశోర్ ఝా....



**భూపాలపల్లి, నేటిధాత్రి:** వార్షిక తనిఖీల్లో భాగంగా కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిశోర్ ఝా,భూపాలపల్లి జిల్లాలోని కొయ్యూరు పోలీస్ స్టేషన్ మహాదేవపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భూపాలపల్లి జిల్లా ఎస్పీ శిరిశెట్టి సంకీర్త్ డీఐజీ కి ఘన స్వాగతం పలికారు.తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్,సర్కిల్ కార్యాలయాల పరిశుభ్రత,రికార్డుల నిర్వహణ,మాల్ఖానా, ఆయుధాగారం,వివిధ విభాగాల పనితీరు, సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ,యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను డీఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ,పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగిస్తూ నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి బాధ్యత అని పేర్కొన్నారు.రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, కాటారం సీఐ నాగార్జునరావు, మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు,పోలీస్ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ--పిసి ఉద్యోగాల ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్...




**మంచిర్యాల, నేటిధాత్రి:** రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ,కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డి.సి.పి. ఎ.భాస్కర్, మంచిర్యాల ఎ.సి.పి. ప్రకాష్, బెల్లంపల్లి ఆర్.ఐ. సంపత్ లతో కలిసి ఉచిత శిక్షణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, 90 రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడంతో పాటు,ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.ఎస్ఐ--పిసి ఎంపిక ప్రక్రియలో కీలకమైన ఈవెంట్స్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు.అర్థమెటిక్ ఌ రీజనింగ్ సబ్జెక్టు కొరకు వరంగల్ లోని లెజెండ్ ఇన్స్టిట్యూట్ నుండి ఎం.రాధాకృష్ణ, కాకినాడలోని శ్యామ్ ఇన్స్టిట్యూట్ నుండి యాకయ్య, కరీంనగర్ లోని కెఎన్ఆర్ ఇన్స్టిట్యూట్ నుండి గోపి, హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి జి.రమేష్,బి.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి నాగరాజు, జనరల్ స్టడీస్ ఌ కరెంట్ అఫైర్స్ సబ్జెక్టు కొరకు ఆర్.సి. రెడ్డి ఇన్స్టిట్యూట్ నుండి సైదులు, తెలంగాణ హిస్టరీ సబ్జెక్టు కొరకు జయశంకర్ ఇన్స్టిట్యూట్ నుండి రవీందర్,జియోగ్రఫీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి వెంకట్ రెడ్డి,పాలిటి సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని శ్రీ షైన్ ఇన్స్టిట్యూట్ నుండి శ్రీనివాస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కొరకుహోహోహైదరాబాద్ లోని హెచ్.ఐ.పి. ఇన్స్టిట్యూట్ నుండి రాజు లను ఫ్యాకల్టీగా నియమించడం జరిగిందని తెలిపారు.ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 31వ తేదీన తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.8712538278, 9490906773 నెంబర్ల ద్వారా అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా సైతం వివరాల నమోదు జరుగుతుందని తెలిపారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ నగర్‌లో సీసీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన.



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆదర్శ నగర్ వార్డ్ నెం. 1లో ప్రాథమిక సౌకర్యాల అభివృద్ధి దిశగా మరో కీలక అడుగు పడింది. కాలనీ ప్రజల చిరకాల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్ చైర్మన్ మహమ్మద్ యూనస్ సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, ప్రజల అవసరాలను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి వార్డులో ప్రాథమిక సౌకర్యాల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన అన్నారు. ప్రారంభించిన అభివృద్ధి పనులను ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేసి, ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.నియోజకవర్గ సీనియర్ నాయకుడు డాక్టర్ సుధామ్ ఉజ్వల్ రెడ్డి, సీసీ రోడ్డు నిర్మాణ పనుల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వబడింది.జహీరాబాద్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి పురపాలక యంత్రాంగం నిరంతర ప్రయత్నాలు చేస్తోందని నాయకులు తెలిపారు. రోడ్ల పరిశుభ్రత, మురుగునీటి వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీరు మరియు ఇతర సమస్యలతో సహా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించడానికి చర్యలు తీసుకుంటున్నారు.మున్సిపల్ అధికారులు డి.ఇ. మహేష్ ఇ.ఇ. వెంకటేష్, జహీరాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ గౌర్, సిడిసి చైర్మన్ మోబిన్, వార్డు కౌన్సిలర్ రంగ అరుణ్ కుమార్, కౌన్సిలర్లు జహంగీర్, శ్రీ ధర్ రెడ్డి, అక్రమ్ నిజాముద్దీన్ అతీక్ హక్కానీ, సీనియర్ నాయకుడు శ్రీకాంత్ రెడ్డి, కాలనీ స్థానిక నాయకులు, కార్యకర్తలు, పలుకుబడి ఉన్న వ్యక్తులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ఎస్ఐఆర్ డ్రాఫ్టు ఓటర్ జాబితా పై ఎంపీడీవో శ్రీపతి బాబురావు అవగాహన



**జైపూర్, నేటిధాత్రి:** మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) శ్రీపతి బాపురావు గురువారం జైపూర్ మండలంలోని గంగిపల్లి, ఎల్కంటి, టేకుమట్ల గ్రామపంచాయతీలను సందర్శించారు.

ఆయా గ్రామపంచాయతీల్లో ప్రచురించిన ఎస్ఐఆర్ డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా గ్రామాల ప్రజలు డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో తమ పేర్లు,ఇతర వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని ఎంపీడీవో సూచించారు.

జాబితాలో పేర్లు నమోదు కాని వారు లేదా వివరాల్లో ఏవైనా తప్పులు ఉన్నట్లయితే సంబంధిత బీఎల్ఓలను సంప్రదించి సరిచేయించుకోవాలని తెలిపారు.అనంతరం ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని ఎంపీడీవో పరిశీలించారు.మంజూరైన ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకునేలా అవగాహన కల్పించాలని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణ పనులు వేగవంతం అయ్యేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ పర్యటనలో ఏఈ హౌసింగ్ కాంక్ష,టేకుమట్ల సర్పంచ్ బల్ల వెంకటేష్, ఉపసర్పంచ్ గోనె ప్రవీణ్, పంచాయతీ కార్యదర్శులు ఏ. సత్యనారాయణ,టి.శ్రీనివాస్, బీఎల్ఓలు సుజాత,సరిత తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతికతను విద్యార్థులు సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య...



**మంచిర్యాల, నేటిధాత్రి:** విద్యార్థులు సైన్స్ ను సృజనాత్మకంగా అర్థం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు సైన్స్ అంశాలను సృజనాత్మకంగా అర్థం చేసుకునేందుకు ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు.విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు సైన్స్ డ్రామా వంటి కార్యక్రమాలు మంచి వేదికలుగా నిలుస్తాయని తెలిపారు.ప్రకృతి పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు,కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) తదితర సమకాలీన అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటకాలను అభినందనీయమని తెలిపారు.జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బృందం రాష్ట్రస్థాయి సైన్స్ డ్రామా పోటీలకు అర్హత సాధించిందని తెలిపారు.జిల్లాలోని 11 మండలాల నుండి 22 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ జిల్లా స్థాయి పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు.అనంతరం పోటీలలో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు,పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక సరఫరా ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్‌కుమార్‌దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ ద్వారా చేపడుతున్న ఇసుక సరఫరా ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.

గురువారం జిల్లాలోని జైపూర్ లో గల వేలాల ఇసుక రీచ్ ని తహసిల్దార్ వనజ రెడ్డి తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుకను పారదర్శకంగా,అధికారికంగా అందించేందుకు ఎస్.ఎస్.ఎం.ఎం.ఎస్. వెబ్ సైట్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు నిర్ణీత గడువులోగా సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఇసుక అక్రమ రవాణాపై నిరంతరం పర్యవేక్షించాలని,ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, నిల్వ ఉంచినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.జాతీయ రహదారి 163 జి నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు పనులను పర్యవేక్షించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇళ్లపై ప్రభుత్వ నిర్లక్ష్యం



- కేసీఆర్ కట్టించిన ఇళ్లను పేదలకు ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది....
- హుజూరాబాద్ మీూా పాడి కౌశిక్ రెడ్డి....

**కమలాపూర్, నేటిధాత్రి:** కమలాపూర్ మండల కేంద్రంలో నిర్మించిన 394 డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే అర్హులైన పేదలకు కేటాయించాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కమలాపూర్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో సుమారు రూ.20 కోట్ల వ్యయంతో ఈ డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం చేపట్టారని, ఒక్కో ఫ్లాట్‌కు సుమారు రూ.5.04 లక్షల చొప్పున ఖర్చు చేశారని తెలిపారు. అదనంగా రోడ్లు, విద్యుత్, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక వసతుల కల్పన కోసం ఒక్కో ఇంటికి రూ.1.25 లక్షల చొప్పున మొత్తం సుమారు రూ.4.92 కోట్లను కూడా మంజూరు చేశారని గుర్తు చేశారు.ఇటీవల కమలాపూర్‌కు వచ్చిన హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్‌లు డబుల్ బెడ్రూం ఇళ్ల పంపిణీని ప్రారంభిస్తూ వారం రోజుల్లో లబ్ధిదారుల పేర్లు ప్రకటించి ప్రొసీడింగ్స్ అందజేస్తామని చెప్పారని, కానీ పది రోజులు గడిచినా ఇప్పటి వరకు లబ్ధిదారుల జాబితా విడుదల చేయకపోవడం, ప్రొసీడింగ్స్ ఇవ్వకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.లబ్ధిదారుల పేర్లు ప్రకటించినా వారు నివసించే పరిస్థితి ప్రస్తుతం లేదని, గృహ సముదాయాల్లో రోడ్లు పూర్తికాలేదని, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వలేదని, తాగునీటి సౌకర్యం లేదని, డ్రైనేజీ పనులు అసంపూర్తిగా ఉన్నాయని, అనేక ఇళ్లలో అద్దాలు పగిలిపోయాయని, బాత్రూమ్‌లు, తలుపులు కూడా సరిగా లేవని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజలను ఇళ్లలోకి పంపడం సరైన విధానం కాదన్నారు. కమలాపూర్‌తో పాటు గూడూరు, మరిపల్లిగూడెం ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని తెలిపారు.కేసీఆర్ నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రులు ఆయన పేరును ప్రస్తావించకపోవడం బాధాకరమన్నారు. ఇళ్లను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వమేనని, ఆ విషయాన్ని ప్రజలకు చెప్పకుండా రాజకీయాలు చేయడం సరికాదని అన్నారు.డబుల్ బెడ్రూం ఇళ్ల కేటాయింపులో భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయని, లక్షల రూపాయలు డిమాండ్ చేస్తున్నారనే ఆడియోలు కూడా బయటకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి, అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.డబుల్ బెడ్రూం ఇళ్లు నిజమైన పేదల కోసమే నిర్మించారని, ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు మాత్రమే కేటాయించాలని, అనర్హులకు ఇళ్లు కేటాయించినట్లు తేలితే ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ల పెంపు, మహిళలకు ప్రకటించిన హామీలు, ఇతర సంక్షేమ పథకాల అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను ప్రశ్నించేందుకు తనను ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తన బాధ్యత అని అన్నారు. కమలాపూర్‌లోని 394, గూడూరులోని 50, మరిపల్లిగూడెంలోని డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల జాబితాలను వెంటనే ప్రకటించి, ప్రొసీడింగ్స్ అందజేసి, మౌలిక వసతులు పూర్తి చేసి ఇళ్లను అప్పగించాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో లబ్ధిదారులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగుతామని, ప్రభుత్వం ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే బీఆర్ఎస్ పార్టీ తరపున పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ రాజ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణరావు, కమలాపూర్ మండల సీనియర్ నాయకులు, పీఏసీఎస్ చైర్మన్ సంపత్‌రావు, తక్కలపల్లి సత్యనారాయణరావు, ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటీసీలు నవీన్, లక్ష్మణ్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజేష్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**ఆళ్ళపల్లి, నేటిధాత్రి:** మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో భారత మాజీ ప్రధాని, 'భారతరత్న' స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సుతారి రమాదేవి, ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్‌లు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుతారి రమాదేవి మాట్లాడుతూ భారతదేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికి, సమాచార రంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. ఉపసర్పంచ్ వగలబోయిన సతీష్ ప్రసంగిస్తూ 73, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసి, స్థానిక సంస్థల్లో మహిళలకు, యువతకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత ఆయనకే దక్కుతుందని గుర్తు చేశారు . దేశ నిర్మాణంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రతి ఒక్కరూ రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజనులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.9 కోట్లతో డబుల్ రోడ్డుకు శంకుస్థాపన



## ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి...

**కోదాడ, నేటిధాత్రి:** రామలక్ష్మీపురంలో మిర్యాలగూడ కోదాడ పీడబ్ల్యూడీ రోడ్డు నుంచి హుజూర్‌నగర్ బైపాస్ వరకు 4 కిలోమీటర్ల మేర డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రూ.9 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ రహదారి నిర్మాణంతో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని తెలిపారు. పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తైతే పరిసర ప్రాంత ప్రజల ప్రయాణాలు వేగవంతం, సులభం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు, మండల పార్టీ అధ్యక్షుడు శరభేశ్వరరావు, ఉపాధ్యక్షుడు సీతారాంరెడ్డి, గ్రామ సర్పంచ్ గంగిరెడ్డి తులిశమ్మ కన్నారెడ్డి, రాష్ట్ర కౌలు రైతు ఉపాధ్యక్షుడు అన్నెం పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, రామాలయం చైర్మన్ సుబ్బారెడ్డి, వైస్ చైర్మన్ నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సుభాష్ రెడ్డి, చిన్న వెంకటరెడ్డి, ఉప సర్పంచ్ సీతారాములు, రైతులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు

## ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం




పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" " శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ " ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
" యూట్యూబ్ ఛానల్ " కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

**సంప్రదించవలసిన చిరునామా..**

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**

# ఆరోగ్య ధాత్రి

## రోజూ ఖర్జూరం తింటే జరిగేదేంటి?

ఖర్జూరాన్ని సహజంగా డ్రై ఫ్రూట్స్ లో భాగంగా తీసుకుంటారు. తీపి రుచిని కలిగిన కారణంగా దీన్ని తినడానికి అందరూ ఇష్టపడతారు. వీటిలో పోషకాలు, ఫైబర్, విటమిన్లు పుష్కలంగా ఉన్న కారణంగా బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుస్తాయి. అయితే ఖర్జూరాలను అప్పుడప్పుడు తినడమే తప్ప రోజూ తినేవారు తక్కువగానే ఉంటారు. ప్రతిరోజూ ఖర్జూరాలను తినడం వల్ల కింది ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి.

### పోషకాలకు పవర్ హౌస్..

ఖర్జూరాలలో విటమిన్-బి, కె సమృద్ధిగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, రాగి వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఫైబర్‌తో సహా బోలెడు పోషకాలు ఇందులో ఉంటాయి. ఖర్జూరాలను రోజూ తీసుకోవడం వల్ల శరీరానికి కావలసిన పోషకాలను సులువుగా భర్తీ చేయవచ్చు.

### ఎనర్జీ బూస్టర్..

ఖర్జూరాలు గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్‌లతో సహా వివిధ చక్కెరలతో నిండి ఉంటాయి. ఇవి తక్షణ శక్తిని ఇస్తాయి. పగటిపూట తక్షణ శక్తి అవసరమయ్యే వ్యక్తులకు ప్రాసెస్ చేయబడిన ఆహారాలకంటే ఖర్జూరాలు ది బెస్ట్ ఎంపిక. ఖర్జూరాలలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి, ఇది చక్కెర గ్రహించే సామర్థ్యాన్ని నియంత్రిస్తుంది. శరీరంలో అకస్మాత్తుగా చక్కెర స్థాయి పెరగడం, తగ్గడం జరగదు.

### ఎముకల ఆరోగ్యం..

ఖర్జూరంలో భాస్వరం, మెగ్నీషియం, కాల్షియం ఉంటాయి, ఇవన్నీ ఎముకల ఆరోగ్యానికి దోహదం చేస్తాయి. ఖర్జూరాలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బలమైన, ఆరోగ్యకరమైన ఎముకలు ఏర్పడటమే కాకుండా బోలు ఎముకల వ్యాధి ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది..

ఫైబర్ కంటెంట్ మెరుగ్గా ఉన్న కారణంగా జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ప్రేగు కదలికలను చురుగ్గా ఉంచడం ద్వారా మలబద్ధకాన్ని నివారించడంలోనూ, ఆరోగ్యకరమైన గట్ మైక్రోబయోటాకు మద్దతు ఇవ్వడంలోనూ సహాయపడుతుంది. వీటిని రోజూ తింటే పోషకాల గ్రహించే సామర్థ్యం పెరుగుతుంది. శరీరంలో వ్యర్థాలు తొలగిస్తుంది.

### యాంటీఆక్సిడెంట్ పవర్‌హౌస్..

శరీర కణాలకు నష్టం చేకూర్చే ఫ్రీ రాడికల్స్ తో పోరాడే శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఖర్జూరంలో ఉంటాయి. ఇవి గుండె జబ్బులు, క్యాన్సర్, అల్జీమర్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి.



### గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది..

ఖర్జూరాలలో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. ఈ కారణంగా రక్తపోటును నియంత్రించడంలో ఇవి సహాయపడతాయి. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. పొటాషియం రక్త నాళాలను ఆరోగ్యంగా ఉంచి రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

కృత్రిమ చక్కెరలకు ప్రత్యామ్నాయం..

సహజ చక్కెరలు కలిగి ఉన్న కారణంగా ఖర్జూరాలు శుద్ధి చేసిన చక్కెరలకు ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తాయి. ఖర్జూరంలోని సహజ చక్కెరలు ఫైబర్‌తో కలిసి ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరగకుండా నియంత్రిస్తాయి. కృత్రిమ చక్కెరలకు బదులుగా వివిధ తీపి ఆహారాల తయారీలో ఖర్జూరాలను ఉపయోగించవచ్చు.

(గమనిక: ఇది ఆరోగ్య నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న అంశాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్యం గురించి ఏవైనా సందేహాలుంటే వైద్యులను సంప్రదించడంల మంచిది.


## 2024లో అత్యుత్తమ ఆహారం ఇదే..!



గ్రీస్, ఇటలీ, క్రొయేషియా, టర్కీ, స్పెయిన్, మొరాకో సహా మధ్యతరహా ప్రాంత వాసులు అనుసరించే ఆహార పద్ధతులు ఎంతో ఆరోగ్యకరంగా, పోషకాల గనిగా రుచికరంగా ఉంటాయనే పేరుంది. అందుకే వరుసగా ఏడోసారి మద్యధరా తరహా ఆహారం 2024లో అత్యంత ఆరోగ్యకరమైన ఆహారంగా నిపుణుల ప్యానెల్ ఏడో సారి ఎంపిక చేసిందని యూఎస్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ వెల్లడించింది.

మద్యధరా ప్రాంతంలో భిన్న ఆహారాలను ప్రజలు తీసుకుంటుండగా ప్రధానంగా హెూల్ గ్రెయిన్స్, బీన్స్, నట్స్, ఎక్స్ట్రా వర్జిన్ ఆయిల్ నుంచి చేసే అసంతృప్త కొవ్వులు, సీఫడ్ వంటి ఆహారాన్ని అధికంగా తీసుకుంటారు. మొక్కల ఆధారిత ఆహారాన్ని ఎక్కువగా వినియోగిస్తారు. మద్యధరా తరహా ఆహారంతో హృద్రోగ ముప్పు, టైప్ 2 మధుమేహ ముప్పు తగ్గి జీవన ప్రమాణాలను మెరుగుపరిచి దీర్ఘాయువు సాధ్యమవుతుందని పలు అధ్యయనాలు వెల్లడించాయి. మద్యధరా తరహా ఆహారంలో ప్లేట్‌లో పలు రకాల ఆహార పదార్థాలను వడ్డించి ఆరగిస్తారు. వారానికి రెండుసార్లు సీఫుడ్ తీసుకుంటారు. పౌల్ట్రీ, ఎగ్స్, వెన్న, యోగర్ట్ మితంగా తీసుకుంటారు. రెడ్ మీట్, స్వీట్లు అరుదుగా తింటారు. అప్పుడప్పుడూ రెడ్ వైన్ తీసుకుంటారు. సోడియం, షుగర్, ప్రాసెస్డ్ ఆహార పదార్థాలను బాగా తగ్గించి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులను అధికంగా తీసుకుంటారు.

## వాకింగ్ చేస్తున్నారా ..
## ఈ 5 తప్పులు చేయకండి..!



వాకింగ్ చాలా సులువుగా ఎవరైనా చేయగలిగే వ్యాయామం. దీన్ని కార్డియో వ్యాయామాలలో ఒకటిగా పరిగణిస్తారు. దీర్ఘకాలం వాకింగ్ చేసేవారిలో అధిక బరువు, రక్తపోటు నియంత్రణలో ఉంటాయి. గుండె ఆరోగ్యం మెరుగవుతుంది. కానీ చాలామందికి వాకింగ్ రూల్స్ తెలియవు. నడుస్తున్నాం కదా.. ఆరోగ్యంగా ఉంటాంలే అనే అపోహలో ఉంటారు. కానీ వాకింగ్ చేసే చాలామందికి తెలియని విషయాలున్నాయి. తమకు తెలియకుండానే 5 పొరపాట్లు చేస్తుంటారు. వీటి కారణంగా చాలా నష్టాలు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇంతకీ వాకింగ్ చేసేటప్పుడు చేయకూడని పొరపాట్లేమిటో తెలుసుకుంటే..

### నడిచే స్థలం.. సమయం

వాకింగ్ కు మంచి స్థలం, సమయం ముఖ్యం. పార్క్ లు, ఇంటి బయట తోట, పచ్చని వాతావరణం, సహజ కాంతి ఉండే ప్రదేశాలలో వాకింగ్ చెయ్యాలి. నగరాల్లో నివసించేవారు సూర్యుడు ఉదయించాక వాకింగ్ చేయడం మంచిది. 7గంటల లోపు వాతావరణంలో కాలుష్యం స్థాయిలు ఎక్కువ ఉంటాయట.

### సౌకర్యం

వాకింగ్ షూస్, దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. బరువు లేని షూస్, నడవడానికి సౌకర్యవంతమైన దుస్తులు ఎంపిక చేసుకోవాలి. కాళ్లకు సపోర్ట్ గా, అరికాళ్లు వంగడానికి సౌకర్యవంతంగా ఉన్న షూస్ ఎంచుకోవాలి.

### వాకింగ్ ముందు.. తరువాత..

నేరుగా వాకింగ్ కు వెళ్లకూడదు. నడకకు 15-20 నిమిషాల ముందు నీరు త్రాగాలి. నడుస్తూ నీళ్లు తాగకూడదు. దీనివల్ల శరీరంలో నీరు, లవణాల బ్యాలెన్స్ తప్పుతుంది. నడకకు ముందు వార్మప్, నడిచిన తరువాత వార్మెట్ కావాలి. శరీరాన్ని రిలాక్స్ చేసుకోవాలి. దీనివల్ల కండరాల నొప్పులు, ఎముకల సమస్యలు నివారించవచ్చు.

### ఎలా నడవాలంటే..

సరైన భంగిమలో నడవకపోతే మోకాళ్లు, చీలమండల నొప్పులు సులభంగా వస్తాయి. వెన్ను నిటారుగా, గడ్డంపైకి లేపి స్ట్రైట్ గా నడవాలి. భుజాలు వంచి ఎప్పుడూ నడవకూడదు. ఇలా చేస్తే ఊపిరితిత్తులలో గాలి ప్రవాహం మందగిస్తుంది. ఇది వాకింగ్ చేసేటప్పుడు తొందరగా అలసిపోయేలా చేస్తుంది.

### వేగం

వేగంగా వాకింగ్ చేసేటప్పుడు చిన్నచిన్న అంగలు వేస్తూ వేగంగా నడవాలి. అదే మెల్లిగా వాకింగ్ చేసేటప్పుడు పెద్ద అంగలు వేస్తూ నడిచినా ఏమీ కాదు. లేకపోతే మోకాళ్ల మీద ప్రభావం పడి సమస్యలు వస్తాయి.

(గమనిక: ఇది ఫిట్నెస్ నిపుణులు, వైద్యులు పలుచోట్ల పేర్కొన్న కథనాల ఆధారంగా రూపొందించబడిన కథనం. ఆరోగ్య సమస్యలేమైనా ఉంటే వైద్యులను సంప్రదించడం మంచిది





## సెలబ్రిటీలు ఫాలో అయ్యే ట్రిక్ ఇది

### భోజనం తరువాత ఈ ఒక్క పని చేస్తే..!

సెల్రిటీలను చూసినప్పుడల్లా వారి శరీర సౌష్టవం విషయంలో ఆశ్చర్యపోతుంటాం. ముఖ్యంగా హీరోయిన్ల విషయంలో ఇది మరికాస్త ఎక్కువగానే ఉంటుంది. అసలు వారు ఏమైనా తింటారా? లేదా? అలా సన్నగా నాజూగ్గా ఎలా ఉంటారో అనే సందేహం కూడా వస్తుంది. సెలబ్రిటీలు కూడా తమకు ఇష్టమైన ఆహారాన్ని ఆస్వాదిస్తారు. కానీ తమ శరీరంలో కొవ్వు పెరగకుండా ఉండటానికి, ఆహారం జీర్ణం కావడానికి, ఇతర ఉదర సంబంధ సమస్యలు రాకుండా ఉండటానికి ఫిట్ నెస్ ట్రైనర్ సహాయం తీసుకుంటారు. అలియా భట్, కరీనా కపూర్, దీపికా పదుకొణె, అనన్య పాండే మొదలైన బాలీవుడ్ భామలకు ఫిట్ నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్షుక పర్వాణి ఓ ట్రిక్ షేర్ చేశారు. దీని గురించి పూర్తిగా తెలుసుకుంటే..

సెలబ్రిటీలు తమ శరీర సౌష్టవం పట్ల చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. ఒళ్లు పెరగకుండా ఉండటానికి ఫిట్నెస్ ట్రైనర్ల సహాయంతో ఎప్పటిప్పుడు కేలరీలను బర్న్ చేస్తుంటారు. ప్రముఖ సెలబ్రిటీలకు ఫిట్నెస్ ట్రైనర్ గా పనిచేసిన అన్షుక పర్వాణి భోజనం తరువాత చేసే అద్భుతమైన యోగా ఆసనం గురించి ఇన్స్టాగ్రామ్ లో వివరించారు. బోజనం తరువాత వజ్రాసనం వేయడం వల్ల మంచి ఫలితాలుంటాయని అంటున్నారు.

మోకాళ్ళ మీద కూర్చుని పాదాల మడమల మీద పిరుదులు ఆనించి కూర్చోవడాన్ని వజ్రాసనం అని అంటారు. ఈ భంగిమలో కూర్చోవడం వల్ల తిన్న ఆహారం బాగా జీర్ణమవుతుంది. ప్రేగు ఆరోగ్యం బాగుంటుంది. అదే విధంగా మహిళలలో ఋతుచక్రం, మానసిక ఆరోగ్యం సక్రమంగా ఉండటానికి ఈ ఆసనం సహాయపడుతుంది. భోజనం చేసిన తరువాత ఈ ఆసనం ఫాలో అయితే పై ప్రయోజనాలు చేకూరతాయి. కేవలం వజ్రాసనం మాత్రమే కాకుండా వజ్రాసనంలో కూర్చున్నప్పుడు పోషణ ముద్ర వెయడం వల్ల మరిన్ని లాభాలుంటాయి. ఈ ముద్ర వేయడానికి కుడి చేతి బొటనవేలు, చూపుడు వేలు, మధ్యవేలు మూడింటిని కలిపి ఉంచాలి. ఎడమ చేతి బొటన వేలు, మధ్యవేలు, ఉంగరపు వేలు మూడింటిని కలిపి ఉంచాలి. చలికాలంలో ఆహారం చాలా నెమ్మదిగా ఉంటుంది. వజ్రాసనంలో కూర్చుని ఈ ముద్రలు ప్రాక్టీస్ చేస్తే ఆహారం బాగా జీర్ణమవుతుంది. దీన్ని 3 నిమిషాలతో మొదలుపెట్టి 15 నిమిషాల వరకు ఎంతసేపు అయినా వేయవచ్చు.

## చలికాలంలో జ్యూసులు తాగడం మంచిదేనా? ఆయుర్వేదం ఏం చెబుతోందంటే..!

చలికాలంలో కనీసం మంచినీళ్లు కూడా ఎక్కువగా తాగబుద్దేయదు. వెచ్చని వాతావరణంలో ఉండాలని, వెచ్చని ఆహారాలు తీసుకోవాలని కోరుకుంటారు. కానీ ఆరోగ్య స్పృహ ఉన్నవారు మాత్రం సీజన్ తో సంబంధం లేకుండా పచ్చి కూరగాయలు, జ్యూసులు తాగుతారు. ఇది ఆరోగ్యానికి మంచిదేనా అంటే కాదని చెబుతోంది ఆయుర్వేదం. చలికాలంలో జ్యూసులు ఎందుకు తాగకూడదు? ఆరోగ్యం కోసం ఏ జ్యూసులు తాగితే మంచిది? ఆయుర్వేదం ఏం చెబుతోంది? పూర్తిగా తెలుసుకుంటే..

ఆయుర్వేదం ప్రకారం చలికాలంలో జీర్ణవ్యవస్థ బలహీనపడుతుంది. జ్యూస్ తాగడం వల్ల అలసట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. జ్యూసులలో విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉన్నా సరే.. ఏవి పడితే అవి తాగకూడదు. చలికాలానికి మాత్రమే నిర్ధేశించిన జ్యూసులను తీసుకోవడం మంచిది. జ్యూసులలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరంలో చక్కెర నిల్వలు పేరుకుపోయేలా చేస్తుంది. చాపకింద నీరులా బరువు పెరగడానికి కూడా కారణం అవుతుంది. అందుకే చలికాలంలో ఎక్కువగా జ్యూసులు తాగకూడదు. పైగా ఇవి కూలింగ్ ఎఫెక్ట్ ఇస్తాయి. వీటిని తాగితే దగ్గు, జలుబు, అజీర్ణం, వాంతులు వంటి సమస్యలొస్తాయి. అందుకే చలికాలంలో కింద పేర్కొన్న జ్యూసులు మాత్రమే మితంగా తాగాలి.

ఆరెంజ్ జ్యూస్..

ఆరెంజ్ జ్యూస్ లో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. చలికాలంలో జలుబు, ఫ్లూ వంటి సమస్యలతో పోరడడానికి సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు వాపులు తగ్గించడంలోనూ, గుండెను ఆరోగ్యంగా ఉంచడంలోనూ సహాయపడతాయి.

క్రాన్బెర్రీ జ్యూస్.

క్రాన్బెర్రీ జ్యూస్ దానిమ్మ జ్యూస్ లా ముదురు ఎరుపు రంగులో ఉంటుంది. ఇది జీర్ణక్రియను పెంచుతుంది. కడుపులో మంట తగ్గిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటం వల్ల శరీరంలో టాక్సిన్లు తొలించడంలో సహాయపడుతుంది. ఇన్ఫెక్షన్ ప్రమాదాల నుండి రక్షిస్తుంది.

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ జ్యూస్ (ఎబిసి)

ఆపిల్, బీట్ రూట్, క్యారెట్ మూడు కలిపి జ్యూస్ చేసుకుని తాగితే ఆరోగ్యానికి బోలెడు ప్రయోజనాలు ఉంటాయి. ఈ జ్యూస్ లో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఐరన్, మెగ్నీషఇయం, పొటాషియం, ఫోలెట్ వంటి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి.






# యువతను ఓటు బ్యాంకుగా కాదు- దేశ నిర్మాణ శక్తిగా చూడాలి

●విద్య, ఉపాధి, సామాజిక భద్రతకు సమగ్ర విధానం తీసుకురావాలి-భావశీడ్ల పెల్లి యుగంధర్

కరీంనగర్, నేటిధాత్రి:
యువత, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సమగ్ర యువజన విధానాన్ని అమలు చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి భావండ్లపల్లి యుగంధర్ పిలుపునిచ్చారు. ఏఐవైఎఫ్ కరీంనగర్ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం బద్దం ఎల్లారెడ్డి భవన్లో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు పోలోజు రంజిత్ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి భావండ్ల పెల్లి యుగంధర్ మాట్లాడుతూ దేశ జనాభాలో యువత శాతం అధికంగా ఉన్నప్పటికీ వారికి నాణ్యమైన విద్య, శాశ్వత ఉపాధి, అందుబాటు వైద్యం, నైపుణ్యాభివృద్ధి, సామాజిక భద్రత కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి స్పష్టమైన వార్షిక క్యాలెండర్, పెండింగ్ నియామకాల పూర్తి, జిల్లాల వారీగా పరిశ్రమల ఏర్పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు ప్రైవేట్, కాంట్రాక్ట్, గిగ్ రంగాల్లో పనిచేస్తున్న యువతకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలని కోరారు. యువత, విద్యార్థులపై పెరుగుతున్న ఆర్థిక భారం, ఫీజుల సమస్యలు, పరీక్షల నిర్వహణలో జాప్యం, పేపర్ లీకులు, నిరుద్యోగ పోటీ పరీక్షల కోసం ఖరీదైన కోచింగ్‌పై ఆధారపడాల్సిన పరిస్థితిని ప్రభుత్వం ముగించాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఉచిత పోటీ పరీక్షల కోచింగ్ కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు, నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, విద్యార్థి హాస్టళ్లు ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులను బలోపేతం చేయాలని సూచించారు. కరీంనగర్ జిల్లాలో వ్యవసాయం, నీటి వనరులు, పరిశ్రమలు, సేవారంగం ఆధారంగా స్థానిక ఉపాధిని విస్తరించి యువత హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితిని మార్చాలని కోరారు. యువతను ఎన్నికల సమయంలో మాత్రమే గుర్తు చేసుకునే రాజకీయాలకు ముగింపు పలకాలన్నారు. యువత ప్రశ్నలకు సమాధానం చెప్పే పాలన కావాలని ,విద్య, ఉపాధి, సామాజిక న్యాయం హామీలు కాదని - అవి యువత హక్కులు అని స్పష్టం చేశారు. సెప్టెంబర్ 8, 9, 10 తేదీలలో యాదగిరిగుట్టలో జరిగే ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలను విజయవంతం చేయాలని, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈఆఫీస్ బేరర్ సమావేశంలో ఏఐవైఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కసిబోసుల సంతోస్ చారి, ఉపాధ్యక్షులు చంచల మురళి, సహాయ కార్యదర్శులు కాల్వ శ్రీనివాస్ యాదవ్, చెంచల రవి, కోశాధికారి పెనుమల్ల విజయభాస్కర్, జువ్వాజి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక సాంకేతిక విప్లవానికి ఆద్యుడు రాజీవ్ గాంధీ : నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు, నేటిధాత్రి:
మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆధునిక సాంకేతిక విప్లవానికి పునాది వేశారని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. చిట్కుల్‌లో రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సైన్స్, టెలికాం, కంప్యూటర్ రంగాల్లో రాజీవ్ గాంధీ తీసుకొచ్చిన సంస్కరణలే భారత్ సాంకేతిక అభివృద్ధికి బాటలు వేశాయని తెలిపారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుడి ఆశయాలు చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. రాజీవ్ గాంధీ స్ఫూర్తితో సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గోపాల్, దస్తగిరి, రాఘవేంద్ర, నారాయణదాసు, సంపత్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్రెగుట్టలపై జాతీయ జెండా రెపరెపలు.. ములుగు జిల్లా పోలీసుల కుటుంబాల్లో మాత్రం కన్నీళ్లు.!

**ములుగు పోలీసుల ధైర్యానికి సలాం.. 27 నెలల పెండింగ్ భత్యాలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలి.!**

●కర్రెగుట్టలను కాపాడిన ఖాకీ.. పిల్లల ఫీజుల కోసం ఆవేదన.!
●ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలను కాపాడిన ఖాకీ కుటుంబాల కన్నీళ్లను ప్రభుత్వం ఎప్పుడు తుడుస్తుంది.!?







ములుగు జిల్లా, నేటిధాత్రి:
ములుగు జిల్లా అంటే అడవులు. ములుగు జిల్లా అంటే కర్రెగుట్టలు.. ఒకప్పుడు మావోయిస్టుల కదలికలతో భయాందోళనకు గురైన ఆ ప్రాంతాల్లో ఈ రోజు జాతీయ జెండా గర్వంగా రెపరెపలాడుతోందని, ఆ మార్పు వెనుక ఎన్నో ఏళ్లుగా ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహించిన ములుగు జిల్లా పోలీసుల ధైర్యం, త్యాగం, నిరంతర శ్రమ ఎంతో ఉందని, ఇది జగమెరిగిన సత్యం అని చెప్పవచ్చును.
కర్రెగుట్టల అడవుల్లో అడుగడుగునా ప్రాణహాని ఉన్నా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగిన పోలీసులే, ఇప్పుడు తమ కుటుంబాల అవసరాల కోసం ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నారని ములుగు జిల్లా పోలీసులకు గత 27 నెలలుగా ప్రయాణ భత్యాలు పెండింగ్‌లో ఉండటం పోలీసు కుటుంబాల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతుందని, పాఠశాలలు ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా పిల్లల పాఠశాల ఫీజులు చెల్లించేందుకు అవసరమైన డబ్బు కోసం కుటుంబాలు ఎదురుచూస్తున్నారని, నెలనెలా వచ్చే జీతం పెరిగిన నిత్యావసర ధరలు, ఇంటి ఖర్చులు, రుణ వాయిదాలకే సరిపోని పరిస్థితుల్లో అదనంగా రావాల్సిన ప్రయాణ భత్యాలు కూడా అందకపోవడంతో కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతోందని ఆవేదన చెందుతున్నారు.

### కర్రెగుట్టల్లో మందుపాతరలను ఎదుర్కొన్న ధైర్యం - ఇంట్లో పిల్లల ఫీజుల ముందు మాత్రం ఆవేదన.!

మావోయిస్టులు అమర్చిన మందుపాతరలను గుర్తించి తొలగించడం, అడవుల్లో ప్రాణాలకు తెగించి విధులు నిర్వహించడం ములుగు జిల్లా పోలీసుల ధైర్యసాహసాలకు నిదర్శనం. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు తమ ప్రాణాలను సైతం లెక్కచేయని పోలీసులు విధి ముగించుకుని ఇంటికి వచ్చిన తర్వాత తమ పిల్లల పాఠశాల ఫీజులు, ఇంటి ఖర్చుల గురించి ఆలోచించాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రజల కోసం ప్రాణాలను పణంగా పెట్టిన చేతులకు, తమ పిల్లల ఫీజుల కోసం డబ్బు ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూడాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని చెప్పవచ్చును. తెలంగాణ రాష్ట్రం నక్సలిజం రహిత రాష్ట్రంగా నిలవడంలో ములుగు జిల్లా పోలీసుల పాత్ర అత్యంత కీలకం. మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు భద్రత కల్పిస్తూ, అడవుల్లో ప్రమాదకర పరిస్థితులను ఎదుర్కొంటూ, మావోయిస్టు ప్రభావాన్ని అరికట్టడంలో పోలీసులు అందించిన సేవలు చరిత్రలో నిలిచిపోయేలా ఉన్నాయని, కర్రెగుట్టలపై ఈ రోజు జాతీయ జెండా రెపరెపలాడుతుంటే, ఆ జెండా నీడలో ములుగు పోలీసుల కుటుంబాలు కూడా గౌరవంగా, భద్రంగా జీవించాలని ఆశిద్దాం.

### ఆరు విడతల కరువు భత్యాలు కూడా పెండింగ్‌లోనే:

ఇప్పటికే ప్రభుత్వం ఆరు విడతల కరువు భత్యాలను పెండింగ్‌లో ఉంచడంతో కానిస్టేబుల్ నుంచి పైస్థాయి అధికారి వరకు ప్రతి నెలా సుమారు రూ.6,000 నుంచి రూ.12,000 వరకు ఆదాయ నష్టం ఎదురవుతోందని పోలీసు కుటుంబాలు నోట వినిపిస్తున్న మాట అని చెప్పవచ్చును. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకూ పెరుగుతున్నాయి, పిల్లల చదువుల ఖర్చులు పెరుగుతున్నాయి, రుణ వాయిదాలు తప్పడం లేదు, ఇంటి అవసరాలు తగ్గడం లేదు, ఇలాంటి సమయంలో రావాల్సిన ప్రయాణ భత్యాలు, కరువు భత్యాలు నెలల తరబడి పెండింగ్‌లో ఉండటంతో కుటుంబ పోషణ మరింత కష్టంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పోలీసుల త్యాగాలకు గుర్తింపు మాటల్లో కాదు - చేతల్లో కావాలి.

ములుగు జిల్లాలో శాంతిభద్రతలు కాపాడేందుకు, ప్రజలకు రక్షణ కల్పించేందుకు, అడవుల్లో ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్న పోలీసుల సంక్షేమాన్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పరిగణించాల్సిన అవసరం ఉందని. కర్రెగుట్టలను కాపాడిన పోలీసులను ప్రభుత్వం మరవకూడదని, ప్రజలను కాపాడిన పోలీసు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉండకూడదని, జాతీయ జెండాకు గౌరవం తెచ్చిన పోలీసులకు ప్రభుత్వం గౌరవం ఇవ్వాల్సిన ఖచ్చితత్వాన్ని మరువకూడదు. అందుకే ములుగు జిల్లా పోలీసులకు గత 27 నెలలు'గా పెండింగ్'లో ఉన్న ప్రయాణ భత్యాలను వెంటనే విడుదల చేయడంతో పాటు, ఆరు విడతల కరువు భత్యాలను కూడా సకాలంలో చెల్లించాలని, పోలీసు కుటుంబాలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయని, కర్రెగుట్టలపై జాతీయ జెండా ఎగరడానికి తమ ప్రాణాలను పణంగా పెట్టిన పోలీసుల కుటుంబాల్లో ఇక కన్నీళ్లు కాదు.! భరోసా కనిపించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.



అచ్చునూరి కిషన్.
అనాలిస్ట్ - ములుగు జిల్లా.
ఫోన్ నెంబర్: 9000986761.

# అమరధామం అస్తవ్యస్తం..

**ప్రజా విశ్రాంతి కేంద్రం పంచాయతీలకు అడ్డాగా మారిందా?**



అపరిశుభ్రమైన సులబ్ కాంప్లెక్స్ పరిసరాలు



పిచ్చిమొక్కలతో నిండిన లోపలి పరిసరాలు

●బహిరంగ ధూమపానం,పంచాయతీలతో ప్రశాంతతకు భంగం
●ఓపెన్ జిమ్ ఫ్లోరింగ్ దెబ్బతిన్నా.. మరమ్మతులు శూన్యం
●సులబ్ కాంప్లెక్స్ మోటార్ ఖరాబు.. నీటికి ఇబ్బందులు
●అమరధామం ముందు మురికి కాలువతో దుర్వాసన..దోమల బెడద

పరకాల,నేటిధాత్రి
పట్టణ ప్రజలు ఉదయం,సాయంత్రం వేళల్లో వాకింగ్,వ్యాయామం,యోగా చేసుకోవడంతో పాటు కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడిపేందుకు మున్సిపాలిటీ అభివృద్ధి చేసిన పరకాల అమరధామం నిర్వహణ లోపాలతో తన అసలు లక్ష్యానికి దూరమవుతోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బహిరంగ ధూమపానం,గుంపులుగా చేరి పంచాయతీలు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు,ఓపెన్ జిమ్ ఫ్లోరింగ్ దెబ్బతినడం,సులభ్ కాంప్లెక్స్‌లో నీటి సమస్య,సిబ్బంది అందుబాటులో లేకపోవడం,పరిసరాల్లో చెత్త పేరుకుపోవడం వంటి సమస్యలు సందర్శకులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.

### బహిరంగ ధూమపానం పంచాయతీలతో ప్రశాంతతకు భంగం

ప్రశాంతంగా గడిపేందుకు ప్రజలు వచ్చే అమరధామంలో కొంతమంది గుంపులుగా చేరి గంటల తరబడి కాలక్షేపం చేయడంతో పాటు వ్యక్తిగత,స్థానిక వివాదాలకు సంబంధించిన పంచాయతీలు నిర్వహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.కొన్నిసార్లు వాగ్వాదాలు చోటుచేసుకుంటున్నాయని,దీంతో మహిళలు,చిన్నారులు,వృద్ధులు,కుటుంబ సభ్యులతో వచ్చే సందర్శకులు అసౌకర్యానికి గురవుతున్నారని చెబుతున్నారు.అదేవిధంగా కొందరు బహిరంగంగా ధూమపానం చేస్తున్నారని,దీంతో వాకింగ్,వ్యాయామం చేసేవారితో పాటు చిన్నారులు,వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు.ప్రజా ప్రదేశాల్లో నిబంధనలు అమలయ్యేలా అధికారులు పర్యవేక్షణ పెంచాలని కోరుతున్నారు.

### అసాంఘిక కార్యకలాపాలపై ఆరోపణలు

అమరధామంలో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు.ఈ అంశంపై పోలీసులు,సంబంధిత అధికారులు వాస్తవ పరిస్థితులను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.ముఖ్యంగా సాయంత్రం వేళల్లో పర్యవేక్షణ పెంచితే మహిళలు,వృద్ధులు,కుటుంబాలతో వచ్చే సందర్శకులకు భద్రతపై భరోసా ఉంటుందని అంటున్నారు.

### ఓపెన్ జిమ్‌కు మరమ్మతులు ఎప్పుడు?

ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లోని రబ్బరు ఫ్లోరింగ్ అనేక చోట్ల దెబ్బతింది.ఈ సమస్యపై గతంలోనే కథనం ద్వారా అధికారుల దృష్టికి తీసుకువచ్చినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన కనిపించలేదని స్థానికులు వాపోతున్నారు.సమస్య వెలుగులోకి వచ్చినా మరమ్మతులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దెబ్బతిన్న ఫ్లోరింగ్‌తో వ్యాయామం చేసే వారికి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని,చిన్న సమస్య పెద్ద ప్రమాదానికి దారితీయకముందే అధికారులు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

### సులభ్ కాంప్లెక్స్‌లో సౌకర్యాలు కరువు

అమరధామం పక్కనే ఉన్న సులభ్ కాంప్లెక్స్ నిర్వహణపైనా సందర్శకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.మరుగుదొడ్లను వినియోగించేందుకు వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.

### మోటార్ ఖరాబు..డ్రమ్ముల్లో నీరు

సులభ్ కాంప్లెక్స్‌లో నీరు రావడం లేదని అడిగితే మోటార్ ఖరాబైందని అక్కడ పనిచేసే వ్యక్తి చెబుతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు.ప్రస్తుతం డ్రమ్ముల్లో నీటిని పట్టి ఉంచుతున్న పరిస్థితి ఉందని చెబుతున్నారు.అయితే డ్రమ్ముల్లో నీటిని నిల్వ చేయడం ద్వారా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని,మోటార్‌ను మరమ్మతు చేసి సక్రమమైన నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు.

### ఖాళీ ప్రదేశంలో మలమూత్ర విసర్జనలు

సులభ్ కాంప్లెక్స్‌లో నీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడంతో కొందరు పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో మలమూత్ర విసర్జన చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీంతో ఆ ప్రాంతంలో అపరిశుభ్రతతో పాటు దుర్వాసన నెలకొంటోందని,దోమల బెడద కూడా పెరుగుతోందని చెబుతున్నారు.కుటుంబాలతో వచ్చే మహిళలు,చిన్నారులు,వృద్ధులు ఈ పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటున్నారు.సులభ్ కాంప్లెక్స్ మోటార్‌ను వెంటనే మరమ్మతు చేసి నిరంతర నీటి సౌకర్యం కల్పించడంతో పాటు సిబ్బంది విధుల్లో సమయపాలనతో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### చెత్తతో దుర్వాసన.. దోమల బెడద

అమరధామం ముందు ఉన్న మురికి ప్రదేశంలో చెత్తాచెదారం పేరుకుపోవడం కూడా స్థానికులను ఆందోళనకు గురిచేస్తోంది.ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లు,తినుబండారాల కవర్లు,ఇతర వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తోందని చెబుతున్నారు.దీంతో దోమల బెడద కూడా పెరుగుతోందని పేర్కొంటున్నారు.వాకింగ్,వ్యాయామం,కుటుంబాలతో విహారానికి వచ్చే ప్రజలకు ఈ పరిస్థితి అసౌకర్యంగా మారుతోందని అంటున్నారు.చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి,మురికి నీరు నిలవకుండా చర్యలు తీసుకోవడంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కోరుతున్నారు.



అమరదామం ప్రారంభంలో మురుగునీటి ఉన్న కాలువ

### పరిశుభ్రతపై నిర్లక్ష్యం

అమరధామంలోని కొన్ని ఖాళీ ప్రదేశాల్లో కలుపు మొక్కలు పెరగడం,చెత్త పేరుకుపోవడం,మొక్కల సంరక్షణ సరిగా లేకపోవడంతో పార్కు అందం దెబ్బతింటోందని స్థానికులు పేర్కొంటున్నారు.అవసరమైన చోట కలుపు మొక్కలను తొలగించి,కొత్త మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచాలని కోరుతున్నారు.

### పర్యవేక్షణ ఏది?


ప్రజాధనంతో అభివృద్ధి చేసిన ప్రజా విశ్రాంతి కేంద్రంలో వరుస సమస్యలు తలెత్తుతున్నప్పటికీ సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఆశించిన స్థాయిలో లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.ఓపెన్ జిమ్ సమస్యపై గతంలోనే కథనం వచ్చినా మరమ్మతులు జరగకపోవడం,సులభ్ కాంప్లెక్స్‌లో నీటి సమస్య,సిబ్బంది కొరత,పారిశుద్ధ్య లోపాలు కొనసాగుతుండటంపై వారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇన్ని సమస్యలు కళ్లముందే కనిపిస్తున్నా అధికారులు స్పందించకపోవడంపై పట్టణవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

### ఇకనైనా చర్యలు తీసుకోవాలి

అమరధామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ పెంచాలని,అవసరమైన సమయంలో పోలీసుల గస్తీ నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.బహిరంగ ధూమపానం,నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకోవాలని అంటున్నారు.అదే సమయంలో దెబ్బతిన్న ఓపెన్ జిమ్ ఫ్లోరింగ్‌కు మరమ్మతులు చేపట్టడం,సులభ్ కాంప్లెక్స్ మోటార్‌ను బాగు చేసి నిరంతర నీటి సౌకర్యం కల్పించడం, సిబ్బంది సమయపాలనతో విధుల్లో ఉండేలా చూడడం,నీరు లేదా సిబ్బంది అందుబాటులో లేని కారణంగా పక్కనే ఉన్న ఖాళీ ప్రదేశంలో మలమూత్ర విసర్జనలు జరగకుండా చర్యలు తీసుకోవడం,అమరధామం ముందు పేరుకుపోయిన చెత్తను తొలగించడం,దుర్వాసన,దోమల బెడదను నివారించడం వంటి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజాధనంతో నిర్మించిన అమరధామం ప్రజలకు ఆహ్లాదాన్ని పంచే విశ్రాంతి కేంద్రంగా కొనసాగుతుందా? లేక నిర్వహణ లోపాలకు నిదర్శనంగా మిగిలిపోతుందా? అన్నది అధికారుల చర్యలపై ఆధారపడి ఉంది.

### ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలి

అమరధామం పట్టణానికి ఎంతో ఉపయోగపడే ప్రదేశం.ప్రతిరోజూ ఎంతోమంది ఇక్కడికి వస్తుంటారు. ఇలాంటి ప్రదేశం నిర్వహణ విషయంలో నిర్లక్ష్యం కనిపించడం బాధాకరం. అధికారులు కేవలం అప్పుడప్పుడు చూసి వెళ్లడం కాకుండా నిరంతరం పర్యవేక్షించే విధానం ఉండాలి. సమస్యలు వచ్చినప్పుడు వాటిని పరిష్కరించే బాధ్యత ఎవరిదో స్పష్టంగా ఉండాలి.ప్రజలకు ఉపయోగపడే ఆస్తిని కాపాడటం కూడా అభివృద్ధిలో భాగమే.అధికారులు,ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా దృష్టి పెట్టి అమరధామానికి మంచి రూపం తీసుకురావాలి.అప్పుడే ప్రజాధనంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రానికి సార్థకత ఉంటుంది.



బిఆర్ఎస్
యువ నాయకులు
ఇంగిలి వీరేష్ రావు

# కోటగుళ్ల శిల్పాలు అద్భుతం

**రాష్ట్ర పర్యాటక శాఖ డైరెక్టర్ రంజిత్ నాయక్**



గణపురం, నేటిధాత్రి:
గణపురంలోని కాకతీయుల కోటగుళ్లు గణపేశ్వర్ ఆలయ సముదాయం శిల్పాలు అద్భుతంగా ఉన్నాయని రాష్ట్ర పర్యాటక డైరెక్టర్ సంచాలకులు రంజిత్ నాయక్ అన్నారు. గణపురం మండలం కేంద్రాల్లోని డైరెక్టర్కు నిధులు రూపాయలు 3 కోట్లతో జరుగుతున్న కోటగుళ్ల అభివృద్ధి పనుల్ని, అలాగే గణపసముద్రం గట్టుపై జరుగుతున్న రిసార్టుల నిర్మాణాలు పనులు పురోగతిని పరిశీలించారు అనంతరం కాకతీయుల అపురూప శిల్పకళా వైభవశాల కోటగుళ్లను సందర్శించారు. ఆలయాల శిల్పా సంపదను గాంచి మంత్రముగ్ధులయ్యారు. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ ప్రఖ్యాత రామప్ప దేవాలయ శిల్ప, వాస్తు నిర్మాణ రీతిలో గణపురం కోటగుళ్లు ఉన్నాయన్నారు. ఆలయాల శిల్పాలు మరువరాని మధురానుభూతిని కలిగించాయని ఆనందం వ్యక్తం చేశారు ఆలయాల పనుల్ని త్వరిత గతిన పూర్తి చేసి టూరిస్టులకు సందర్శనానందం తొలగించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర పర్యాటక సంచాలకులు రంజిత్ నాయక్ ఆదేశించారు. కోటగుళ్ల చరిత్రను సీనియర్ జర్నలిస్ట్ తాళ్లపల్లి యాదగిరి గౌడ్, గైడ్ తాళ్లపల్లి యుగంధర్ గౌడ్ వివరించారు కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా పర్యటక శాఖ అధికారి శివాజీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యాటక శాఖ అధికారి చిర్రా రఘుగౌడ్, ఏ ఐ కీర్తి కుమార్, సైట్ ఇంజనీర్ శ్రావణ్ సెక్యూరిటీ గార్డ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్‌పై దాడికేసులో నలుగురి అరెస్ట్

**దాడికి ఉపయోగించిన కారు స్వాధీనం.. మరో ఐదుగురి కోసం గాలింపు**



చిట్యాల, నేటిధాత్రి:
చిట్యాలలో ఆర్‌బీ న్యూస్ రిపోర్టర్ చిరు అలియాస్ రవీందర్‌పై ఇంట్లోకి చొరబడి దాడి చేసి, ఇంటి సామాగ్రి ధ్వంసం చేసిన కేసులో నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. కైలాపూర్ శివారులో వారిని అదుపులోకి తీసుకున్నట్లు భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్‌రావు తెలిపారు. నేరానికి ఉపయోగించిన స్విఫ్ట్ కారును స్వాధీనం చేసుకున్నారు.
భూ వివాదంపై రిపోర్టర్ కథనాలు ప్రసారం చేయడంపై కక్ష పెంచుకున్న నిందితులు పథకం ప్రకారం దాడికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. దాడిలో రవీందర్ గాయపడగా, ఇంట్లోని టీవీ, ఫ్రిజ్, గ్యాస్‌స్టవ్‌ను ధ్వంసం చేసినట్లు వెల్లడించారు. అరెస్టైన నలుగురిని కోర్టులో హాజరుపరిచి పరకాల జైలుకు తరలించారు. పరారీలో ఉన్న మరో ఐదుగురి కోసం గాలింపు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

Printed, Published & owned by Katta Raghavender Rao, Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail : netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999